ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 222, పేజీలు : 12 వెల : 8.00

మొరాకోలో పెను భూకంపం
800 మంది పైగా మృతి
5లో

ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకాభిప్రాయంతో జి-20 ఆమోదం



శనివారం న్యూఢిల్లీలో జి-20 శిఖరాగ్ర సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# జి-20లోకి ఎయు

## భారత్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించిన 20 దేశాల కూటమి

### విపత్తులతో అలమటిస్తున్న ఆఫ్రికా దేశాలను అక్కున చేర్చుకున్న శిఖరాగ్ర సమావేశం

### ఆఫ్రికా యూనియన్ అధ్యక్షుడు అజాలి అస్సోమానిని ప్రధాన టేబుల్ వద్దకు ఆహ్వానించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న జి20 సమావేశాల తొలిరోజే భారత్ ఘనతకెక్కింది. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఆఫ్రికా దేశాల కలలు సాకారం అయ్యాయి. 90వ దశకంలో జి20 కూటమి ఆవిర్భావంనుంచి సభ్యత్వంకోసం కృషిచేస్తున్న ఆఫ్రికాదేశాల కూటమి చివరకు తన కృషిని ఫలింపచేసుకుంది. తొలిరోజు ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆఫ్రికా దేశాల కూటమి జి20లో శాశ్వత సభ్యత్వం ఇచ్చేందుకు జి20 కూటమి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని ప్రకటించారు. అంతేకాకుండా ఆఫ్రికా యూనియన్ అధ్యక్షుడు అజాలి అస్సోమానిని ప్రధాన టేబుల్‌వద్దకు ప్రధానిమోడీ ఆహ్వానించారు. జి20లో చేరడంవల్ల ఆఫ్రికన్ దేశాలకు, ఇటు కూటమికి పరస్పరప్రయోజనాలున్నాయని చెపుతున్నారు. యుద్ధం, తీవ్రవాదం, ఆకలి, విపత్తుల బాధిత దేశాలుగా ఆఫ్రికా



ఆఫ్రికా యూనియన్ అధ్యక్షుడు అజాలి అస్సోమానిని ఆలింగనం చేస్తున్న ప్రధాని మోడీ

దేశాలను చిత్రీకరిస్తుండటాన్ని అక్కడి నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొన్ని దేశాలుమాత్రం ఆఫ్రికాను మధ్యవర్తిగా ఉపయోగించుకుంటున్నాయి. అక్కడి సహజవనరులను దోచుకుంటు తర్వాత పక్కన పెడుతున్నాయన్న వాదన ఆఫ్రికాదేశాల్లో నెలకొంది. కీలకమైన వనరులు శక్తిసామర్థ్యాలున్న ఆఫ్రికన్ యూనియన్‌కు జి20లో శాశ్వత సభ్యత్వం కల్పించడం అంటే 55దేశాలున్న ఒక ఖండాన్ని ఒకప్రపంచశక్తిగా గుర్తించడమేనన్న అభిప్రాయం వివిధ దేశాధినేతలు వెల్లడిం చారు. జి20లో సభ్యత్వం కల్పించడంవల్ల ప్రపంచంలోనే అతిపెద్ద స్వేఛ్ఛావాణిజ్యకేంద్రంగా మారుతుంది. వాతావరణ మార్పులను ఎదుర్కొనడంలో ప్రపంచానికి అవసరమైన వనరులు ఈఖండంలో అపారంగా ఉన్నాయి. ప్రపంచంలో 60శాతం పునరుత్పాదక శక్తివనరులు, ఆఫ్రికాఖండంలో ఉన్నాయి 30 శాతానికిపైగా ఖనిజాలకుఆఫ్రికాదేశాలునిలయంగా ఉన్నాయి. ≫2

# చంద్రబాబు అరెస్టు

'స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం'లో మాజీ సిఎంను అదుపులోకి తీసుకున్న సిఐడి

నంద్యాలలో నిర్బంధంలోకి తీసుకొని విజయవాడ తీసుకు వచ్చిన పోలీసులు

రాత్రి పొద్దుపోయేదాకా విచారణ జరిపిన సిఐడి అధికారులు

న్యాయవాదుల అనుమతి కోసం అధికారులకు లిఖితపూర్వక వినతి

'సిట్' కార్యాలయానికి వచ్చిన భువనేశ్వరి, లోకేష్, బాలకృష్ణ



లాయర్లకు అనుమతి కోరుతూ పత్రం ఇస్తున్న మాజీ సిఎం చంద్రబాబు



శనివారం రాత్రి సిఐడి కార్యాలయంలో చంద్రబాబును ప్రశ్నిస్తున్న అధికారులు

**విజయవాడ/నంద్యాల, సెప్టెంబరు9 ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో మాజీ సిఎం చంద్రబాబును సిఐడి అధికారులు విచారిస్తున్నారు. రాత్రి పొద్దుపోయేంత వరకు ఈ విచారణ కొనసాగే అవకాశం ఉంది.స్కిల్ కుంభకోణ వ్యవహారంలో నంద్యాల సమీపంలో అరెస్ట్ చేసిన విపక్షనేత చంద్రబాబు శనివారం సాయంత్రం విజయవాడ సమీపంలోని కుంచనపల్లిలోని సిట్ కార్యాలయానికి తీసుకుని వచ్చారు.అక్కడ ఆసక్తి పరిణామాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబుకు తమ విచారణ సహకరించాలని సిఐడి అధికారులు కోరారు. ఆయన అభియోగాలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నట్లు వివరించారు. విజయవాడ ఎసిబి కోర్టులో విచారణ పూర్తి స్థాయిలో జరిగిన తరువాత మాత్రమే హాజరు పరుస్తామని స్పష్టంగా వివరించి తెలిపారు. ఆయనపై 20 అంశాలకు సంబంధించి విచారించి కేసు నమోదు చేసినట్లు వివరించారు.అయితే చంద్రబాబు తనకు కొంతవిశ్రాంతి కావాలని అడిగారు. అందుకు సిఐడి అధికారులు అనుమతించారు. సీఆర్పీసీ సెక్షన్50(1) నోటీసు ఇచ్చారు. 1988 ప్రివెన్షన్ ఆఫ్ కరోప్షన్ చట్టం కింద ఆయనను అదుపులోకి తీసుకున్నారు.చంద్రబాబు కొంత విరామం తీసుకున్న తరువాత స్కిల్ స్కామ్‌లో కేసులో చంద్రబాబుకు ఆయన ఎ-1 గాను, అచ్చెన్ననాయుడు ఏ-2గా అచ్చెన్నాయుడు ఇతరులు ఉన్నట్లు తెలిపారు.

అంతే కాకుండా ఈ స్కామ్‌లో ప్రమేయం ఉన్న ఒకప్పటి ఆర్థిక శాఖా కార్యదర్శి,ఐఎఎస్ అధికారి పీవీ రమేష్ ఇచ్చిన వాంగూల మ్ంగా ఆధారంగానే కేసులో మిమ్మల్ని కీలక ముద్దాయిగా చేర్చామని సీఐడీ అధికారులు చంద్రబాబుకు వివరించారు. రమేష్ అప్రూవర్‌గా మారారని చంద్రబాబుకు తెలిపారు. ఆయన వద్దు అన్నా మీరు ఈ స్కామ్‌కు అవకాశం కల్పించారని అభియోగించారు.కేసులో మీరు కీలక లబ్దిదారుగా ఉన్నారని తెలిపారు. అందుకే కేసులో చంద్రబాబును ఏ1గా చేర్చినట్లు తెలిపారు.ఆయనపై 120(బి), 166,167,418, 420,465,201,109, రెడ్‌విత్ 34,37 ఐపీసీ సెక్షన్లు కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.దీంతో చంద్రబాబు మీరు ఏ సెక్షన్లు పెట్టుకుంటే ఏంటీ ,తనకు ఈ ≫2






అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో బ్రిటన్ ప్రధాని సునాక్ మాటా మంతి



బైడెన్‌తో కలిసి అడుగేస్తున్న ప్రధాని మోడీ

# జి-20లోకి ఎయు

≫ లిథియి ఆయాన్ బ్యాటరీల తయారీలో వినియోగించే కోబాల్ట్ రిపబ్లిక్ఆఫ్ కాంగోలో అత్యధికంగా లభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా లభించే కోబాల్ట్‌లో సగానికిపైగా కాంగోలోనే ఉంది. తమవనరులను వినియోగించుకుంటున్న అగ్ర రాజ్యాలు తమ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునివ్వాలని సుదీర్ఘకాలంగా అక్కడినాయకులు కోరుతున్నారు. ఇప్పటివరకూ జి20లో ఆఫ్రికా కూటమినుంచి ఒక్క దక్షిణాఫ్రి కాకు మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. ఇపుడు ఎంతో విలువైన తమ సహజవనరులు కూడా వినియో గిస్తున్న అగ్రదేశాలు తమను పరిగణనలోనికి తీసుకోవాలని కెన్యా అధ్యక్షుడు విలియంరుటో కూడా విజ్ఞప్తిచేసారు. ఆఫ్రికాయూనియన్ దేశాల్లో ఏకాభిప్రాయానికి తీసుకురావడం పెద్ద సవాలే. ఒకేమాట మీద కొనసాగుతాయా అన్నదే. ఏడాదికొకసారి ఆఫ్రికన్‌యూనియన్‌కు జి20కోసం ప్రత్యేకఅధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఆనాయకుడే జి20లో తమ గళం వినిపించాలి. ఇలాంటి సమష్టిచర్యలకు ముందుకువస్తున్న ఆఫ్రికన్ నాయకులు కొవిడ్‌మహమ్మారి అనుభవంతో ఏకతాటిపైకి వచ్చారు. వసుధైక కుటుంబంపేరుతో ఒకేభూమి, ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు నినాదంతో భారత్ నిర్వహిస్తున్న ఈసదస్సులోనే ఆఫ్రికా దేశాల చిరకాల కోరిక నెరవేరింది. జి20 కూటమిలో శాశ్వత సభ్యత్వం సాధించింది. ఇక ఆఫ్రికాలో వివాదాలతో ఉన్న పశ్చిమసహారా. ఐక్యరాజ్యసమితితోపాటు ఇతర అంతర్జాతీయ వేదికల్లో ప్రాతినిధ్యంకోసం ఒత్తిడిపెంచింది. ప్రపంచబ్యాంకు వంటి సంస్థల్లో సంస్కరణలు రావాలని వాదిస్తోంది. అమెరికాయే కాకుండా ఐరోపా దేశాలుకూడా పెట్టుబడులకు ఆసక్తితో ఉన్నాయి. చైనా ఇప్పటికే ఆఫ్రికాకు అతిపెద్దభాగ స్వామిగా ఉంది. భారీస్థాయిలో రుణాలిస్తోంది. ఇక రష్యాకూడా ఆఫ్రికా దేశాలకు ఆయుధ సరఫరాదా రుగా ఉంది.

గల్ఫ్‌దేశాలుకూడా అక్కడ భారీ స్థాయిలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇక తుర్కియే దేశం అయితే ఒక విదేశీ గడ్డపై అతిపెద్ద మిలిటరీబేస్ సోమాలియాలో ఏర్పాటుచేసింది. ఇజ్రాయిల్, ఇరాన్‌లు కూడా ఆఫ్రికా ఖండంలో తమభాగస్వా ములకోసం అన్వేషణలో ఉన్నాయి. మొత్తంగా చూస్తే ఆఫ్రికాదేశాలకు జి20లో శాశ్వత భాగ స్వామ్యం కల్పించడంలో భారత్‌దే కీలక పాత్ర. ఆదిశగా ప్రధానిమోడీ విజయం సాధించినట్లేనని ప్రపంచదేశాలు కొనియాడుతున్నాయి.



ఎండాడలోని దిశ పోలీసు స్టేషన్‌లో మాజీ మంత్రి గంటా

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆయన కుమారుడు రవితేజ అరెస్ట్, విడుదల

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును,ఆయన కుమారుడు రవితేజను విశాఖ పోలీసులు అరెస్ట్ చేసారు.నేటి తెల్లవారు జామునే విశాఖలో ఆయన నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు ఆయనను, ఆయన కుమా రుడిని అరెస్ట్ చేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్, అమరావతి భూముల వ్యవహారంలో గంటా ప్రమేయంపై అభియోగాలు ఉన్నాయి,ఈ క్రమంలో గంటాను, ఆయన కుమారుడిని ఎండాడలోని దిశ పోలీసు స్టేషన్‌కు తీసుకుని వెళ్లారు.దిశ ఎసిపి వివేకానంద నేతృత్వంలో గంటా శ్రీనివాసరావు, రవితేజను అదుపులోకి తీసుకు న్నారు. గంటా శ్రీనివాసరావు, రవితేజలనుంచి వాంగ్మూలం తీసుకుని అనంతరం సీర్పీసీ నోటీసులు ఇచ్చి వారిని పోలీసులు విడుదల చేసినట్లు సమాచారం ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ చంద్రబాబును అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.దేశ రాజకీయాల్లో చంద్రబాబు కీలక చర్యను పోషించారన్నారు. జగన్‌ను జైలుకు పంపించారని చంద్రబాబును అరెస్ట్ చేయించినట్లు ఉందని గంటా వ్యాఖ్యా నించారు. అమరావతి భూముల విషయంలో మొదటి సారిగా జగన్ ఆదేశాల మేరకు తనను నిందితునిగా చేర్చారన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్‌కు డిపాజిట్లు రావాన్నారు.



# చంద్రబాబు అరెస్టు

≫ కేసుతో సంబంధం లేదని చంద్రబాబు సిఐడి అధికారులకు బదులు ఇచ్చారు.తన న్యాయవాదులను లోపలికి పిలిపించాలని ఆయన సీఐడీ అధికారులను కోరినట్లు సమాచారం అందుకు సీఐడీ అధికారులు నిరాకరించ డంతో చంద్రబాబు తన న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్,పోసాని వెంకటేశ్వర్లు దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు,ఎం.లక్ష్మీనారాయణ, జవ్వాజి శరత్‌చం ద్రలను కలిసేందుకు అనుమతిని కోరారు.ఏపీ సీఐడీ.సీట్ తరపున అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి లోపలికి వచ్చారు.ఈ విషయాన్ని చంద్రబాబు లేవనేత్తూ తన న్యాయవాదులకు అనుమతినివ్వాలని కోరారు.చంద్రబాబును సిఐడి కార్యాలయం తీసుకుని ఎళ్ళిన తరువాత విజయవాడలోని ఏసీబీ కోర్టుకు తీసుకుని వెళ్ళున్నట్లు సిఐడి అధికారులు చంద్రబాబుకు తెలిపారు.సీఐడీ అధికారులు చంద్రబాబు ముందు 20 ప్రశ్నలు పెట్టారు.వాటికి చంద్రబాబుకు బదులివ్వలేదు.ఆయన విచారణకు సహకరించాలని సిఐడి అధికారులు కోరారు.దాదాపు రెండుగంటల పాటు సీఐడీ అధికారులు, చంద్రబాబు నడమ ఉత్కంఠ వాతావరణం నెలకుంది. చంద్రబాబు సీఐడీ కార్యాలయంలో ఉండగానే ఆయన భార్య భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్ అక్కడి వచ్చారు.అయితే చంద్రబాబు అయిదవ ఫ్లోరులో ఉన్నందున కొంత సేపు ఆగాలని సిఐడి అధికారులు వారిని కోరారు. అంతవరకు ఫోర్త్‌ఫ్లోర్‌లో కూర్చోవాలని కోరారు.ఈ సందర్భంలో పోలీసుల వైఖరి పట్ల లోకేష్ అసహనం వ్యక్తం చేసారు.ఈ పరిణామాల నడుమ సీఐడీ అధికారులు చంద్రబాబు తన న్యాయవాదుల వస్తేనే సీఐడీ విచారణకు స్పష్టం చేసారు.ఈ క్రమంలో న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్‌ను ఆయనను కలిసేందుకు అనుమతించారు. కనకమేడల రవీంద్రకు చంద్రబాబును కలిసేం దుకు అనుమతి లభించింది. చంద్రబాబు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నం దున ఆయనను కలుసుకునేందుకు తరువాత అక్కడకు చేరుకున్న ఇతర కుటుంబ సభ్యులు తదితరులను అనుమతినిస్తామని సీఐడీ అధికారులు వారికి తెలిపారు. చంద్రబాబును విజయవాడ జీజీహెచ్‌కు వైద్య పరీక్షలకు తీసుకుని వెళ్లేందుకు సీఐడీ సన్నద్ధమవుతుందని సమాచారం.శాంతి భద్రతల దృష్ట్యా జీజీహెచ్ భారీ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు అనంతరం ఆయన విజయ వాడ అడిషనల్ జిల్లా కోర్టు(3),ఏసీబీ ప్రత్యేక కోర్టు జడ్జి వద్ద హాజరు పరిచారు. ఆయనకు సీఐడీ తరపు న్యాయవాదులుకోర్టులో రిమాండ్‌ఇవ్వాలని కోరను న్నారు. లభిస్తున్న సమాచారాన్ని అనుసరించి ఈ రాత్రి బాగా పొద్దు పోయిన తరువాత చంద్రబాబును కోర్టు హాజరు పరుస్తారంటున్నారు.ఇప్పటికే ఢిల్లీ నుంచి వచ్చిన సిద్దార్థ లూథ్రాచేరుకుని ఉన్నారు.న్యాయమూర్తి సైతం తన ఛాంబర్‌లోనే ఎదురు చూస్తున్నారు.చంద్రబాబు న్యాయవాది చంద్రబాబును నంద్యాలల్లో ఈ ఉదయం ఆరుగంటలకు అరెస్ట్‌చేసారు. నిబంధనలను అనుసరించి రేపు ఆరుగంటలలోపుగా చంద్రబాబును కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది.

## జి20 అతిథులకు భారతీయ వంటకాలతో అపూర్వ విందు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: జి20** శిఖరాగ్రసదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీకిచేరుకున్న దేశాధినేతలు, ఇతర అతిథులకు భారత రాష్ట్రపతిద్రౌపది ముర్ము ప్రత్యేక విందు ఏర్పాటుచేసారు. సదస్సు ప్రధాన వేదిక భారత్‌మండపంలోప్రధానిమోడీతోకలిసి రాష్ట్రపతి అతిథులకుస్వయంగా స్వాగతంపలికారు. విందులో భాగంగా ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకా లను రుచిచూపించారు. చిరుధాన్యాలు, పనస పండుతో చేసిన గలెట్టె, గ్లేజ్డ్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్‌రౌస్, వివిధ రకాల బ్రెడ్‌లతోపాటు ముంబయి పావ్‌కూడా అంది స్తారు. డెజర్ట్‌లో యాలకులు, ఊదలతోచేసిన మధు రిమ అనే ఫుడ్డింగ్; ఫిగ్‌పీచ్‌కంపోట్, అంబే మొహోర్‌క్రిస్ప్స్, పాలు గోధుమలతోచేసిననట్స్ ఉన్నాయి. పానీయాల్లో కాశ్మీరీఖావా, ఫిల్టర్‌కాఫీ, డార్జిలింగ్‌టీ, పాన్‌ఫ్లేవర్డ్ చాక్లెట్లు ఏర్పాటుచేసారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 563642
2nd Prize Rs.7000/- 56630
3rd Prize Rs.3500/-
05273 09656 34218 45738 49457
51981 53028 58851 76717 79376
4th Prize Rs.200/-
0401 4713 4747 5520 6352 6776 6824
7088 8277 8999
5th Prize Rs.100/-
0718 1009 1148 1224 1921 2810 3643
7117 7667 9460
6th Prize Rs.50/-
0009 1470 2245 4541 5750 7459 8862
0171 1504 2550 4607 5865 7658 8911
0338 1573 3033 4631 5972 7771 9143
0402 1600 3362 4653 6156 7870 9157
0430 1602 3375 4663 6232 7995 9237
0701 1612 3393 4814 6404 8068 9262
0702 1613 3512 4829 6423 8069 9368
0722 1684 3574 4839 6571 8189 9553
0833 1714 3684 5032 6576 8237 9624
0945 1827 3823 5039 6784 8326 9955
1172 1836 3905 5195 6890 8448
1267 1858 4285 5232 6927 8464
1297 1929 4311 5558 7301 8509
1316 1943 4377 5589 7446 8593
1338 2202 4491 5656 7458 8723

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 658120
2nd Prize Rs.7000/- 96301
3rd Prize Rs.3500/-
10393 13851 25013 32416 36367
40519 41142 55862 81040 94139
4th Prize Rs.200/-
0133 0162 0849 2403 2861 3378 7136
8071 8677 9545
5th Prize Rs.100/-
0355 0606 1805 3200 3580 5375 5484
6787 8000 9636
6th Prize Rs.50/-
0254 1962 3422 4400 6474 7962 9549
0258 1967 3518 4530 6537 7969 9627
0422 2174 3532 4684 6583 8044 9634
0447 2194 3721 4811 6603 8200 9674
0764 2520 3727 4825 6904 8379 9684
0831 2559 3769 4841 6956 8392 9742
0951 2946 3829 4864 6962 8485 9791
0976 2966 3840 4932 6978 8505 9910
0983 3023 3934 5103 7144 9087 9939
1014 3070 3959 5599 7287 9112 9987
1048 3184 3993 5717 7324 9122
1453 3225 4217 5735 7472 9143
1461 3258 4234 6079 7484 9252
1474 3314 4260 6114 7578 9412
1797 3359 4367 6235 7676 9418

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 491172
2nd Prize Rs.7000/- 76282
3rd Prize Rs.3500/-
22751 24038 31905 38540 51821
60938 74398 77493 87071 95831
4th Prize Rs.200/-
0123 2918 4605 5121 7417 7767 8564
9557 9777 9962
5th Prize Rs.100/-
0314 4669 4965 6062 7516 7644 8776
8806 8927 9767
6th Prize Rs.50/-
0033 1538 3037 4510 5750 7902 8530
0073 1654 3157 4606 5869 7952 8590
0095 1689 3268 4676 5876 7962 8607
0316 2053 3473 4741 5912 8110 8720
0346 2091 3600 4810 6064 8128 9183
0751 2118 3608 4871 6760 8135 9262
0871 2130 3732 5015 6990 8154 9569
0890 2208 3924 5109 7086 8175 9608
0979 2279 3959 5359 7117 8184 9848
1000 2531 4053 5376 7181 8219 9880
1129 2551 4086 5549 7233 8271
1147 2572 4107 5578 7529 8284
1221 2651 4213 5611 7601 8370
1424 2743 4310 5705 7646 8450
1509 2793 4463 5707 7789 8523

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 942800
2nd Prize Rs.7000/- 05453
3rd Prize Rs.3500/-
15877 43767 51879 52986 53189
72743 88817 95089 97449 99308
4th Prize Rs.200/-
0763 2240 3977 4769 5973 6726 7172
7650 7747 8513
5th Prize Rs.100/-
1945 4402 5507 6382 7723 8168 8276
8694 8896 9498
6th Prize Rs.50/-
0076 1679 3320 4763 5933 7725 9378
0114 2007 3489 4859 5983 7753 9552
0436 2013 3635 4965 6161 7849 9611
0598 2033 3697 5098 6211 7909 9612
0658 2035 3895 5122 6335 8125 9674
0667 2268 3905 5124 6371 8126 9736
0892 2429 4152 5209 6456 8387 9768
0956 2436 4166 5256 6501 8418 9862
0998 2472 4250 5330 6599 8517 9871
1172 2500 4349 5371 6640 8648 9885
1197 2882 4362 5547 6759 8761
1370 2978 4389 5641 6917 8852
1380 3098 4603 5671 7204 8906
1415 3173 4701 5804 7218 9068
1561 3271 4709 5863 7642 9187

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 858267
2nd Prize Rs.7000/- 82873
3rd Prize Rs.3500/-
10893 12969 15103 23870 34343
40059 55811 73342 91035 98011
4th Prize Rs.200/-
1336 4432 4682 4886 5231 5486 6573
6925 8726 8802
5th Prize Rs.100/-
0068 0085 0772 1215 2752 3806 4260
4500 5631 8458
6th Prize Rs.50/-
0054 1191 3055 4612 5977 7699 8857
0104 1204 3149 4723 6083 7744 8894
0200 1589 3461 4756 6295 7882 9104
0218 1590 3640 4909 6591 8041 9152
0225 1616 3668 5098 6616 8059 9182
0272 1641 3728 5408 6635 8240 9339
0315 1942 3748 5500 6690 8241 9427
0467 2126 4021 5615 6771 8339 9451
0567 2258 4111 5685 6984 8372 9506
0711 2331 4185 5696 7141 8575 9566
0850 2556 4282 5719 7161 8639
0853 2702 4304 5747 7239 8652
0873 2751 4360 5753 7269 8706
0895 2833 4531 5758 7338 8759
0905 2870 4578 5893 7515 8817

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 672999
2nd Prize Rs.7000/- 52441
3rd Prize Rs.3500/-
01805 23007 23773 59780 63377
65712 75594 76474 77091 77143
4th Prize Rs.200/-
1165 1743 3378 3501 4888 5303 6956
7934 8386 9506
5th Prize Rs.100/-
1021 2545 2592 3438 4092 6941 7601
7915 9123 9695
6th Prize Rs.50/-
0096 0956 2556 3877 5101 6874 8941
0155 0961 2572 4065 5278 7425 8996
0168 0996 2657 4077 5348 7436 9064
0181 1092 2712 4234 5394 7480 9089
0217 1129 2795 4241 5429 7488 9225
0252 1394 2909 4277 5539 7503 9271
0312 1591 2921 4313 5874 7635 9516
0389 1729 3032 4392 5985 7873 9793
0507 1842 3055 4497 6038 7931 9852
0630 2006 3089 4519 6165 8222 9859
0684 2077 3210 4723 6230 8246
0724 2163 3241 4738 6254 8300
0835 2237 3368 4884 6308 8338
0836 2314 3800 4901 6364 8706
0930 2465 3864 5019 6800 8724

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 137530
2nd Prize Rs.7000/- 72322
3rd Prize Rs.3500/-
20960 27298 38867 40764 41600
49123 50713 74642 83029 86515
4th Prize Rs.200/-
0263 0958 1091 1958 2232 2569 3947
8594 8667 9184
5th Prize Rs.100/-
1535 3009 3555 3806 4159 4324 5132
5133 9389 9620
6th Prize Rs.50/-
0076 1816 3008 3931 6293 7870 9069
0197 1858 3054 3952 6457 8011 9237
0259 1897 3109 4220 6494 8065 9486
0378 1907 3134 4307 6633 8173 9503
0425 1945 3276 4355 6673 8272 9719
0457 1969 3485 4471 6879 8516 9750
0492 2158 3540 4482 6975 8532 9799
0737 2200 3543 4485 7045 8615 9851
0966 2329 3634 4533 7384 8645 9852
1048 2611 3693 5185 7475 8648 9876
1384 2696 3753 5491 7522 8720
1468 2843 3770 5611 7548 8820
1529 2884 3791 5660 7580 8860
1552 2935 3874 5675 7640 8985
1640 2950 3907 6240 7772 9034

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 494327
2nd Prize Rs.7000/- 89627
3rd Prize Rs.3500/-
12753 13367 14882 19237 29413
32160 80405 83511 89797 98351
4th Prize Rs.200/-
1299 1550 1644 2928 3993 5142 6510
6887 7784 8754
5th Prize Rs.100/-
0276 2520 4070 5693 6953 7206 7817
7978 9259 9433
6th Prize Rs.50/-
0052 1380 2863 4466 5945 7297 8746
0099 1415 2895 4671 6032 7504 8807
0139 1614 2977 4799 6146 7513 8843
0485 1620 3059 4807 6151 7637 8941
0572 2032 3177 5008 6162 7687 9267
0629 2350 3185 5021 6269 7725 9575
0693 2526 3282 5229 6275 7756 9743
0703 2552 3324 5273 6414 7869 9768
0932 2557 3371 5413 6459 7891 9848
1013 2642 3715 5481 6564 7953 9868
1101 2650 3924 5482 6587 8084
1151 2682 3967 5535 6624 8194
1204 2717 4097 5637 6783 8498
1298 2757 4243 5673 7109 8545
1379 2768 4396 5871 7274 8687

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 333335
2nd Prize Rs.7000/- 25944
3rd Prize Rs.3500/-
01519 07574 23252 25766 25796
37212 51208 62331 73573 85028
4th Prize Rs.200/-
0758 1006 1169 1831 1859 2134 2197
3429 4873 8859
5th Prize Rs.100/-
0808 0912 2600 2929 3561 4185 4557
4569 5278 7549
6th Prize Rs.50/-
0027 1307 2668 4658 5795 7452 9071
0086 1358 2698 4726 5973 7502 9367
0091 1367 2986 4850 6003 7554 9369
0149 1446 3090 5069 6022 7616 9486
0206 1629 3175 5076 6116 7748 9524
0289 1752 3198 5162 6152 7758 9566
0338 2109 3758 5170 6279 8178 9583
0494 2225 3927 5370 6297 8290 9597
0638 2235 3959 5425 6404 8357 9700
0844 2261 4184 5563 6578 8534 9985
0945 2287 4399 5582 6778 8558
1019 2290 4408 5609 7043 8736
1053 2380 4549 5660 7047 8791
1205 2405 4566 5686 7080 8796
1287 2647 4625 5691 7136 9048

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 867175
2nd Prize Rs.7000/- 53985
3rd Prize Rs.3500/-
03068 20783 25687 28501 31968
42943 53141 59437 81715 95137
4th Prize Rs.200/-
1258 2041 2643 2675 2966 4019 5716
7429 9036 9057
5th Prize Rs.100/-
0791 0894 2557 2889 3343 4497 5474
6266 7396 8042
6th Prize Rs.50/-
0089 1796 3208 4954 5954 7807 9005
0143 1799 3324 4987 5970 8081 9115
0329 1892 3419 5096 5971 8146 9171
0347 2086 3534 5124 6292 8196 9409
0390 2140 3903 5190 6496 8271 9506
0658 2182 3905 5271 6531 8310 9691
0690 2234 3977 5345 6678 8349 9753
0709 2240 4309 5349 7197 8359 9819
1301 2324 4434 5400 7371 8381 9926
1315 2352 4466 5468 7513 8449 9958
1445 2481 4535 5519 7560 8553
1677 2619 4690 5532 7680 8555
1713 2655 4704 5558 7697 8615
1722 2784 4828 5594 7707 8745
1737 3151 4855 5832 7741 8951

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 527805
2nd Prize Rs.7000/- 49728
3rd Prize Rs.3500/-
16844 27141 38913 49219 51406
51731 62322 73402 84646 95728
4th Prize Rs.200/-
0207 0849 0931 1620 3876 4784 5618
8059 8263 8799
5th Prize Rs.100/-
0635 2376 3981 5463 5702 6548 6785
6991 8539 9598
6th Prize Rs.50/-
0083 1439 2673 4119 6020 7499 9252
0097 1543 2797 4160 6144 7569 9560
0114 1739 2799 4376 6221 7597 9582
0167 1854 2809 4511 6308 7886 9610
0210 1876 2851 4686 6357 7972 9695
0228 1903 2855 4871 6373 8062 9722
0450 1923 2937 4892 6474 8152 9742
0485 1942 3057 5117 6774 8219 9786
0545 2019 3258 5161 6858 8410 9815
0854 2064 3438 5207 6895 8529 9978
0885 2274 3536 5393 7045 8725
0967 2397 3594 5465 7143 8798
1042 2552 3679 5471 7259 8957
1055 2566 3864 5596 7375 9018
1315 2597 3865 6011 7461 9111

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 672270
2nd Prize Rs.7000/- 61511
3rd Prize Rs.3500/-
15405 26617 37659 48794 59616
61399 61878 72642 83594 94459
4th Prize Rs.200/-
1480 1793 2962 5223 5282 6737 6888
8252 9177 9539
5th Prize Rs.100/-
0776 0881 1246 2161 5542 6591 8112
8437 8501 9585
6th Prize Rs.50/-
0086 1079 2626 4254 5684 7482 8828
0121 1459 2645 4378 5844 7525 8947
0135 1495 2663 4458 5938 7699 9099
0177 1542 2690 4544 6136 7848 9170
0182 1686 2904 4661 6274 8079 9279
0222 1976 3077 4888 6296 8091 9427
0366 2074 3249 4958 6530 8106 9668
0369 2172 3372 5074 6786 8212 9688
0538 2179 3470 5337 6878 8216 9707
0686 2205 3617 5376 6965 8328 9848
0855 2206 3750 5418 7035 8456
0865 2269 3809 5427 7095 8578
0922 2306 3961 5462 7300 8647
1056 2354 3983 5489 7335 8723
1074 2601 4016 5560 7365 8737



పోలీసులు అడ్డుకొనడంతో శనివారం రాత్రి జగ్గయ్యపేట ప్రాంతంలో రోడ్డుపైనే పడుకుని ఆందోళన జరిపిన పవన్ కల్యాణ్

## గరికపాడు చెక్‌పోస్టు వద్ద పవన్‌ను అడ్డుకున్న పోలీసులు

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** హైదారాబాద్ నుంచి విజయవాడ జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ బయలు దేరారు.ఆయనకు జగ్గయ్యపేట సమీపంలో జెఎస్పీ నేత నాదెండ్ల మనోహార్ నేతృత్వంలో జనసేన కార్యకర్తలు స్వాగతం పలికారు.అక్కడ పవన్ కల్యాణ్ విజయవాడకు బయలుదేరారు.పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రత్యేక విమానంలో బయలుదేరారు.అయితే ఆయన వస్తే సున్నిత పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని పోలీసులు విమానయానశాఖకు లేఖ రాసారు.దాంతో హైదారాబాద్ బేగంపేట నుంచి బయలుదేరాల్సిన పవన్ ప్రత్యేక విమానం టేకాఫ్ కాలేదు.దాంతో ఆయన తన విజయవాడ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్లు ప్రకటించారు.తరువాత వ్యూహాత్మకంగా రోడ్డు మార్గంలో విజయవాడ బయలు దేరారు. ప్రస్తుతం ఆయన విజయవాడ వైపుకు కాన్వాయ్‌గా దూసుకుని వెళ్తున్నారు.అయితే ఆయన ప్రయాణాన్ని గరికపాటి చెక్‌పోస్టు ఇవతల నందిగామ ఏసీపీ జనార్దన్‌నాయుడు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సమీపంలో అడ్డుకుని వెనక్కు పంపిస్తున్నారు.ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు భారీగా అక్కడకు చేరుకు న్నారు.వారికి పోలీసులకునడుమ తోపులాట చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్‌ను వెనక్కు వెళ్ళిపోవాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే ససేమీరా అంటూ ముందుకు దూసుకుని వెళ్తున్నారు. విజయవాడకు వెళ్లాలంటే వీసా.పాస్‌పోర్టు కావాలా అంటూ పోలీసులను నిలదీసారు.కార్యకర్తలు సైతం పోలీసులపై తెగబడుతున్నారు.పవన్ పోలీసులు అడ్డుకుంటున్నా కార్యకర్తల నడుమ ముందుకు వస్తున్నారు.

## విజయవాడ ఎసిబి కోర్టు వద్ద ఉద్రిక్తత

### రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ టిడిపి నిరసనలు

**విజయవాడ,సెప్టెంబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును ఎసిబి కోర్టులో హాజరుపర్చనున్న నేపథ్యంలో విజయవాడలో ఉద్రిక్తత నెలకుంది.చంద్రబాబును స్కిల్ స్కామ్‌లో నిందితునిగా అభియోగిస్తూ ఆయనను సీఐడీ అరెస్ట్ చేసింది.ఆయన విజయవాడకు నంద్యాల నుంచి రోడ్డు మార్గంలో విజయవాడ తరలిస్తున్నారు,ఆయనను విజయవాడ సమీపంలో సిట్ కార్యాలయంలో హాజరుపరుస్తారు.జీజీహచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు,అక్కడ నుంచి ఆయనను విజయవాడ సీఐడి కోర్టుకు తరలిస్తారని భావించారు.అయితే కోర్టుకు శెలవు కారణంగా ఆయన ఏసీబి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు వెల్లడించారు.

దీంతో ఈ కోర్టుకు భారీ సంఖ్యలో తెలుగు మహిళా కార్యకర్తలు అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.ప్రభుత్వానికి,సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తత నెలకొంది,ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.కోర్టు వైపు రహదారుల్లో వెళ్ళేవారిని తనిఖీ చేయడంతో పాటు ఆ పరిసరాల్లో వాహనాల రాకపోకలన నిలిపివేసారు.ఇక చంద్రబాబు విజయవాడకు తరలిస్తున్న దారిపొడుగున టీడీపీ కార్యకర్తలు కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేసారు.ఇదే సమయంలో నారా లోకేష్ రాజోలు నుంచి విజయవాడ చేరుకున్నారు.

విజయవాడ ఏసీబీ కోర్టులో చం ద్రబాబు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వాదనలు వినిపిస్తారు,ఇప్పటికే ఆయన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు.చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో టీడీపీ కీలక నేతలందరిని గృహనిర్బంధం చేసారు. అయినప్పటికి టీడీపీ కార్యకర్తలు రాస్తారోకోలు,టైర్లు దహనం వంటి చర్యలకు పాల్పడ్డారు.పోలీసులు ముందస్తుగా అప్రమత్తమై వారి చర్యలను అడ్డుకున్నారు.

## వారం - వర్జ్యం

**10-9-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా.09-50; పునర్వసు సా.5.06
వర్జ్యం రా.2.04-3.52
దుర్ముహూర్తం సా.4-34-5.23
శుభ సమయం ఉ.7.30-8.20
రాహుకాలం సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** కొత్త కార్యక్రమాలు చేపడతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**వృషభం:** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. అన్ని వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ముఖ్య సమాచారం అందుతుంది.

**మిథునం:** ఆస్తి తగాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు. వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**కర్కాటకం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభ వార్తలు అందుకొంటారు.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. రుణాలు తీరుస్తారు. కీలక సమాచారం అందుతుంది.

**కన్య:** పెట్టుబడులకు అనుకూలం. గృహ, వాహన యోగం. విందు-వినోదాల్లో పాల్గొంటారు. వ్యాపారాలు అభివృద్ధి.

**తుల:** కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు దూరంగా ఉండండి. స్వల్ప ధన లాభం. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యల నుండి బయట పడతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం. అరుదైన ఆహ్వానాలు అందుకుంటాయి.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయం అవుతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది. సొంత నిర్ణయాలు శ్రేయస్కరం.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు లాభం.

**మీనం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# బుకాయించినంత మాత్రాన నిందితుడు కాకుండా పోడు

## రెండేళ్లపాటు దర్యాప్తు చేసి, పక్కా ఆధారాలతో స్కిల్‌స్కామ్‌లో సిఐడి చంద్రబాబును అరెస్ట్ చేసింది: ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పు చేయలేదని బుకాయించినంత మాత్రాన స్కిల్ స్కామ్‌లో నిందితుడు కాకుండా పోడని ప్రభుత్వ సలహాదారులు, వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఆయన అవినీతిపై పారదర్శకంగా జరిగిన దర్యాప్తులో చంద్రబాబు అరెస్ట్ అయ్యారన్నారు. టిడిపి అధినేత, అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై సజ్జల రామకృష్ణరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.ఆయన నోటీసులు లేకుండా, కేసు లేకుండా అరెస్ట్ చేసారనడం ప్రజలను తప్పు ద్రోవ పట్టించడానికేన్నారు.ఒక కీలక వ్యక్తిని అరెస్ట్ చేసేటప్పుడు దర్యాప్తుసంస్థలు ఆషామాషీగా ఉంటాయనుకోవడం సరికాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఆయనను సిఐడి నంద్యాల సమీపంలో అరెస్ట్ చేసింది. ఆయనను సిఐడి కోర్టు ముందు హాజరు పర్చేందుకు విజయవాడ సిఐడి కోర్టు తీసుకుని వస్తున్నారు. ఈ సందర్భంలో చంద్రబాబు తనను అన్యాయంగా అరెస్ట్ చేసారని,ఇది ఒక కుట్రపూరిత చర్యని అభియోగించారు.ఆయనకు వ్యాఖ్యలకు స్పందనగా తాడేపల్లిలోని వైఎస్సార్సీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సజ్జల మాట్లాడుతూ చంద్రబాబు ఆర్థిక నేరస్తుడన్నారు.ఇప్పటికిప్పుడుగా ఆయనను అరెస్ట్ చేయలేదన్నారు.ఈ కేసు చాలా బలీయంగా ఉందన్నారు,దాదాపు రెండేళ్ల కిందటే ఎఫ్ఐఆర్ నమోదు అయిందన్నారు.2021 డిసెంబర్9న సిఐడి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2017-18లోనే జీఎస్టీ డిఐజినేతృత్వంలోని బృందం రూ.215కోట్లు దారిమళ్లినట్లు బయటపెట్టిందన్నారు.

ఎఫ్ఐఆర్ కంటే ముందే జీఎస్టీ నిఘాలో స్కామ్ బయటపడిందన్నారు. స్కాంలో అప్పటి సిఎంగా ఉన్న చంద్రబాబు పాత్ర ఉందనే బలమైన సాక్ష్యాలు సిఐడి దగ్గర ఉన్నాయన్నారు. డొల్లకంపెనీల ద్వారా నిధుల తరలించే ఆరోపణలున్నాయన్నారు. ఎఫ్ఐఆర్‌కు మందే స్కామ్ బయటపడింది. తేది లేని ఎంఓయూ కుదుర్చుకున్నారు.జీవో ప్రకారం ఏదీ జరుగలేదన్నారు.అన్ని పక్కకు పెట్టారన్నారు.ఇది నూటికి నూరుశాతం అప్పటి ప్రభుత్వ ఎయిడెడ్ స్కాం అన్నవిషయం స్పష్టమైందన్నారు. ఎంఓయూ అయ్యాక ఉన్నతాధికారులు కుడా అభ్యంతరం వ్యక్తం చేసారు.నోట్‌ఫైల్స్‌లో కుడా అధికారులు ఇదే విషయాన్ని ప్రస్తావించార్నారు.డిజైన్‌టెక్ ద్వారా హవాల డబ్బు టిడిపి వాళ్ల ఖాతాల్లోకి వెళ్లిందని సిఐడి గుర్తించిందన్నారు, చంద్రబాబు ఆదేశాల ప్రకారమే స్కాం జరిగిందన్నారు. ఆధారాలు గుర్తించిన తరువాతనే సిఐడి దర్యాప్తు చేస్తోందన్నారు. ఆరోపణలు ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం సాధారణం అన్నారు. రెండేళ్లుగా సాగుతున్న దర్యాప్తు కేసులో ఇప్పుడు కూడా చంద్రబాబును ప్రశ్నించకపోతే ఎలా? అన్నారు. డబ్బు ఎటు నుంచి ఎటు వెళ్లిందనేది తేలడానికి సమయం పట్టిందన్నారు.లబ్దిదారు కూడా చంద్రబాబు అని తేలడంతో అరెస్ట్ చేసార న్నారు. కరుణానిధిని అరెస్ట్ చేసినట్లు అర్ధరాత్రి ఏమీ అరెస్ట్ చేయలేదన్నారు,పకడ్బందీగా ప్లాన్ చేసిన స్కామ్ కేసులోనే చంద్రబాబు అరెస్ట్ అయ్యా రన్నారు.

చంద్రబాబు అరెస్ట్ విషయంలో అసలు విషయం పక్కకు వెళ్లేలా టిడిపి నేతలు గందరగోళం సృష్టిస్తు న్నారన్నారు. చంద్రబాబు అరెస్ట్‌లో ఎలాంటి దురుద్దేశాలు లేవన్నారు.

బలమైన ఆధారాలను సిట్ వేసామన్నారు. ఈ విషయంలో సిఎం జగన్ ప్రభుత్వం ఎంతో సమన్వయంతో ఉందన్నారు. దర్యాప్తు సంస్థలు ఎంతో స్వేచ్ఛగా దర్యాప్తు చేస్తు న్నాయన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో అత్యంత హేయమైనది ఆర్థిక నేరమన్నారు.స్కీమ్ పేరుతో స్కామ్‌ను చంద్రబాబు చేసారన్నారు.ఆర్థిక నేరాల్లో నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరులేదని చంద్రబాబు ఎవరిని దబాయిస్తున్నాడన్నారు. ఈ స్కామ్‌లో చంద్రబాబు పాత్ర ఉందన్న విషయం అందరికి తెలిసిన సంగతన్నారు. చంద్రబాబుపై సిఎం జగన్ ఎంతో ఓర్పుతో వ్యవహరించారన్నారు.వ్యక్తిగత కక్షసాధింపుకు వెళ్లని స్వాభావం సిఎం జగన్‌దన్నారు.దర్యాప్తులోనే బాబు ప్రమేయం ఉంటే బయటకు రావాలని ఆయన భావించారన్నారు. రాజకీయ ప్రమేయం ఉండకూడదనే సిఎం జగన్ రెండేళ్లు ఆగారని, చంద్రబాబు మాత్రం ఈ విషయంలో డబాయించి బయట పడాలని బయటపడాలని చూస్తే చంద్రబాబు అది సాధ్యం కాదన్నారు.



# తిరుమల నడకమార్గాల్లో 'కంచె' ఏర్పాటు

## ప్రతిపాదనలపై నిపుణుల కమిటీ

**తిరుమల, సెప్టెంబరు 9ప్రభాతవార్త ప్రతినిధి:** దట్టమైన శేషాచలం అటవీప్రాంతాన్ని విడదీసి మధ్యలో తిరుమలకు కాలినడక మార్గాలను (మెట్ల దారి)ఏర్పాటుచేసిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుతం క్రూరమృగాల బారినుండి భక్తులను రక్షించడానికి చర్యలకు ఉపక్రమించింది. శేషాచలం అడవిలో ఉన్న చిరుతలు, ఎలుగుబంట్లు, రేసు కుక్కలు తదితర క్రూరమృగాలతోబాటు ఏనుగులు, హైనాలు వంటి వన్యమృగాలు సంచారం ఉంది. ఈ మధ్యకాలంలో చిరుతలు ఫూట్‌రోడ్లలో, కాలినడక మార్గాల్లో సంచరిస్తూ భక్తులను భయపెట్టడం, ఏకంగా దాడిచేయడం, చంపి తినేయడం వంటి దారుణాలకు పాల్పడ్డాయి. ఈ నేపథ్యంలో కాలినడక మార్గాల్లో భక్తుల రక్షణ చర్యలపై టిటిడి, అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించాయి. క్రూర మృగాల బారినుండి కాపాడటానికి తాత్కాలికంగా ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేయడం, కదలికలను గమనించడం, బోనులు ఏర్పాటుచేసి చిరుతలను పట్టివేయడం జరుగుతోంది.

ప్రస్తుతం నడక మార్గాల్లో చిరుతల సంచారం పెద్దగా లేకపోయినా అడవిలో సంచరిస్తూ ఆహారం, నీటికోసం దారితప్పి జనావాసాల్లోకి వచ్చేస్తు న్నాయి. అవకాశం దొరికితే దాడిచేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి,. ఈ ఘట నల నేపథ్యంలో తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల రక్షణకు

### 12న మెట్లమార్గాలు పరిశీలన

మరింతగా ఫోకస్‌చేస్తున్నారు. నడకదారి భక్తులకు రక్షణ కల్పించేందుకు మెట్లమార్గాల్లో ఇరువైపులా ఇనుపకంచే ఏర్పాటు ప్రతిపాదనలు టిటిడి తయారుచేసి కేంద్రానికి, రాష్ట్రానికిపంపారు. క్రూర మృగాల కదలికలు నియంత్రించడానికి, మెట్ల మార్గాల్లో రాకుండా చూసేందుకు కంచే ఏర్పాటు శరణ్యమని భావిస్తున్నారు. దీనిపై నిపుణుల కమిటీ ఈనెల 12వతేదీ తిరుపతికి చేరు కుని తిరుపతిలో స్థానికంగా ఉన్న టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీశ్‌రెడ్డి, టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాసులుతో కలసి మెట్లమార్గంలో నడచివెళ్లి పరిశీలించనున్నారు.

ఆతరువాత నిపుణుల కమిటీ సమావేశమై తీసుకునే నిర్ణయాలపై చర్చించనుంది. గోవింద అంటూ దేశ విదేశాల నుండి అలిపిరి మార్గంలో 8కిలోమీటర్లు, శ్రీవారిమెట్టుమార్గంలో 4కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే నడచివచ్చే భక్తుల భద్రతే మొదటి ప్రాధాన్యతగా తీసుకుని అటవీప్రాంతంలోని నడకమార్గాల్లో మరింత చర్యలు తీసుకునేందుకు, కంచే ఏర్పాటు శాశ్వత పరిష్కారమని భావిస్తున్నారు. మరీ 12వ తేదీ నిపుణుల కమిటీ పరిశీలన తరువాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సిందే.

# టిడిపి శ్రేణులపై పోలీసుల లాఠీఛార్జి, పలువురికి తీవ్రగాయాలు

**చిలకలూరిపేట,సెప్టెంబరు9,ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులపై పోలీసులు శనివారం లాఠీఛార్జిచేశారు. ఈ లాఠీఛార్జీలో నాదెండ్ల, చిలకలూరిపేటలకు చెందిన టిడిపి మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, టిడిపి నాయకులు జంపనిరామారావు, అమరా మణి కుమార్, రాజశేఖర్, షేక్ జానీ, వేములపల్లి శరత్, డాక్టర్ ఎండి హనీఫ్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. వీరందరూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా వీరందరిని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా అండదండలుగా ఉంటుందని ప్రత్తిపాటి వారికి తెలిపారు.

# ఎక్కడికక్కడ అరెస్టులు

**నెల్లూరు సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుని శనివారం తెల్లవారుజామున నంద్యాలలో అరెస్టు చేశారు. దీంతో నెల్లూరు జిల్లావ్యాప్తంగా టిడిపినేతలు నిరసనలు, ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రులు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనువాసులురెడ్డి తదితరులను పోలీసులు హౌస్ అరెస్టుచేశారు. జిల్లావ్యాప్తంగా ముఖ్యనేతలను హౌస్ అరెస్టుచేశారు.

అన్ని మండలకేంద్రాల్లో టిడిపి నేతలు ధర్నాలు, ఆందోళనలు చేయడంతో వారిని పోలీసులు అరెస్టుచేశారు.కార్పొరేటర్లను సైతం వాళ్లవాళ్ల గృహాలు నిర్భంధాలు చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని గృహనిర్భంధంలో ఉంచాలని పోలీసులు ప్రయత్నించగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.

# చంద్రబాబు అరెస్ట్ అక్రమ చర్య

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ అక్రమాల కేసులో ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు కూడా పేర్కొనలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశరి తెలిపారు.కనీసం ఆయన నుంచి వివరణ కుడా తీసుకోలేదన్నారు,.అరెస్ట్ సమయంలో సరైన విధానాలు పాటించలేదన్నారు. ఈ వ్యవహారాన్ని బిజెపి తీవ్రంగా ఖండించింది. సిఎం జగన్ ప్రభుత్వం విపక్షాలపై కక్ష సాధింపు వైఖరితో వ్యవహరిస్తుందన్నారు, ఆయన పట్ల పోలీసులు వ్యవహార సరళి ఎంత మాత్రం బాగోలేదన్నారు,వారు విధివిధానాలకు భిన్నంగా ప్రభుత్వం ఏజెంట్లుగా పనిచేయడం సరికాదన్నారు. ఈ విషయంపై విపక్షాలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ తీవ్రంగా ఖండించారు.ఆయన అరెస్ట్ అక్రమన్నారు.ఈ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహార సరళీ సరిగా లేదన్నారు. విపక్షాలపై అణచివేత చర్యలకు పాల్పడుతుందన్నారు.

# ప్రజాస్వామ్యానికి చీకటిరోజు : పత్తిపాటి

## చంద్రబాబు అరెస్ట్‌తో జగన్ అన్ని హద్దులు దాటేసారు

### నిరంకుశం మితిమీరినప్పుడు తిరుగుబాటు అనివార్యం



**చిలకలూరిపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీని మించిన పరిస్థితులు నెలకొన్నాయని, హిట్లర్, గడాఫీలను మించిన అరాచకం నడుస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. శనివారం ఆయన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ఆరెస్ట్‌తో జగన్‌అన్నిహద్దులు దాటేసారని, చంద్రబాబు అక్రమ అరెస్ట్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి చీకటిరోజు అని పేర్కొన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును ఏ చట్ట ప్రకారం అరెస్ట్‌చేశారని ఆయన ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా కేసులు బనాయించి అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో కుంభ కోణం జరిగిందనే ప్రచారం తప్ప ఇందులో ఏలాంటి వాస్తవం లేదన్నారు. ఇది కావాలని రాజ కీయకక్షతో చేసినపని అని ప్రత్తిపాటి మండిపడ్డారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన తెలిపేందుకు వెళ్లకుండా ఆయనను పోలీసులు ఇంట్లోనే నిర్బందించారు. తెల్లవారకముందే ప్రత్తిపాటి ఇంటిముందు పోలీసులు పహారా కాసారు.ప్రశ్నించేవారిని అక్రమంగా అరెస్ట్‌చేసి జైళ్లలో వేస్తున్నారని, నిరంకుశత్వం మితి మీరినప్పుడు తిరుగుబాటు అనివార్య మవుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

జగన్ నిరంకుశ, అరాచకచర్యలకు ప్రజాకోర్టులో మూల్యం చెల్లించుకోకతప్పదని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఈ అక్రమ అరెస్ట్ న్యాయస్థానాలలో కూడా నిలబడదన్నారు. ముఖ్యమంత్రి చేతిలో చట్టం ఉందనిఅక్రమంగా అరెస్ట్‌చేస్తే న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందన్నారు. నేను జైలుకు వెళ్లి వచ్చానుకదా అని, ప్రతిపక్ష నాయకుడిని కూడా జైలులో ఉంచాలనే దురుద్దేశంతో చంద్రబాబుపై అక్రమ కేసులు ముఖ్యమంత్రి బనాయించారని ఆయన విమర్శించారు. నిజాయితికి నిలువుటద్దం అయిన చంద్రబాబును ఇలాంటి అక్రమకేసులు ఏమీచేయలేవని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు.

# మాజీమంత్రి పత్తిపాటి హౌస్ అరెస్టు



ప్రత్తిపాటితో చర్చిస్తున్న పట్టణ, రూరల్ సిఐలు రాజేశ్వరరావు, వై అచ్చయ్య

**చిలకలూరిపేట, సెప్టెంబర్9, ప్రభాతవార్త:** చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసన తెలుపుతారనే ఉద్దేశంతో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నివాసాన్ని శనివారం వేకువఝామునుంచే పోలీస్ బృందం ఇంటిముందు పహారాగా ఉన్నారు. అనంతరం పట్టణ సిఐ జి రాజేశ్వరరావు, రూరల్‌సిఐ వై అచ్చయ్య, పట్టణ ఎస్ఐ ఎం మోహన్‌లు ప్రత్తిపాటి నివాసానికి వచ్చి నోటీసులు అందించి మిమ్మల్నీ హౌస్ అరెస్ట్ చేస్తున్నామని, ఇంటినుంచి బయటకు వెళ్లవద్దని కోరారు. కొంచెం సేపు ఆ నోటీసునుప్రత్తిపాటి తీసుకోకుండా ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు బయటకు వస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందని అందుకనే హౌస్ అరెస్ట్ చేస్తున్నామని వివరించారు.

అనంతరం నోటీస్‌మీద సంతకం చేశారు. అయినప్పటికి టిడిపి శ్రేణులు వందలాదిమంది ప్రత్తిపాటి నివాసానికి చేరుకొని చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# శ్రీకాళహస్తి టిడిపి వర్గాల్లో అలజడి

## గృహనిర్బంధాలు, అరెస్టులు



మాజీ ఎంఎల్ఏ ఎస్‌సివి నాయుడు, కార్యకర్తలను అడ్డుకుంటున్న అర్బన్ సిఐ అంజూయాదవ్

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శనివారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకుడుచంద్రబాబుఅరెస్టు చేసినట్లు వార్తలు వెలువడటంతో తెలుగుదేశం వర్గాల్లో అలజడి చోటు చేసుకుంది. అయితే ఎప్పుడు ఎం జరుగుతుందో అని ముందుజాగ్రత్తగా పోలీసులు స్పందించారు. తెలుగుదేశం నాయకులను గృహనిర్బంధం చేసారు.మరి కొందరిని అరెస్టులు చేసారు. దాంతో ఉద్రిక్తత చోట చేసుకుంది.పలుచోట్ల దేశం ద్వితీయశ్రేణి నాయకులు ఆందోళనకు దిగగా పోలీసులు వారిని అరెస్టు చేసారు.ఉదయం 10గంటల వరకు ఆర్‌టిసి బస్సులను డిపోల్లోని గ్యారేజిలకే పరిమితం చేసారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద భారీ ఎత్తున పోలీసులు మోహరించారు.ఉదయం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్లమెంట్‌నియోజకవర్గ మహిళా నాయకురాలు చక్రాల ఉష బైఠాయించారు. ఆమెను అక్కడ నుంచి తొలగించుటకు టూటౌన్ ఎస్ఐ మహేష్‌బాబు వారి సిబ్బంది పోరాటం చేసినంత పని అయ్యింది. అలాగే అక్కడ ధర్నా చేస్తున్న మాజీ మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మిన్నల్ రవి,ఇతర ద్వితీయ శ్రేణి నాయకులును అదుపులో తీసుకున్నారు.

**మాజీ ఎంఎల్ఏ గృహనిర్బంధం: ఇన్‌చార్జి అరెస్టు**

శ్రీకాళహస్తిలో చంద్రబాబు అరెస్టు వార్తలు దావాలనలంలా వ్యాపించాయి. సూర్యోదయానికి ముందే పోలీసులు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. శ్రీకాళహస్తి టౌన్ సిఐ అంజూయాదవ్ వారి సిబ్బంది రంగంలో దిగారు. పట్టణానికి చెందిన మాజీశాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ఇంటిని చుట్టుముట్టారు. ఆయనను గృహనిర్బంధం చేసినట్లు ప్రకటించారు.అక్కడ కార్యకర్తలు నల్ల కండువాలు ధరించి ఆందోళనకు పూనుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ ఒక విజన్ గల నాయకుని ఇలా చేయటం తగదన్నారు. రాజకీయాల్లో హత్యలుండవని ఆత్మహత్యలే ఉంటాయని వివరించారు. ఆధారాల్లేని కేసులతో పబ్బం గడుపుకొనుటకు ప్రయత్నించటం దుస్సాహసం అన్నారు.ఇక శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుదీర్‌రెడ్డిని పోలీసులు అదుపులో తీసుకొని సత్యవేడు పోలీసు స్టేషన్‌కు తరలించారు.కాగా ఏర్పేడు మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. తొట్టంబేడు మండలంలో 36మందిపై టూటౌన్‌లో 47 మందిపై కేసులు నమోదు చేయగా శ్రీకాళహస్తి టౌన్‌లో ముందుజాగ్రత్త చర్యలుగా అదుపులో తీసుకున్నారు.

# ఉమ్మడి చిత్తూరుజిల్లాలో తెలుగుతమ్ముళ్ల ఆందోళన

## పలువురు ముఖ్యనేతల గృహనిర్బంధం

### తిరుపతి,కుప్పంలో సిఎం జగన్ దిష్టిబొమ్మల దగ్ధం

### మధ్యాహ్నం డిపోలోనేఆర్టీసి బస్సులు



**తిరుపతి,సెప్టెంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ అధినేత, జాతీయ అధ్యక్షుడు మాజీ సిఎం చంద్రబాబునాయుడును సిఐడి పోలీసులు అరెస్టుచేయడంతో ఆయన సొంత జిల్లా ఉమ్మడిచిత్తూరు జిల్లావ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు ఆందోళన చేపట్టారు. తిరుపతి,కుప్పం ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిష్టిబొమ్మలను టిడిపి నేతలు దగ్ధం చేశారు. దీంతో రెండు చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. తిరుపతి రీజియన్ పరిధిలో అన్ని డిపోల్లో ఆర్టీసి బస్సులు మధ్యాహ్నం వరకు డిపోకే పరిమితమయ్యాయి. ముందస్తుగా శనివారం వేకువజామునుండే 14 నియోజకవర్గాల్లో టిడిపి ముఖ్యనేతలు, ద్వితీయశ్రేణినాయకులు, పలువురు కార్యకర్తలను పోలీసులు గృహనిర్భందం చేశారు. సాయంత్రం 5గంటల వరకు బయటకు రానీయకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. 2019కు ముందు అప్పటి టిడిపి ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌లో అక్రమాలు, అవినీతి జరిగిందనే ఆరోపణలపై 2020లో ఈ కేసు నమోదైంది. ఈకేసు విచారణలో భాగంగా ఇటీవల అధికార వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రతిపక్ష టిడిపి నేతలను టార్గెట్‌చేసి ఇబ్బందిపెడుతోందని తిరుపతిలో టిడిపి నాయకులు భగ్గుమన్నారు. నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబును అర్థరాత్రి సిఐడి పోలీసులు ఇబ్బంది పెట్టి అక్రమంగా అరెస్టు చేశాన్నారు. దీన్ని నిరసిస్తూ శనివారం ఉదయం నుండి తిరుపతి, చిత్తూరు. కుప్పం, పుంగనూరు, పలమనేరు, శ్రీకాళహస్తి, నగరి,పుత్తూరు ప్రాంతాల్లో టిడిపి నాయకులు శాంతియుత నిరసన తెలిపేందుకు రోడ్డుపైకి చేరారు. అప్పటికే పలువురు ముఖ్యనేతలందరినీ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పోలీసులు గృహనిర్భందం చేయడంతో శాంతియుత వాతావరణం నెలకొంది. దీనికితగ్గట్లు కొందరు బలమైన కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి తిరుపతిలోని పాత నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద సిఎం జగన్ దిష్టిబోమ్మను దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న తిరుపతి పోలీసులు అక్కడకు చేరుకుని దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కార్యకర్తలపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. టిడిపి ముఖ్యనేతలైన అమరనాథరెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి, సుగుణమ్మ, నరసింహయాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్, శ్రీదర్‌వర్మ, ఆర్‌సి మునికృష్ణ,సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులను గృహనిర్బందం చేసి సాయంత్రం విడుదల చేశారు. ఆ తరువాత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి శ్రేణులు తిరుపతిలోని వెస్టు పోలీసుస్టేషన్ ముందు బైటాయించి నిరసన తెలిపారు.



టిడిపి శ్రేణులకు వాహనం వద్ద దారి ఇవ్వమని చెపుతున్న చంద్రబాబు

# జాతీయ రహదారిపై గంటపాటు ఆగిన చంద్రబాబు కాన్వాయ్

## నిర్బంధాలు, లాఠీ-చార్జిలను దాటి అధినేతకు అండగా టిడిపి శ్రేణులు రాస్తారోకో

**చిలకలూరిపేట, సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శనివారం ఉదయం జాతీయ రహదారిపై నియోజకవర్గపరిధిలోని టిడిపి శ్రేణులు వేలాదిగా పాల్గొని గంటసేపు జాతీయరహదారిని స్థంభింపచేశారు. చంద్రబాబును జాతీయ రహదారి మీదుగా విజయవాడ తీసుకువెళుతున్న సమాచారం తెలుసుకోవడంతో టిడిపి శ్రేణులను ప్రత్తిపాటి సమీకరించి చంద్రబాబు కాన్వాయ్‌ను జాతీయ రహదారిపై నిలిపివేసి, నిరసన వ్యక్తం చేయడంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుపూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యారు. చంద్రబాబునాయుడు జాతీయ రహదారిమీదుగా వస్తూ మార్టూరుకు సమీపంలో వచ్చిన సమాచారాన్ని తెలుసుకొని ప్రత్తిపాటి నివాసం వద్దనున్న వేలాదిమంది కార్యకర్తలు వేరువేరు మార్గాలగుండా జాతీయ రహదారిపైకి చేరుకున్నారు. పోలీసులు విడివిడిగా చేరుకున్న టిడిపి శ్రేణులను అడ్డుకోవడం కష్టమైంది.జాతీయ రహదారిపై అన్నక్యాంటిన్‌కు చెందిన వాహనాన్ని, మరొకప్రక్కన కొన్ని జీపులను టిడిపి శ్రేణులు అడ్డుపెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న పోలీసులు రాంగ్‌రూట్‌లో చంద్రబాబు వస్తున్న వాహనాన్ని మరలించడాన్ని తెలుసుకోవడంతో రెండవవైపుకూడా టిడిపి శ్రేణులు చేరుకొని కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. దాదాపు గంటపాలు నిలిపివేయడంతో పోలీసులు ఏమీచేయలేని పరిస్థితులలో చంద్రబాబునాయుడు వాహనం నుంచి బయటకు వచ్చి కాన్వాయ్‌కి దారి ఇవ్వవలసినదిగా టిడిపి శ్రేణులకు నచ్చచెప్పడంతోటిడిపి శ్రేణులు కాన్వాయ్‌కు దారి ఇచ్చారు. ఇదే అదనుగా కాన్వాయ్‌ని వేగంగా పోలీసులు తరలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు, పట్టణపరిధిలోని నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆరోగ్య శాఖలోని అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎక్కడా అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. గర్భిణుల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని, కేసీఆర్ కిట్ డేటా ఆధారంగా డెలివరీ డేట్ తెలుసుకొని ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. 102, 108 వాహన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పాముకాటు, కుక్కకాటు ముందులను అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచామని, ఎక్కడా లేవని




మాట రావొద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి జిల్లా వైద్యాధికారులు పంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నివారణ చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. జిల్లాస్థాయిలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మలేరియా, డెంగీ కేసులు నమోదైతే తక్షణ వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట ఓపీ సేవలను పెంచాలని ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి సేవలందించాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.

# విస్తరిస్తున్న సీజనల్ వ్యాధులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో కొద్దిరోజుల వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలతోపాటు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వరదలు తోడవడంతో సీజనల్ వ్యాధులు మరింత పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది ఉండే డెంగ్యూ, మలేరియాతోపాటు ఈ సారి కొత్తగా కండ్ల కలక కూడా రాష్ట్రంలో తోడై ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది. సీజనల్ వ్యాధులతోపాటు వైరల్ జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ ఫీవర్ ఇంట్లో ఒక్కరికి వస్తే ఇంటి మొత్తానికి వస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇక ఈ సీజనల్ వ్యాధులైతే ఏజెన్సీ ప్రాంతాల్లో మరీ దారుణంగా ఉన్నాయి. మన్యం ప్రాంతాల్లో గూడేలకు గూడేలు వైరల్ జ్వరాలతో బాధపడుతున్నాయి. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగానే సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మానవ జీవన శైలిలో మార్పుల కారణంగా క్యాన్సర్ రోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. వారికి సాధారణంగా ఉండే దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా క్యాన్సర్ కూడా వారికి సోకుతోంది. అయితే ఇది వారికి సోకినట్టు కొన్ని సందర్భాల్లో త్వరగా తెలియడం లేదు. దీంతో వ్యాధి ముదిరిన తరువాత తెలియడంతో ప్రమాదకర స్థాయికి వెళుతున్నాయి. తద్వారా మరణాలు కూడా సంభవిస్తున్నాయి. కాబట్టి క్యాన్సర్‌ను ముందుగానే తెలుసుకునేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి సీజనల్ వ్యాధులకు తోడుగా కండ్లకలక కూడా తోడయింది. కండ్ల కలక కూడా అంటు వ్యాధి కావడం.. సీజనల్ వ్యాధిగా ఉండటంతో ఇంట్లో ఒకరికి రాగానే త్వరగా అందరికీ అంటుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కళ్ల కలక కేసులు కూడా కొనసాగుతున్నాయి. హైరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రితోపాటు ఎల్విప్రసాద్ ఆసుపత్రిలోనూ కేసులు కొనసాగుతున్నాయి. ఒక్క సరోజిని ఆసుపత్రిలోనే రోజుకు 50 వరకు నమోదవుతున్నట్టు తెలుస్తోంది. కళ్ల కలక కేసులు తెలంగాణలోనే కాకుండా అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిశాలోనూ కొనసాగుతున్నాయి.

వర్షాకాలంలో వైరస్ ఇన్ఫెక్షన్స్‌లలో కళ్ల కలక కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. వర్షాల వల్ల గాలిలో తేమ, చెమ్మ కారణంగా వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కళ్ల కలకతో హాస్పిటల్‌కి వస్తున్న బాధితుల్లో ఎక్కువ మందికి అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ కారణమని పరీక్షల్లో తేలినట్టు కంటివైద్యులు చెబుతున్నారు. వైరస్ వల్ల వచ్చే ఫోలిక్యులర్ కళ్ల కలకతో కంటి చూపునకు ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు.



అలాగని నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో కళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు చెబుతున్నారు. బయట నుంచి వచ్చాక గోరువెచ్చని నీటితో కళ్లు, ముఖం కడుక్కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన కళ్ల కలక విషయంలో అప్రమత్తత అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. కళ్ల కలక ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా స్థిరంగా ఉండంతోపాటు.. రాష్ట్రంలోనూ ఒకటి, రెండు తప్ప నమోదు కావడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, కండ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవి ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి ఆగిపోయిన తరువాత ఇపుడు తిరిగి వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాల్లో వరద నీరు నిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. వీటితోపాటు హైదరాబాద్ లోని బస్తీల్లోనూ నీరు నిల్వఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 12వేల నుంచి 15వేల వరకు నమోదవుతున్నట్టు వైద్య శాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా చాలా చోట్ల నీరు నిల్వ ఉంది. నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టే దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలుతుంది. డెంగ్యూ వ్యాధి పగలు కుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వ ఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని.. అలాగే చర్మంపై దద్దుర్లు వస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనే చికిత్సను తీసుకోవల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరంచికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటున్నారు. సాధారణ జ్వరం ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3, 4 రోజుల తరువాత పెరిగే అవకాశం ఉంటుందని.. ఇంకా సీరయస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సి వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తించకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. ఇది మరీ ఎక్కువైతే మృత్యువాత పడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతోపాటు నీరునిల్వ ఉండకుండా పంచాయతీరాజ్ శాఖ వారితో వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేస్తుంది. అలాగే నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడేగా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతోపాటు ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.●

తమిళనాడు

# ఎందుకీ వివాదం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఉదయనిధి స్టాలిన్ అనే తమిళమంత్రి చేసిన ఒక వ్యాఖ్య చినికిచినికి గాలివానగా మారుతోంది. వారం రోజుల క్రితం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా కొన్ని వ్యాఖ్యలు చేయడం, అవి కొందరిలో ఆగ్రహావేశాలను కలిగించడంతో కొన్ని చోట్ల పరిస్థితులు ఉద్రిక్తంగా మారడం చాలామందిలో ఆందోళన కలిగించాయి. ఆయన ఆ మాటలు ఏ సందర్భంలో అన్నారు. ఎందుకన్నారన్నది వదిలేసి ఆందోళనలు ప్రారంభించడంతో అది దేశవ్యాప్తంగా కూడా సంచలనం కలిగించింది. ఒకరి తర్వాత ఒకరు వివాదాన్ని పొడిగించడంతో అది ఇప్పుడు ఓ పెద్ద జాతీయ సమస్యగా కూడా మారుతోంది. రాజకీయ రంగంలోని వారే గాక ఇతర సామాజిక రంగాలకు చెందిన మరికొందరు ముఖ్యులు కూడా 'తమవంతు' ఆజ్యంపోయడంతో వివాదం ఆరకుండా రగులుతోంది. నిజానికి దానిపై ఇంత రాద్ధాంతం అవసరమా? అనే అభిప్రాయం కూడా చాలా మందినుంచి వినిపిస్తోంది. గత శనివారం (2, సెప్టెంబర్) 'తమిళనాడు అభ్యుదయ రచయితలు, కళాకారుల అసోసియేషన్' అనే సంస్థ చెన్నైలో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసింది. దానికి ఉదయనిధిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయన మంత్రి, దానికితోడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు కావడంతో అతిథి మర్యాదలు బాగానే లభించాయి. ఆయనకు రాజకీయ అనుభవం, ప్రసంగాలు చేసేఅనుభవం రెండూతక్కువే. కానీ వచ్చినవేదిక అభ్యుదయ కళాకారులది కావడంతో దానికి తగ్గట్లుగా మాట్లాడాలి గనుక సనాతన వాదానికి వ్యతిరేకంగా ఓనాలుగు మాటలు మాట్లాడారు. అయితే ఆ మాటల్లో కొంచెం శ్రుతిమించడంతో అదే పెద్దవివాదానికి దారితీసింది. సనాతన భావజాలాన్ని వ్యతిరేకించాలనీ, సనాతనధర్మం డెంగ్యూ, మలేరియా, కరోనా వైరస్ వంటిదనీ, దాన్ని పూర్తిగా తొలగించడం అవసరమనీ కొంచెం ఆవేశంగానే మాట్లాడారు. రాజకీయాల్లోకి రాకముందు సినిమా రంగంలో కొంత కృషిచేసిన ఉదయనిధి (45)కి కొంత నాటకీయంగా మాటలు పలికే అలవాటుండడంతో ఈ ప్రసంగం కూడా అదే ఫక్కీలో సాగింది. ఆయన పార్టీ డిఎంకె కావడం, తాత కరుణానిధి ద్రవిడ ఉద్యమ నేతల్లో ముఖ్యుడు కావడంతో ఉదయ నిధి మాటల్లో కూడా ఆ ఛాయలే కనిపిస్తాయి గనుక సనాతనధర్మం మనకు పనికిరాదన్నట్లుగా ఆయన ప్రసంగం సాగింది. కుల, మతాలకు వ్యతిరేకంగా ద్రవిడ ఉద్యమం సాగిందనీ, పెరియార్ రామస్వామి, కరుణానిధి వంటి అగ్ర నేతల బాటల్లో సాగాలనీ, అక్కడకు వచ్చిన వారందరికీ ఓ సందేశం కూడా ఇచ్చారు. నీట్ పరీక్షలను వ్యతిరేకిస్తూ ఇటీవల స్టాలిన్ అనేక ప్రకటనలు చేసిదేశ వ్యాప్తంగా అందరి దృష్టిలో పడడంతో ఉదయనిధికూడా ఆ తరహాలోనే ఈ ప్రసంగం కూడా చేశారు. మామూలుగా అయితే ఆయన ప్రసంగాన్ని ఎవరూ ఎక్కువ పట్టించుకొనేవారు కాదు. ఎందుకంటే



**ఉదయనిధి స్టాలిన్**

డిఎంకె నాయకులు ఎప్పుడు ఎక్కడ మాట్లాడినావారి ప్రసంగాలు మూసలోపోసినట్లు అదేవిధంగా ఉంటాయి. కానీ దేశంలో ఎన్నికల వాతావరణం కనిపిస్తుండడంతో ఆయన ప్రసంగం ఒక్కసారిగా పెద్దరాజకీయ దుమారాన్నే రేపింది. దానిపై వెంటనే బిజెపి, కొన్ని హిందూ సంఘాలు కత్తులునూరడంతో అదిదేశమంతా చర్చనీయాంశమైపోయింది. 'సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం చాలదు, దాన్ని పూర్తిగానిర్మూలించాలి' అని ఉదయనిధి చేసిన మరో వ్యాఖ్యకూడా అగ్గిని రాజేసింది. అమిత్ షావంటి అగ్రనేతలుకూడా కామెంట్లు చేయడంతో చిన్నవారందరికి ధైర్యంవచ్చి యథాశక్తి వివాదాన్ని 'లైవ్'లో ఉంచుతూ వచ్చారు. దానితో సనాతనవాదులు, దానిని వ్యతిరేకించేవారుగా రెండు వర్గాలు ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలుపెట్టారు. అయోధ్యకు చెందిన ఓ స్వామిజీ కూడా రంగంలోకి ప్రవేశించి ఉదయనిధి తలనరికితెస్తే పదికోట్లు ఇస్తానంటూ చేసిన ఓ ప్రకటన వివాదం ఎలా పక్కదారి పడుతున్నదో తెలియచేస్తుంది. ధర్నాలు, దిష్టిబొమ్మల దగ్ధాలు మొదలయ్యాయి. ఈ ఆందోళనలు పెరుగుతున్నదశలో ప్రధాని మోడీ స్వయంగా స్పందించడం, దానిపై ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతిస్పందించడంతో ఇరువైపులనుంచి మరింతగా వాదోప వాదాలు పెరిగాయి. ఈమధ్యలో ఒకచోట కేంద్రమాజీ మంత్రి రాజా (డిఎంకె)కూడా మరికొన్ని సమిధలుపేర్చుతూ 'సనాతన ధర్మం క్షయ, హెచ్ఐవి వంటి' దంటూమరో తీవ్రమైన వ్యాఖ్యచేశారు. పెరుగుతున్న వేడిని దృష్టిలోఉంచుకొని దయానిధి 'నాఉద్దేశం అదికాదు, మీడియాలో వక్రీకరించారు' అంటూ కప్పదాటు యత్నాలుచేస్తుండగా, రాజా వంటివారు సమస్యను ఎగదోసే యత్నం చేయడం ఆశ్చర్యకరంగా కనిపిస్తుంది. బిజెపి సీనియర్ నేత ప్రకాష్‌జావ్డేకర్ వివాదాన్ని మరికొంచెముందుకు తీసుకువెళ్తూ, 'ఉదయనిధి సనాతన ధర్మాన్నేకాదు, మొత్తం దేశప్రజలందరిని అవమానించారంటూ మరింత నిశితంగా విమర్శించడంతో దీనినిమొత్తం ప్రజలందరి సమస్యగా మార్చి వేస్తారేమోననే ఆందోళన కనిపిస్తోంది. ఏదిఏమైనా, ఒక పాత అభిప్రాయంతో (బహుశా, ద్రవిడ సిద్ధాంతం కూడా సనాతనం దశకు వచ్చిందేమో!)వివాదాన్ని సృష్టించడానికి ప్రయత్నించడం, అది రకరకాల రంగుల్ని పులుముకొని దేశంలో ఇంకే సమస్యలేదన్నట్లుగా పెద్ద సమస్యగా పరిణమించడం ప్రస్తుత సంక్షుభిత వాతావరణంలో అవసరం లేదనేచెప్పాలి. అది బహిరంగ సభకాదు. ద్రవిడకజగం, డిఎంకె అభిమానుల కార్యక్రమం గనుక అక్కడి ప్రసంగాలను అంతకే పరి మితంచేసి వదిలివేయడమే ఉత్తమం. అయినా సనాతన ధర్మంకాని, దాని అనుయాయులుగాని అంతబలహీనులు కాదుకదా! ఏదో జరిగిపోతుందనుకోవడానికి, వివాదాన్ని పెంచకపోవడమే మంచిది. అలాగే దయానిధిగాని, ఆయన అనుచరులు గాని మళ్లీమళ్లీ అటువంటి వివాదాస్పదవ్యాఖ్యలుచేయకుండా నిగ్రహంతోవ్యవహరించడం కూడాఅవసరం.●

మాలీ

# సోలీ భవిష్యత్తుకు అధ్యక్ష ఎన్నికలే దిక్సూచి!

**గన్ని మోహన్**

ద్వీపకల్ప దేశం మాల్దీవుల ప్రజానీకం కొత్త అధ్యక్షుడి ఎన్నికకోసం ఉరకలు వేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీమ్ సోలీహ్‌తోపాటు మొత్తంఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సోలీహ్ రెండోసారి ఎన్నికయ్యేందుకు అహరహం శ్రమిస్తున్నా గట్టిపోటీ ఎదురవుతోంది. అధికార పార్టీ మాల్దీవ్స్ డెమొక్రటిక్ పార్టీ (ఎండిపి) సోలీహ్ అభ్యర్థిత్వానికి మద్దతునిచ్చింది. ఆయనతోపాటే మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ కూడా బరిలో నిలిచారు. తనకు అధికారపార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేయకపోవడంతో అలిగినఆయన కొందరు ఎంపిలతోకలిసి రాజీనామాచేసి పార్టీనుంచే బయటికి వచ్చేసారు. ఎండిపి అభ్యర్థిగా సోలీనే ఎంపిక చేయడంపై ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయనతోపాటే ప్రోగ్రెసివ్‌పార్టీ ఆఫ్ మాల్దీవులు (పిపిఎం), ప్రోగ్రెసివ్ నేషనల్ కాంగ్రెస్(పిఎన్‌సి) సంకీర్ణ అభ్యర్థిని మాలే మేయర్ డా. మహ్మద్ మ్యూయిజ్జును పోటీకి దించింది. సంకీర్ణకూటమి నుంచి ఏకాభిప్రాయంతో అతడిపేరును ప్రతిపాదించారు. మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్‌పై ఎన్నికల బహిష్కరణ వేటు వేలాడుతోంది. మాల్దీవుల సుప్రీంకోర్టు ఆయనకు 11 ఏళ్ల జైలుశిక్షను విధించింది. పిపిఎం, పిఎన్‌సిలు రెండూ కలిసి సుప్రీంను ఆయన శిక్షపై సమీక్ష చేయాలని, అంతేకాకుండా యమీన్‌ను ఎన్నికల్లో పోటీకి అనుమతించాలంటూ అభ్యర్థించాయి. అయితే సుప్రీంకోర్టు మాత్రం మాల్దీవుల రాజ్యాంగం 109(ఎఫ్)ను అనుసరించి నేరపూరిత శిక్షను అనుభవించాల్సి ఉన్నందున ఆయనకు అనుమతించడం వీలుకాదని స్పష్టంచేసింది. దీనితో యమీన్ తన పార్టీ పిపిఎంకు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈరెండు పార్టీల సంకీర్ణ కూటమి డా. మహ్మద్ మ్యూయిజ్జును అధ్యక్ష అభ్యర్థిగా మద్దతిచేందుకు ముందుకువచ్చింది. డా. వహీద్ మంత్రివర్గంలో ఆయన గృహనిర్మాణ మంత్రిగా కూడా పనిచేసారు. ఇక ఆయనతోపాటే జుమ్‌హూరీపార్టీ నేత ఖాసిం ఇబ్రహీం కూడా రాష్ట్రపతి ఎన్నికల రేసులో ఉన్నారు. మాల్దీవులెన్నికల రాజకీయాల్లో కీలకమైన నాయకుడుగా ఆయనకు పేరుంది. పిపిఎం ప్రభుత్వం, 2018లో ఎండిపి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఖాసీం విల్లాగ్రూప్‌కు ఛైర్మన్. మాల్దీవుల్లో స్పీకర్ పదవిని కూడా నిర్వహించారు. రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన ఉండటంతో ఆయన అధ్యక్ష పదవికి పోటీలోకి వచ్చారు. మొదటిసారి ఆయన పోటీపడినా రెండోరౌండ్‌లో పిపిఎం అభ్యర్థి యమీన్‌కి మద్దతిచ్చాడు. ఎండిపి అభ్యర్థి మహ్మద్ నషీద్‌కు వ్యతిరేకంగా ఎన్నికల్లో తక్కువ మార్జిన్‌తోనే ఓటమి పాలయ్యాడు. ఎండిపి నుంచి విడిపోయిన డెమొక్రాట్లు సొంతపార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ పార్టీ యువ ఎంపి ఇలియాస్ లబీద్‌ను అధ్యక్ష అభ్యర్థిగా ఎంపికచేసింది. ఇక మాల్దీవ్స్ నేషనల్‌పార్టీ రెండేళ్ల క్రితమే వచ్చినపార్టీ వ్యవస్థాపక సభ్యుడుమహ్మద్



**ఇబ్రహీం సోలీహ్**


నజీమ్ అధ్యక్షుడుగా బరిలో ఉన్నారు. మాల్దీవుల సంస్కరణ ఉద్యమం నాయకుడు అహ్మద్ ఫారిస్ మెమూన్ స్వతంత్రునిగా ఉన్నాడు. మాల్దీవుల మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా గయూమ్ కుమారుడు. ఫారిస్ పిపిఎం ప్రభుత్వంలో మంత్రిగా కూడా ఉన్నా విభేదాలతో రాజీనామా చేశాడు. రక్షణశాఖ ఉపమంత్రి హసన్ జమీఅల్, మాజీ హోంమంత్రి ఉమర్‌నసీర్ మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నా ఇపుడు ఇబ్రహీం సోలీ ఎంతవరకూ నెట్టుకురాగలరన్నదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. జనాభాలో యువత ఎక్కువ భాగంగా ఉన్నారు. 18 ఏళ్లకు పైబడిన వారు ఓటర్లుగా ఉన్నారు. మొత్తం 2,82,395 మంది ఓటర్లు ఉంటే వారిలో 27 వేల మందికిపైగా కొత్తగా నమోదయ్యారు. రుణాల చెల్లింపు అవధిని పెంచడం, రుణాల చెల్లింపులపై శ్రద్ధచూపించడం, ఉపాధి హామీ, డిగ్రీస్థాయివరకూ ఉచిత విద్య వంటివి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలని వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీలు కూడా గుప్పించారు. ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీమ్ సోలీ ఐదేళ్లలో ప్రభుత్వ విజయాలు, విదేశాంగ విధానంతో ఓటర్లను ఆకట్టుకోవాలని చూస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగులను ఆకట్టుకునేందుకు మొత్తం 44వేలమందికిపైగా ఉన్నవారికి40శాతం జీతాలు పెంచుతామని హామీ ఇచ్చాడు. ఇక పిపిఎం పిఎన్‌సి మేనిఫెస్టో అయితే భారీ ఎత్తున హామీలిచ్చింది. 65 వేల ఫ్లాట్లను మాలే అటోల్స్ చుట్టుపక్కల మత్స్యకారుల కోసం కేటాయిస్తామని ప్రకటించింది. కాగా 58,035 మంది సభ్యులతో మాల్దీవుల్లో పెద్ద పార్టీగా ఉన్న ఎండిపి ప్రతిపక్షం నుంచి ఈసారి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. మొదటిరౌండ్ ఎన్నికల్లో గెలిచేందుకు 50శాతం మెజార్టీఅవసరం. 2,83,272 మంది ఓటర్లలో 1,62,935మంది రాజకీయ పార్టీల సభ్యులే ఉన్నారు. మిగిలిన 1,20,337 మంది ఎక్కడా నమోదుకాలేదు. ఈ ఓటర్లే అభ్యర్థుల విజయాన్ని నిర్ణయిస్తారు. ఐదేళ్ల పదవీకాలం కోసం రెండు రౌండ్ల ఎన్నికలు జరుగుతాయి. రెండోరౌండ్‌లో 50శాతానికిపైగా వచ్చిన మొదటి ఇద్దరు అభ్యర్థులే నిలుస్తారు. అయితే మొదటిరౌండ్‌లో మెజార్టీ సాధించిన అభ్యర్థిని ఓడించేందుకు మిగిలిన పార్టీలన్నీ సంకీర్ణ కూటమిగా ఏర్పడతాయి. బహుళ పార్టీల సంకీర్ణాలు ఏర్పడి అత్యధిక మెజార్టీ విజేతను ఓడించే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగాచూస్తే ప్రస్తుత అధ్యక్షుడు ఇబ్రహీం సోలీహ్‌కు విజయం అంత తేలిక ఏమీ కాదని స్పష్టం అవుతోంది. ఎండిపి అభ్యర్థిగా ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంస్కరణలు, కార్యాచరణను ప్రజలు విశ్వసిస్తే రెండో పర్యాయం కూడా రావచ్చు లేదంటే ప్రతిపక్ష కూటమి సంకీర్ణ అభ్యర్థికి ఈసారి ఎన్నికల్లో పట్టం కట్టే సూచనలే ఎక్కువ ఉన్నాయి. దీనితో సోలీహ్‌కి ఈఎన్నికలు భవిష్యత్ దిక్సూచిగా మారాయనడంలో సందేహంలేదు.●

# సమస్యకు చావు పరిష్కారం కాదు!



**రుద్రరాజు**

ప్రతీ ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం. అయితే ఆమరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్న చిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితుల్లో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్ననిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సృష్టిలో విచక్షణాశక్తి ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సులేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండుప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యలకు పాల్పడటం లేదు. ఒకష్టం ఒనష్టం, ఓఆవేదన, ఓఆవేశం, ఆక్రోశం, అనిశ్చితి, అభద్రత, ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సుకలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవన యానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్లతరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండుప్రాణాన్ని ఎలా తీసుకోవాలనిపిస్తుంది. చావడానికి ఎంత ధైర్యం కాదుకాదు ఎంత బలహీనత, మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడైపోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం నుండే ప్రేమలు అప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భార్య కాపురానికి రావడంలేదని, భర్త వేధిస్తున్నాడని, తల్లిదండ్రులు మందలించారని, ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు. క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేటప్పుడు కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరు వ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరినొకరికి తోడుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబాల నిష్పత్తి వలన ఆ వ్యవస్థ కనుమరుగైంది. క్రమంగా సమస్యలు అధికమవుతున్నాయి. ధైర్యం చెప్పేవారు కరువవడంతో సున్నిత మనస్థత్వం కలిగినవారు చిన్న ఒత్తిడులకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భార్య కాపురానికి రావడం లేదని, భర్త వేధిస్తున్నాడని, వరకట్న వేధింపులు పెరిగాయని, గృహహింస, నయంకాని జబ్బులు, అవాంఛిత గర్భం, కుటుంబ యజమాని చనిపోవడం, సంతానం ప్రేమ వివాహం చేసుకోవడం, అనువంశిక జన్యులోపాలు కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం ఇలా కుటుంబ నేపథ్యంలో జరిగే సంఘటనలు ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నాయి. ఇక ప్రేమించిన వ్యక్తి నిరాకరించాడని, ప్రేమించి మోసం చేశాడని, ప్రేమ వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించలేదని ఆత్మహత్యలు చేసుకునే యువత ఎంతో మంది. తనకు ఎంతో ప్రేమను పంచిజన్మనిచ్చిన తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధువులు ఎందరో ఉన్నారు. వారందర్నీ శోకంలో ముంచి ఆత్మహత్యలకు పాల్పడి సాధించేదేముంది. ఇది గ్రహించక ఎందరో బలవంతాన ప్రాణాలు తీసుకుంటున్నారు. కాలక్షేపం కోసం సరదా కోసం ఆడే ఆటలు కూడా ప్రాణాలు తీసేస్తున్నాయి. బ్లూవేల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఒంటరిగా ఉండే యువత వాటి మాయలోపడి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్షలలో ఫెయిల్‌అయ్యామని, మంచి మార్కులు రాలేదని, మంచి ర్యాంక్ రాలేదని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయామని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్న వారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లిదండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లలతో



పోల్చి పిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువ జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98 శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 శాతం మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు లేకపోలేదు. ఈ స్థితికి ఖచ్చితంగా తల్లిదండ్రులదే బాధ్యత అని చెప్పవచ్చు. నేటి విద్యావిధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మార్కులు, ర్యాంకులే పరమావధిగా కొనసాగుతున్న విద్యావ్యవస్థలో నైతిక విద్యకు కానీ మనోవికాసానికి చెందిన అంశాలపై బోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు లేదు. తల్లిదండ్రులు కూడా కోరుకోవడం లేదు. ఇటువంటి వాతావరణంలో పిల్లల్లో సున్నిత మనస్కులు ఎక్కువగా తయారు కావడం కూడా ఒక కారణం. మాదకద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. అభిమాన నటులు, నాయకులు మరణించినా లేదా ఓటమిపాలైనా తట్టుకోలేని మితిమీరిన అభిమానగణం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైతుఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణకోసం తీసుకున్న రుణాలు పెరిగి రుణగ్రస్తతకు గురైనప్పుడు, అవి తీర్చలేం అనే భీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేకమంది. వరుసగా పంటనష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘాతానికి పాల్పడుతున్నాడు. కుటుంబం మొత్తాన్ని అనాథలు చేస్తున్నారు. మనదేశ ప్రజానీకంలో 48.9 శాతం ప్రజలు పూర్తిగా వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయం వెనుకబడి రైతాంగం ఆత్మహత్యలుయేటేటా ఎక్స్‌ప్రెస్‌వేగంతో దూసుకుపోతున్న చేదువాస్తవాన్ని మనంకళ్లారా చూస్తున్నాం. కోవిడ్ మహమ్మారి మానవాళిపై తీవ్ర మానసిక ఆర్థిక, సామాజిక ప్రభావాలను చూపిస్తూ ఉంది. దీనివలన ఆత్మహత్యకుకారణాలు ఈమధ్య ప్రపంచవ్యాప్తంగా పెరిగాయి. స్నేహితులతో, సన్నిహితులతో సమస్యలు, అనుకున్న ఉద్యోగం రాకపోవడం, తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం రాకపోవడం, ఉద్యోగాన్ని, గౌరవాన్ని, సామాజిక హోదాను కోల్పోవడం, నిరాశ, నిద్రలేమి, ఒంటరితనం, మతిస్థిమితం కోల్పోవడం వ్యాపారంలో నష్టపోయామని, తనను దూషించారని, ఇతరులకు వచ్చిన పదోన్నతి తనకు రాలేదని, చేయని తప్పునకు తనపై నేరం మోపారని ఇలా చిన్న చిన్న కారణాలతోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు అనేకం. ఆత్మహత్యకు పాల్పడుతున్నవారిలో ఎక్కువ శాతం మంది అక్షరాస్యులు, విద్యాధికులు. అయినా ఎందుకు అలా చేస్తున్నారంటే మానసిక దౌర్భల్యమే కారణం. విరక్తి, అనాసక్తి జీవితాన్ని చాలించేలా చేస్తున్నాయి. ప్రపంచం అంతటా రోజుకు మూడువేల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అంటే ప్రతి 40 సెకండ్లకు ఒకరి ప్రాణాలు పోతున్నాయన్నమాట. ఇలా బలవన్మరణాలకు పాల్పడుతున్నవారిలో ఎక్కువ మంది యువతీయువకులే. అదీ 15-29 ఏళ్ల మధ్యవారే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నారు. 1996 నుంచి 2006 మధ్య ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యల రేటు 60 నుంచి 90శాతం పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) తాజా నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతి వంద మరణాలలో ఒకటి ఆత్మహత్యలవల్ల సంభవిస్తోంది. ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆత్మహత్యల విషయంలో మనదేశం 22వ ర్యాంకులోఉందని గణాంకాలు చెబుతున్నాయి. యేటా లక్షా 35వేల మంది ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారత దేశంలోగంటకు 14ఆత్మహత్యలు జరుగుతున్నట్లు నేషనల్ క్రైమ్స్ రికార్డ్సు బ్యూరో వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం, ఆత్మహత్య కేసులు మహిళల్లోకంటే పురుషుల్లో రెండురెట్లు ఎక్కువ. మహిళల్లో ఈసంఖ్య లక్షకు 5.4 శాతంకాగా అదే సమయంలో ఇదిపురుషులలో 12.6శాతంగా ఉంది. అన్ని దేశాలు, ప్రాంతాలు, మతాలు సంస్కృతులు, జాతులు సమాజాలు, సామూహికంగా ఎలుగెత్తి ఆత్మహత్యలు కూడదంటున్నాయి. ఆ దిశలో ఐక్య రాజ్యసమితి సైతం చొరవచూపింది. అది సెప్టెంబరు 10వ తేదీని ఆత్మహ్యాల నిరోధక దినోత్సవంగా ప్రకటించింది. సమితి అధ్యయనంలో యుద్ధం, హత్యలు, నేరాలు, దాడులు వంటి వాటికన్నా ఆత్మహత్యల వల్లే ఎక్కువ మంది చనిపోతున్నారన్నది ఆందోళన కలిగిస్తున్న విషయం. ప్రతీసమస్యకి కచ్చితంగా పరిష్కారం ఉంటుంది. పరిష్కారం లేకుండా ఏ సమస్యఉండదు అనిగమనించాలి. ధైర్యాన్నికోల్పోకుండా ప్రతీఅడుగుని ఒక సవాల్‌గా తీసుకోవాలి. చావు దేనికీ సమాధానంకాదు. కష్టాలను, సమస్యలనుమిత్రులతోనో, కుటుంబ సభ్యులతోనో పంచుకుంటే తప్పకపరిష్కారం దొరుకుతుంది. బతికి సాధించాలితప్ప చావు ఎప్పటికీ పరిష్కారం కాదు కానేరదు. ఒకటే జీవితం మనకి. కనుక ధైర్యంగా సాగుదాం.●



అమెరికా అధ్యక్షుడు బైడెన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌పోసా తదితరులతో ప్రధాని మోడీ



ఇటలీ ప్రధాని జార్జియా మెలోనితో..



రష్యా విదేశాంగమంత్రి సెర్జీలావ్రోవ్..



బంగ్లా ప్రధాని షేక్ హసీనా బేగంతో..



ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడోతో..


# ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకాభిప్రాయంతో ఆమోదం

## జి-20 సదస్సులో కీలకపరిణామం

## సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకు కృషి చేస్తామని సభ్యదేశాలు హామీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** సంపన్నదేశాల కూటమి జి20లో ఆఫ్రికా యూనియన్ దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించిన ఘనత సాధించిన భారత్ మరో అడుగు ముందుకేసింది. న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయంతో ఆమోదించ చేసుకోగలిగింది. ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం లేకుండానే సదస్సు ముగుస్తుందని భావించిన తరుణంలో న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం వచ్చిందని ప్రధాని మోడీ స్వయంగా జి20 సదస్సులో ప్రకటించారు. భారతమండపంలో జరిగిన తొలిరోజు సదస్సులో కీలకపరిణామాలు ఆఫ్రికా కూటమి దేశాలకు జి20లో భాగస్వామ్యం, న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు సంపూర్ణ ఏకాభిప్రాయం సాధించడం జరిగింది. భారత విదేశాంగశాఖ ఇందుకు సంబంధించి 37 పేజీల డిక్లరేషన్‌పత్రాన్ని విడుదల చేసింది. ఆరోగ్యసంరక్షణ నుంచి ఆర్థిక అంశాలవరకూ మొత్తం ఈ పత్రంలో పొందుపరిచారు. జి20 సభ్యదేశాలమధ్య అతిపెద్ద కీలక అంశంగా రష్యా ఉక్రెయిన్ యుద్ధం సమస్య వచ్చిపడింది. కొన్ని దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తాయని అందరూ భావించారు. అయితే నేటియుగం యుద్ధాలయుగం కాదన్న ఏకవాక్యంతో సభ్యదేశాలన్నీ ఆమోదం తెలిపాయి. ఐక్యరాజ్యసమితి పొందుపరిచిన నిబంధనల అధ్యాయాలను అన్ని దేశాలు సంపూర్ణంగా పాటించాల్సిందేనని తీర్మానించారు. యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆహారభద్రత కొరవడుతుందని, ఇంధన భద్రత, సరఫరాచెయిన్స్, స్థూల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటాయని, ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతుందని, వృద్ధికి ఆటంకం కలుగుతుందని సభ్యదేశాలు పేర్కొన్నాయి. న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో సభ్యదేశాలన్నీ కూడా సమిష్టిగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధనకు 2030 అజెండాను అంకితభావంతో అమలుచేస్తామని ఇందుకు కట్టుబడి ఉన్నట్లు మొత్తం ప్రతినిధులందరూ పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధంపై ఏకాభిప్రాయంతో ఉన్న జి20 కూటమి సదస్సు సమితి సుస్థిర లక్ష్యాల సాధనపైనా ఏకాభిప్రాయం ప్రకటించాయి. ఇక ఆర్థికరంగపరంగా ఈ డిక్లరేషన్‌లో ఎంఎస్‌ఎంఇలు ఎదుర్కొంటున్న నష్టాలను ప్రస్తావించింది. అంతర్జాతీయ వాణిజ్యరంగంలోకి ఎంఎస్‌ఎంఇలను సమీకృతంచేయడం ద్వారా వాటికి ఆర్థికపరిపుష్టి చేకూర్చవచ్చన్న జైపూర్ జి20 సదస్సు పిలుపును స్వాగతించారు. అలాగే అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకులను మరింతగా అభివృద్ధిచేసే పటిష్ఠపరిచేందుకు నిర్ణయించారు. భారత్ అధ్యక్షతన జరిగిన జి20 సదస్సులో అంతర్జాతీయ ద్రవ్య కుల పటిష్ఠత కీలక అజెండా అంశంగా నిలిచింది. ఇక అల్పాదాయ, మధ్య ఆదాయవర్గాలున్న దేశాలకు రుణపరపతిని మరింతగా చేరువచేసే అంశంపైనా చర్చకు వచ్చింది. ఇక క్రమ పద్ధతిలో సమగ్ర వ్యవస్థతో ఈ దేశాలను సైతం ఆదుకోవాల్స ఉందని నిర్ణయించాయి. ఇక లింగవివక్షపరంగా జి20 సదస్సులో వివక్ష నిర్మూలనకు అత్యంత కీలకప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2030యుఎన్ లక్ష్యాలసాధనకు అన్ని వయసుల మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించడం ఒక కీలక అంశమని అన్ని దేశాలు అభిప్రాయపడ్డాయి. అన్నిరూపాల్లో పొంచి ఉన్న ఉగ్రముప్పును జి20 దేశాధినేతలు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని పట్టుబట్టారు. ఫ్రాన్స్ ఆర్థిక కార్యాచరణ టాస్క్‌ఫోర్స్, ఎఫ్ఎటిఎఫ్ తరహాలో ప్రతి దేశంలోనూ ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మొత్తం డిక్లరేషన్‌లో ఉన్న 83 పేరాగ్రాఫ్‌లను ఏకగ్రీవంగా ఆమోదించారు. జి20 భారత్ అధ్యక్షతన జరుగుతున్న సదస్సుల్లో ఒకే థీమ్‌తో నడిచింది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకేభవిష్యత్తు నినాదంతో ఈ సదస్సును నిర్వహించామని ప్రధానిమోడీ తెలిపారు. జి20 కూటమి ఆవిర్భవించిన 199 తర్వాత మొట్టమొదటిసారిగా ఆఫ్రికా దేశాలకూటమి జి20లో శాశ్వత సభ్యత్వం సాధించింది. ఢిల్లీ డిక్లరేషన్‌పై జి20 దేశాల షెర్పాల సమావేశం రెండురోజుల పాటు సుదీర్ఘంగా సాగింది. ఉక్రెయిన్, వాతావరణ మార్పుల అంశాలపై ఏకాభిప్రాయం ఎలా ఉన్నా కొన్ని అంశాల్లో అంగీకారానికి వచ్చాయి. భారత్‌ప్రతినిధి అమితాబ్‌కాంత్ ఇదే సమాచారం వెల్లడించారు. ఢిల్లీడిక్లరేషన్‌కు కృషిచేసిన మంత్రులు, షెర్పాలు, అధికారులను ప్రధానిమోడీ అభినందనలతో ముంచెత్తారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రపైనా అన్నిదేశాల్లో ఏకాభిప్రాయానికి రాలేదని తేలింది. చివరకు రష్యా పేరు ఎత్తకుండా ఇది యుద్ధాల యుగం కాదని, యుద్ధంవల్ల ఎదురయ్యే చెడుప్రభావాలను సమిష్టిగా ఎదుర్కోవాలన్న తీర్మానంతో మొత్తం ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం పొందింది.

# జి20 సదస్సుకు ఐ ప్యాచ్ ధరించి వచ్చిన ఒలాఫ్ షోల్స్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు9:** ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భారత్ మండపంలో జి20 శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. ప్రపంచ దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సుకు హాజరైన జర్మనీ ఛాన్స్‌లర్ ఒలాఫ్ షోల్స్‌కు ప్రధాని మోడీ సాదరంగా ఆహ్వానం పలికారు. అయితే ఒలాఫ్ మాత్రం కుడి కంటికి ప్యాచ్ ధరించి వచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే, ఒలాఫ్ షోల్స్ నిత్యం వ్యాయామం చేస్తారు. గతవారం జాగింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయన కంటికి చిన్నగాయం తగిలింది. దీంతో కుడి కన్ను ఎర్రగా మారింది. దీని కారణంగా ఆయన కొన్ని రోజులపాటు కంటి ఐ ప్యాచ్ ను ధరించాల్సి ఉంటుందని షోల్స్ ప్రతినిధి స్టెఫెన్ హెబ్‌స్ట్రేట్ మీడియాకు తెలిపారు. తన కంటికి గాయమైనట్లు ఒలాఫ్ గతంలో ట్విటర్ వేదికగా తెలియజేశారు. అంతేకాదు కుడా ఐ ప్యాచ్ ధరించి ఉన్న ఫొటోలను కూడా పోస్ట్ చేశారు. ఈ ఫొటోలో ఆయన కంటి చుట్టూ గాయం లైనట్లు తెలుస్తోంది. కొందరు ఆయన గాయం పట్ల ఫన్నీ మీమ్స్ చేశారు. గాయం నయం కావాలని మీరు కోరుకుంటున్నందుకు ధన్యవాదాలు. నిజానికి గాయం కంటే ఐ ప్యాచ్ దారుణంగా కనిపిస్తోంది. మీమ్స్‌ను చూసి సంతోషిస్తున్నాను అని ఒలాఫ్ సాను కూలంగా స్పందించారు.

# అణు బెదిరింపులు ఆమోదయోగ్యం కాదు

## ఉక్రెయిన్ యుద్ధంపై న్యూఢిల్లీ డిక్లరేషన్


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్‌లో జరుగుతున్న జి20 సదస్సులో తీర్మానం రూపొందించడంలో ప్రధాన అడ్డంకిగా నిలిచిన అంశం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం. తాజాగా భారత్ దౌత్య బృందం ఈ అడ్డంకిని అధిగమించి డిక్లరేషన్‌కు మార్గం సుగమం చేసింది. అన్ని దేశాలు ఆమోదించే అంశాలను ప్రస్తావిస్తూ డిక్లరేషన్‌ను ఓకే చేయించారు. దాదాపు 37 పేజీలతో ఈ రూపొందించిన తీర్మానంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని నాలుగు సార్లు ప్రస్తావించారు. ముఖ్యంగా అణు బెదిరింపులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కావన్న అంశంపై అన్ని పక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఐక్యరాజ్యసమితి ఛార్టర్‌కు అనుగుణంగా ఏదైనా ప్రాదేశిక సమగ్ర, సార్వభౌమత్వానికి, రాజకీయ స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రాదేశిక దురాక్రమణలకు దూరంగా ఉండాలని పేర్కొంది. అణ్వాయుధాలను చూపి బెదిరించడాన్ని ఏ మాత్రం ఆమోదించమని వెల్లడించింది. ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా ప్రజలపై అదనంగా వచ్చి పడిన ఆహార, ఇంధన సంక్షోభాలు, పంపిణీ వ్యవస్థల చిన్నాభిన్నం, ఆర్థిక అస్థిరత, ద్రవ్యోల్బణం వంటివి ఆయా దేశాల పాలనను కష్టతరం చేస్తున్నాయని తీర్మానం అభిప్రాయపడింది. రష్యన్ ఫెడరేషన్, ఉక్రెయిన్ నుంచి ధాన్యం, ఆహారపదార్థాలు, ఎరువులు, ఇతర ముడి పదార్థాలను ఎటువంటి అడ్డకుంలు లేకుండా సరఫరా చేయాలని పిలుపునిచ్చింది. అభివృద్ధిచెందుతున్న దేశాలు, ఆఫ్రికాలోని పేద దేశాల అవసరాలు తీర్చుకోవడానికి ఇది అవసరమని తెలిపింది. సంక్షోభాలకు శాంతియుత పరిష్కారాలు, దానికి తగిన యత్నాలు, దౌత్యం, చర్చలు చాలా ముఖ్యమైనవని ఈ డిక్లరేషన్ అభిప్రాయపడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యుద్ధం కారణంగా పడుతున్న దుష్పరిణామాలను పరిష్కరించేందుకు సమష్టిగా కృషి చేస్తామని వెల్లడించింది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు ఉపయోగపడే అన్ని సంబంధిత నిర్మాణాత్మక చర్యలను స్వాగతిస్తామని వెల్లడించింది.

# జాఫ్రానీ గుచ్చీ పులావ్, కుర్‌కురీ బెండీ

## విదేశీ అగ్రనేతలు దేశీయ రుచులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు9:** జి20 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకాలను రుచి చూపించనున్నారు. ఈ మేరకు భారత్ మండపం వద్ద వంటకాలను సిద్ధం చేశారు. ఈ రెండు రోజులపాటు ఈ వివిపి సదస్సుకు ఐటిసి హోటల్స్ ఆహారాన్ని అందిస్తున్నాయి. వివిధ దేశాల అగ్రనాయకులు బ్రేక్ ఫాస్ట్ మాత్రం వారికి కేటాయించిన విడిది హోటల్స్ అందిస్తాయని ప్రభుత్వ వర్గాలు ఓ ఆంగ్లపత్రికకు వెల్లడించాయి. లంచ్, స్నాక్స్, డిన్నర్, పానీయాలను మాత్రం భారత్ మండపంలో స్వీకరిస్తారు. అందుకోసమే ఐటిసి హోటల్స్ తమ పాకశాస్త్ర నిపుణులు మొత్తాన్ని అక్కడికే చేర్చింది. వసుధైక కుటుంబం థీమ్‌లో మెనూ సిద్ధం చేయడం కోసం వీరిని వినియోగిస్తోంది. భారత్‌లోని మసాలా, సుగంధ ద్రవ్యాల విశిష్టతను విదేశీ అతిథులకు తెలియజేసేలా మెనూను సిద్ధంచేశారు. తందూరీ ఆలూ, కుర్‌కురీ బెండీ, జాఫ్రానీ గుచ్చీ పులావ్, పన్నీర్ తిల్వాల వంటి శనివారం లంచ్‌లో అందిస్తున్నారు. డిన్నర్‌లో పెరుగు, చిరుధాన్యాలు, చట్నీతో కూడిన చాట్ ఏర్పాటు చేశారు. ఇక మెయిన్ కోర్స్‌లో పనసపండుతో చేసిన గెలెట్టె, గ్లేజ్డ్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్‌రైస్, వివిధ రకాల బ్రెడ్‌లతో పాటు ముంబయి పావ్ కూడా అందిస్తారు. ఇక అతిథులు ఎక్కువగా ఇష్టపడే డెజర్ట్‌లో యాలకులు, ఊదలతో చేసిన మధురిమ అనే పుడ్డింగ్, ఫిగ్ పీచ్ కంపోట్, ఆంబేమొహార్ క్రిస్పీస్, పాలు, గోధుమలతో చేసిన నట్స్ ఉంటాయి.

పానీయాల్లో కశ్మీరీ ఖావా, ఫిల్టర్ కాఫీ, డార్జిలింగ్ టీ, పాన్‌ఫ్లేవర్డ్ చాక్లెట్ ఏర్పాటు చేశారు.





చంద్రయాన్-2 ఆర్బిటర్ తీసిన చంద్రయాన్-3 ఫొటో

# జాబిల్లి ఫొటో మరొకటి వచ్చేసింది

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత ఎప్పటికప్పుడు జాబిల్లి మీద పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ను శాస్త్రవేత్తలు స్లీపింగ్ మోడ్‌లోకి పంపించిన తర్వాత కూడా అక్కడ పరిశోధనలు ఆగలేదు. నాలుగేళ్ల క్రితం చంద్రునిపై ప్రయోగించిన చంద్రయాన్-2 ఉపగ్రహం సాఫ్ట్ ల్యాండింగ్ కాలేదు గాని అందులోని ఆర్బిటర్ ఇంకా పనిచేస్తూనే ఉంది. ప్రస్తుతం చంద్రయాన్-2 ఆర్బిటర్‌లోని డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చ్యూర్ రాడార్ (డిఎఫ్ఎస్ఎఆర్) తీసిన చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ ఫొటోను ఇస్రో శనివారం విడుదల చేసింది. ఈ నెల 6న ఈ ఫొటో తీసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన ప్రదేశంలో నక్షత్ర మండలం మాదిరి మెరుపులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ ప్రదేశాన్ని శివశక్తిగా నామకరణం చేసిన తర్వాత వరుసగా అందుతున్న ఫొటోలలో ఇది ఒకటి. ఇదిలావుంటే ఈ నెల 22న చంద్రుడిపై సూర్యుని వెలుగు రేఖలు ప్రసరిస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు మళ్లీ పనిచేస్తాయా, లేదా అన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.

# ప్రపంచంలోనే ఖరీదైన నాణెం..



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కాయిన్‌ను బ్రిటన్‌లో ఆవిష్కరించారు. దివంగత క్వీన్ ఎలిజబెత్-12 గౌరవార్థం ఈ నాణేన్ని రూపొందించారు. ఇది అన్ని కాలాలలో అత్యంత విలువైనదని భావిస్తున్నారు. దాదాపు 4కిలోల బంగారం, 6400కంటే ఎక్కువ వజ్రాలతో తయారు చేసిన ఈ నాణెం విలువ సుమారు 23 మిలియన్ డాలర్లు అంటే రూ.192కోట్లు అని ఒక నివేదిక వెల్లడించింది. లగ్జరీ లైఫ్ స్టైల్ బ్రాండ్ ఈస్ట్ ఇండియా కంపెనీ తయారు చేసిన ఈ నాణేన్ని క్వీన్ ఎలిజబెత్-2 మొదటి వర్ధంతి సందర్భంగా విడుదల చేశారు. కామన్వెల్త్ దేశాల్లోని హస్తకళాకారులు 16 నెలల పాటు శ్రమించి దీన్ని తయారు చేశారు. దీన్ని మరింత ఘనంగా రూపొందించాలనుకున్నా, వజ్రాల కొరత కారణంగా సాధ్యం కాలేదు. ఆ నివేదిక ప్రకారం, 9.6 అంగుళాల కంటే ఎక్కువ వ్యాసం కలిగిన ఈ నాణెం బాస్కెట్‌బాల్ పరిమాణంలో ఉంది. దీనిపై ప్రఖ్యాత పోర్ట్రెయిట్ కళాకారులు మేరీ గిల్లిక్, ఆర్నాల్డ్ మచిన్, రాఫెల్ మక్లౌఫ్, ఇయాన్ ర్యాంక్-బ్రాడ్లీలు దివంగత చక్రవర్తి చిత్రాలను తీర్చిదిద్దారు. దీని మధ్య భాగంలో అమర్చిన నాణెం 2 పౌండ్లపైగా బరువుంటుంది. చుట్టూ ఉన్న చిన్న నాణేలు ఒక్కొక్కటి ఒక ఔన్స్ బరువు కలిగి ఉంటాయి. నాణెం అంచుల్లో క్వీన్ సూక్తులను ముద్రించారు. 2021 జూన్‌లో సోథెబైస్ న్యూయార్క్‌లో 18.9 మిలియన్ డాలర్లు పలికిన అరుదైన 1933యూఎస్ 'డబుల్ ఈగిల్' నాణెమే ఇప్పటి వరకు వేలంలో విక్రయించిన అత్యంత ఖరీదైనది. ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డులో నమోదైంది.

# జి20 అతిథుల ముందు వాస్తవాలు దాచిపెడుతున్నారు: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్ అధ్యక్షతన జి20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ప్రపంచ నేతలు సమావేశమయ్యారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సు కోసం దేశ రాజధానిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా ఢిల్లీలోని మురికివాడలను కూల్చివేసి, అక్కడి ప్రజలను తరలించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ కేంద్రంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచనేతల ముందు వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. జి20 సదస్సు కోసం కొన్ని రోజులుగా ఢిల్లీలో విస్తృత ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే కోతులు, ఇతర జంతువులు వేదిక ప్రాంగణం వద్దకు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇక, సుందరీకరణ కోసం మురికవాడల్లోని ప్రజలను తొలగించి, అవి కనబడకుండా గ్రీన్ షీట్లతో కవర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన కొన్ని దృశ్యాలు కాంగ్రెస్ సోషల్‌మీడియాలో పోస్ట్‌చేయడంతో ఇవి కాస్త వైరల్ అయ్యాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ మన పేద ప్రజలను, జంతువులను కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతోంది. జి20 సదస్సు కోసం మనదేశానికి విచ్చేసిన అతిథుల నుంచి వాస్తవాలను దాచిపెట్టాల్సిన అవసరంలేదు అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా జి20 సదస్సుకు విచ్చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ భారత ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. అయితే వీరిద్దరి మధ్య జరిగిన భేటీలో ఢిల్లీలో మురికివాడల తొలగింపు అంశం చర్చకు వచ్చిందా? అని అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం ప్రతినిధి ఓ విలేకరి అడిగారు. ఇందుకు ఆ ప్రతినిధి బదులిస్తూ అమెరికా, భారత్ తోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడమే మా ద్వైపాక్షిక సంబంధాల ముఖ్యఉద్దేశం. దీని గురించే ఇరు దేశాధినేతలు చర్చించుకున్నారు అని తెలిపారు.

# జి20 సదస్సు, మోడీ నేమ్‌ప్లేట్‌పైనా 'భారత్'






**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** జి20 విందుకోసం రాష్ట్రపతి పంపిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడం రాజకీయ వివాదానికి తెరలేపిన విషయం తెలిసిందే. దీనిపై విపక్షాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నా కేంద్ర మాత్రం దేశం పేరును భారత్‌గానే వ్యవహరించడాన్ని కొనసాగిస్తోంది. తాజాగా జి20 శిఖరాగ్ర సదస్సులోనూ భారత్ పేరునే వినియోగించింది. భారత్ అధ్యక్షతన రెండు రోజుల జి20 దేశాధినేత శిఖరాగ్ర సదస్సు శనివారం ప్రారంభమైంది. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన భారత్ మండపంలో ప్రపంచ నేతలు చర్చలు చేపట్టారు. ఈ సదస్సును ప్రధాని మోడీ ప్రారంభిస్తూ ప్రపంచ నేతలనుద్దేశించి ప్రసంగించారు. అయితే ఈ సమావేశంలో మోడీ కూర్చున్న స్థానం వద్ద నేమ్‌ప్లేట్‌పై మనదేశం పేరును ఇండియాకు బదులు భారత్ అని పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతేకాదు, సదస్సును ప్రారంభిస్తూ ప్రధాని మోడీ కూడా భారత్ మీకు స్వాగతం పలుకుతోంది అని వ్యాఖ్యానించారు. అంతకు ముందు ప్రపంచ నేతల కోసం ముద్రించిన జి20 ప్రత్యేక బుక్‌లెట్‌లోనూ భారత్ అని పేర్కొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్ అంశంపై రాజకీయ వివాదం కొనసాగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరును ఆంగ్లంలోనూ భారత్‌గా స్థిరీకరించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఊహాగానాలు మొదలయ్యాయి. త్వరలో జరగబోయే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో దీనిపై తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే దీనిపై కేంద్రం ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# మొరాకోలో తీవ్ర భూకంపం..802 మంది మృతి



**రబాత్, సెప్టెంబరు 9:** ఆఫ్రికా దేశమైన మొరాకో ప్రకృతి విపత్తుతో వణికిపోయింది. తీవ్ర భూకంపం సంభవించింది. దాంతో 802మంది దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం రాత్రి 11:11 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకోగా, భూకంపం లేఃనిపై తీవ్రత 6.8గా నమోదైంది. ఈ విపత్తులో మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొరాకో ప్రభుత్వం ప్రాథమికంగా వెల్లడించిన నివేదిక ప్రకారం, ఈ భూకంపం ధాటికి 632 మంది మృతి చెందారు. అలాగే గాయపడిన వారి సంఖ్య 329కి చేరింది. ఇందులో దాదాపు మరో 50 మందికిపైగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అల్ హౌజ్, మర్రాకేశ్, క్వార్జాజేట్, అజిలాల్ సహా పలు ప్రాంతాల్లో ఈ మరణాలు సంభవించాయి. మరో 153 మందికిపైగా గాయపడ్డారని ప్రభుత్వం వెల్లడించింది. 'అకస్మాత్తుగా భూమి కంపించడంతో భవనాలు కదిలిపోవడం కనిపించింది. దాంతో ప్రజలు కేకలు వేసుకుంటూ మయటకు పరుగులు తీశారు. అప్పుడే సరిగ్గా విద్యుత్తు నిలిచిపోయింది. పది నిమిషాల పాటు అంధకారంలో మేం ఉండిపోయాం. ఏ నెట్‌వర్క్ పనిచేయలేదు' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు మీడియాకు వెల్లడించారు. గాయపడిన వారితో సమీప ఆసుపత్రులు నిండిపోయాయి. శతాబ్దకాలంలో ఉత్తరాఫ్రికా ఈ స్థాయి భూకం పాన్ని చవిచూడలేదని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) వెల్లడించింది. మర్రాకేశ్‌కు నైరుతి దిశగా 71 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఈ విపత్తు సృష్టించిన విధ్వంసం దృశ్యాలు ఆన్‌లైన్‌లో వెలుగులోకి వచ్చాయి. మొరాకోలో భూకంపంపై ప్రధాని మోడీ స్పందించారు. ఈ భూకంపం వల్ల వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మొరాకో ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

# ప్రజాస్వామ్య దేశాల్లో ఎప్పుడూ ఇలా జరగలేదు: చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జి-20 సదస్సును పురస్కరించుకుని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను ఆహ్వానించకపో వడం పై పార్టీశ్రేణులు భగ్గుమంటున్నాయి.ఈఅంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరంఅసంతృప్తి వ్యక్తంచేశారు.శనివారం ఆయన ట్విట్టర్ వేదికగా మోడీ ప్రభుత్వంతీరునువిమర్శించారు.విందుకు ప్రతిపక్షనేతను ఆహ్వా నించక పోవడాన్ని ఆయన తప్పుబట్టారు. 'ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జి-20సదస్సులో ఏర్పాటుచేసిన విం దుకు గుర్తింపుఉన్న ప్రతిపక్ష నాయకుడిని ఆహ్వానిం చకపోవడం బాధాకరం.ప్రజాస్వామ్యదేశాల్లో ఎక్కడా కూడా ఇలా జరిగి ఉండకపోవచ్చు. ఇలాంటి చర్య ప్రజాస్వామ్యంలేని దేశాల్లో మాత్రమే జరుగుతుంది.మన దేశంలో ప్రతిపక్షం ఉనికినికోల్పోయేదశకుచేరుకోలేదనే నేను భావిస్తున్నాను' అని ట్వీట్ చేశారు.

# కోణార్క్ చక్రం ముందు దేశాధినేతలకు మోడీ స్వాగతం!

## ఎందుకంత ప్రాధాన్యత?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** చరిత్రకారులు తెలిపిన వివరాల ప్రకారం కోణార్క్ చక్రం13వ శతాబ్దంలో నిర్మితమయింది. దీనిని రాజు నరసింహదేవ్ 1 పాలనలో నిర్మించారు. కోణార్క్ సూర్యదేవాలయం ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉంది.ఈ సూర్యచక్రంలో 24 కమ్మీలు ఉంటాయి. ఈ చక్రమం భారతదేశ జాతీయ జెండాలో కూడా కనిపిస్తుంది. ఈ చక్రం భారతదేశ పురాతన విజ్ఞానం,అధునాతన నాగరికత, నిర్మాణ నైపుణ్యానికి చిహ్నంగా నిలుస్తుంది. కోణార్క్ చక్రం పురోగతిని, నిరంతర మార్పును సూచిస్తుందని చెబుతారు. భారత రూపాయి నోట్లపై కూడా ఈ కోణార్క్ చక్రాన్ని మనం చూడవచ్చు. ఒకప్పుడు 20 రూపాయల నోటుపై ఇది కనిపించింది. అలాగే ఆ పై10రూపాయల నోటుపై కూడా దీనిని ముద్రించారు. కోణార్క్ ఆలయంలోని ఈ చక్రాన్ని ఆధారంగా చేసుకుని సమయాన్ని లెక్కిస్తారని చెబుతారు. చక్రం పరిమాణం 9 అడుగుల 9అంగుళాలు ఉంటుంది. 12జతల చక్రాలు సంవత్సరంలోని 12 నెలలను సూచిస్తాయనిఅంటారు. ఆలయంలోని 24 చక్రాలు రోజులోని 24 గంటలను సూచిస్తాయని చెబుతారు. కాగాఈ యేడాది వన్ ఎర్త్ థీమ్‌తో జి20 సమ్మిట్ మొదటి సెషన్ ప్రారంభమైంది. జి20 శిఖరాగ్ర సమావేశం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న కీలక సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో జరుగుతుంది.

# ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం, సభ్యదేశాలదే తుది నిర్ణయం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రపంచంలో సిసలైన దేశం అంటూ ఏదైనా ఉందంటే అది భారతదేశమేనని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇండియాను విశ్వదేశంగా అభివర్ణించారు. జి20 సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ చేరుకున్నారు. అంతర్జాతీయంగా బహుళపక్ష వ్యవస్థలో భారత అత్యంత ముఖ్యమైన భాగస్వామి. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇచ్చే ప్రక్రియలో నా పాత్ర ఏమీ లేదు. సభ్యదేశాలదే తుదినిర్ణయం అని గుటెరస్ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో, బహుపాక్షిక వ్యవస్థలో సంస్కరణలు తప్పనిసరి. అంతర్జాతీయ ఆర్థిక మౌలికస్వరూపం సైతం పాతదైపోయింది. ఇందులోనూ నిర్మాణాత్మకమైన సంస్కరణలు జరగాలి. అంతర్జాతీయ వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను అవి తీర్చాలి. యుద్ధాలు, సంక్షోభాలతో కాలాన్ని వృధా చేసుకోకూడదు. ఓవైపు పేదరికం, ఆకలి, అసమానతలు పెరుగుతుంటే మరోవైపుసహానుభూతి, సంఘీభావం తెలిపే గుణం తగ్గిపోతున్నాయి. మంచికోసం అందరం కలిసికట్టుగా ముందడుగువేద్దాం అంటూ జి20 దేశాలను గుటెరస్ కోరారు. ప్రపంచం కోరుకునే గణనీయమైన మార్పుల సాధనకు భారత జి20 సారథ్యం సాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

# లోకేష్ ను పొదలాడలో అడ్డుకున్న పోలీసులు

**మామిడికుదురు. సెప్టెంబర్09 ప్రభాతవార్త.**



యువగళం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం రాత్రి రాజోలు మండలం లోని పొదలాడ శుభం గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో బసచేశారు. శనివారం ఉదయం అక్కడి నుండి తాటిపాక సెంటర్ మీదుగా మామిడికుదురు మండలంలో రావలసి ఉంది. అయితే ఉదయం 6 గం.లకు స్కిల్ డవలప్మెంట్ స్కామ్ లో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ను పోలీసులు అరెస్టు చేశారన్న వార్త విన్న వెంటనే తన తండ్రి వద్దకు వెళ్ళేందుకు బయలు దేరుతున్న సమయంలో పోలీసులు లోకేష్ ను అడ్డుకోవడంతో ఆయన అక్కడే రోడ్డు మీద కూర్చుని పోలీసుల తీరుపై నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అక్కడికి చేరు కోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు మధ్యాహ్నం12 గంటల ప్రాంతంలో లోకేష్ విజయవాడ వెళ్లడానికి బయలు దేరడంతో వాతావరణం సద్దుమణిగింది.






తూర్పుగోదావరి, కాకినాడ

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ


తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# ప్రత్యామ్నాయం..

## ముమ్మిడివరం నుండి అమలాపురం కు విద్యుత్ సరఫరా... 10 సంవత్సరాల తర్వాత మోక్షం... రూరల్ ఏఈ చొరవ...





**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త):**

విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాన్ని అధిగమించేందుకు మరో ప్రత్యామ్నాయ మార్గానికి విద్యుత్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. అందుకు విద్యుత్ శాఖ అమలాపురం రూరల్ మండల ఏఈ హరిబాబు చొరవ తీసుకున్నారు. ముమ్మిడివరం నుండి అమలాపురంకు విద్యుత్ సరఫరా వచ్చేలా ప్రత్యమ్నాయ మార్గం చూపారు. ఇప్పటివరకు అమలాపురం 132 కెవి సబ్ స్టేషన్ లో విద్యుత్ నిలుపుదలయితే కామన గురువు సబ్ స్టేషన్ తో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం కలుగుతూ వస్తుంది. మరో మార్గం లేకపోవడంతో అమలాపురం సబ్ స్టేషన్ కు విద్యుత్ వచ్చేంతవరకు వినియోగదారులు వేచి ఉండాల్సి వచ్చేది. అయితే రూరల్ ఏఈ హరిబాబు తీసుకున్న చొరవతో ఇకనుండి రెండవ ప్రత్యామ్నాయ మార్గంగా ముమ్మిడివరం నుండి అమలాపురంకు విద్యుత్ సరఫరా కానుంది. ముమ్మిడివరం 132 కెవి సబ్ స్టేషన్ నుండి నేరుగా కామనగరువు సబ్ స్టేషన్ కు కరెంట్ సరఫరా కానుంది. 10 సంవత్సరాల క్రితం ఇదే పద్దతి సాగేది. అయితే అధికారులు సరియైన మెయింటినెన్స్ చేయకపోవడంతో ముమ్మిడివరం నుండి వచ్చే కరెంటు నిలిచిపోయింది. దాంతో ఒక్క అమలాపురం 132 సబ్ స్టేషన్ పైనే మొత్తం అమలాపురం పరిసర ప్రాంతాలు ఆధారపడుతూ వస్తున్నాయి. మరల కొత్తగా వచ్చిన రూరల్ ఏఈ పాత పద్ధతిని తెరపైకి తీసుకువచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపట్టారు. 10 సంవత్సరాల తరువాత ఈ ప్రత్యమ్నాయ విద్యుత్ కు అంకురార్పణ చేశారు. రూరల్ ఏఈ తనకున్న పరిచయాలతో ముమ్మిడివరం నుండి అమలాపురం కు రెండవ ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాకు బీజం పోశారు. ఇప్పటికే ముమ్మిడివరం నుండి కరెంట్ తెచ్చేందుకు పనులు చేపట్టారు. భారీ వృక్షాలు విద్యుత్ వైర్లకు అడ్డుపడడంతో వాటిని తొలగించే ప్రయత్నాలు చేపట్టారు. భారీ జెసిబి, చెట్లు కోసే కూలీల సాయంతో విద్యుత్ వైర్లకు అడ్డు వచ్చిన చెట్లు, కొమ్మలను తొలగిస్తున్నారు. వైర్లకు అడ్డువచ్చిన చెట్లు, కొమ్మలు తొలగించాలంటే విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేయాల్సి ఉంది. ఇటు వినియోగదారులకు అటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఒక సమయాన్ని కేటాయించి ఆ చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. ఇప్పటికే కామనగరువు విద్యుత్ సబ్ స్టేషన్ నుండి అనాతవరం వరకు చెట్లు, కొమ్మలను తొలగించారు. మిగిలిన తొలగింపు కార్యక్రమం పూర్తయితే వినియోగదారులు, ప్రజలు కరెంటు కష్టాల నుండి పూర్తిగా బయటపడవచ్చు. ఎందుకంటే అమలాపురం 132 సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తే అదే సమయంలో ముమ్మిడివరం 132 కెవి సబ్ స్టేషన్ నుండి కరెంట్ సరఫరా అవుతుంది. దీనివల్ల విద్యుత్ కు అంతరాయం కలగదు. ఏదేమైనా రూరల్ ఏఈ హరిబాబు తీసుకున్న చొరవకు ప్రత్యామ్నాయ విద్యుత్ సౌకర్యం కలగనుంది.

# వాడపల్లి వెంకన్న ఆలయానికిపోటెత్తిన భక్తులు

## ఆదాయం రూ.34 లక్షలు దర్శించిన రాధా మనోహర్‌దాస్

**ఆత్రేయపురం, సెప్టెంబర్ 9( ప్రభాత వార్త )**



ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఒక్కరోజే స్వామివారికి 34 లక్షల 32 వేల 739 రూపాయలు ఆదాయం లభించినట్లు, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు ముమ్మిడివరం శాసనసభ్యులు పెన్నాడ సతీష్ ప్రముఖ భగవద్గీత ఉపన్యాసకులు ఆధ్యాత్మికవేత్త శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామివారిని దర్శించిన వారిలో ఉన్నారు. తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ మార్గాల ద్వారా వాడపల్లి గ్రామానికి చేరుకొని గౌతమి గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు,ముమ్మిడివరం శాసనసభ్యులు, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు పెన్నాడ సతీష్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే జగ్గిరెడ్డి లకు ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, అర్చకులు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామిని దర్శించి అనంతరం స్వామి వారి ఫోటో, తీర్థప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు రాధా మనోహర్ దాస్ వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి ఆలయ అభివృద్ధిపై, ఆగమ శాస్త్రానుసారం ఇక్కడ కొనసాగుతున్న ఆలయ అర్చకుల పూజలు సేవలు తిరుమల తరహాలో సాగుతుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఏడు శనివారాల భక్తులు దర్శనాలను పరిశీలించి ఎందరో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, కే శారదాంబ,వాడపల్లి వెంకట సత్య సాయి ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లకు సహాయ సహకారాలు అందజేశారు. ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాడపల్లిలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు.



# రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్ట్

## - మాజీ ఎంఎల్యే కొండబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త)**




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జగన్ రెడ్డి రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు బానాయించి సిఐడి అధికారుల చేత అరెస్టు చేయించారని విమర్శించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జగన్నాథపురం చర్చి స్క్వేర్ సెంటర్ నందు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టి సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ 16 నెలలు జైలు జీవితం గడిపిన వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతలను జైలుకు పంపి రాక్షస ఆనందం పొందుతున్నారని, రాజకీయ ప్రజాసేవ ప్రస్థానంలో 45 సంవత్సరాల అనుభవంతో ఏటువంటి అవినీతి ఆరోపణలు లేని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా అరెస్టు చేయటం జగన్ దుర్మార్గపు రాజకీయమని జైలు జీవితం గడిపిన వ్యక్తికి ఇటువంటి దుర్మార్గపు ఆలోచనలే వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లిపూడి వీరు, తాజుద్దీన్, గదులు సాయిబాబా, ఒమ్మి బాలాజీ, చిక్కాల సత్యవతి, ఆన్సర్, ఖాన్, చింతా పేర్రాజు, గుర్రాల శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు అన్యాయం అంటూ నిరసనలు..

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రత్తిపాడు ప్రధాన రహదారి పై కిలోమీటర్ పొడవునా కొనసాగిన ఈ ర్యాలీలో నియోజకవర్గ టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.స్థానిక అల్లూరి సెంటర్ లో మానవహారం గా ఏర్పడి వైస్సార్సీపీ ప్రభుత్వము నకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా సత్య ప్రభ మాట్లాడుతూ రాష్ట్రం లో జగన్ అరాచక పాలనకి నిదర్శనమే చంద్రబాబు బాబు అరెస్ట్ అన్నారు.నీతి నిజాయితీ లకు,క్రమశిక్షణ నకు మారు పేరు అయిన చంద్రబాబుని అరెస్ట్ చేయడం దారుణం అన్నారు.చంద్రబాబు తప్పు చేయలేదు,చేయరు అని రాష్ట్ర ప్రజల కే కాదు,జగన్ కి కూడా తెలుసు అన్నారు.జగన్ ఒక నియంత అని,అతను మరో ఆరు నెలలు లోనే గద్దె దిగడం ఖాయం అని అన్నారు .యువగళం పాద యాత్రకి ప్రజలలో వస్తున్న ఆదరణ. చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి జగన్ ఓర్చుకోలేక పోతున్నాడు అని సత్య ప్రభ రాజా విమర్శించారు.ఈ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు కి పట్టం కట్టడానికి, జగన్ కి పాడే కట్టడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు.ఒక వేళ చంద్రబాబు తప్పు చేసారు అనుకొంటే జగన్ ఇప్పటి వరకు వదిలేసే వారా.. ఎప్పుడో అరెస్ట్ చేయించే వాడని అన్నారు.జగన్ కి ఓటమి తప్పదు అని సొంత సర్వేలు కూడా చెబుతున్నాయి అన్నారు.అందుకే టీడీపీ ని భయపెట్టాలి, నాయకులని భయభ్రాంతులకు గురి చేయాలి అనుకొంటున్నాడు అన్నారు ...భయ పడే ప్రసక్తే లేదు. మా నాయకులు ని విడిచి పెట్టేవరకు పోరాడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము అని తెలిపారు.కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# చవితి ఉత్సవాలకు శ్రీకారం..

**అంబాజీపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త..**



గణపతి నవరాత్రి మహెూత్సవాలకు ఆయా కమిటీల ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పందిరి రాట ముహూర్తం చేశారు. స్థానిక కొర్లపాటివారిపాలెం శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలో శ్రీ బాల గణపతి మందిరం వద్ద పందిరి రాటను పాతారు.

# గౌరవ డాక్టరేట్... భారత కళా రత్న అవార్డులు అందుకున్న మట్టిలో మాణిక్యం పుల్లా చంటియ్య.....

## -ఆయన నర్సరీ రంగంలో ఒక మేలిమి !-ప్రకృతి మెచ్చిన కలిమి !

**కడియం సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):-**

నర్సరీరంగంలో అసమాన ప్రతిభావంతుడు కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీ అధినేత, కడియం నర్సరీ మ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా చంటియ్య శనివారం చెన్నైలో గౌరవ డాక్టరేట్ ,భారత కళా రత్న అవార్డులను ఏకకాలంలో అందుకున్నారు.పెద్దగా చదువుకోక పోయినా నర్సింగంలో పీహెచ్డీ కంటే పెద్దగా అనుభవం సాధించిన ఆయన డాక్టరేట్ పొందడం నర్సరీ రంగంలోనే తొలి రికార్డుగా చెప్పవచ్చు.ఆయన కృషిని మెచ్చిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డులకు ఎంపిక చేసింది. .యూనివర్సిటీ ప్రకటించిన బిజినెస్ పర్యావరణ పరిరక్షణలో భూమిక పోషించినందుకు గాను చంటియ్య ఈ అవార్డు అందుకున్నారు. నర్సరీ రంగంలో విశేకృషి చేసిన సత్యనారాయణ (చంటియ్య) చెన్నై లోని భారతీయ విద్యా భవన్ లో ఈ అవార్డును కరతాళ ధ్వనుల మధ్య స్వీకరించారు.నిజమైన నర్సరీ రైతుగా నర్సరీ యజమానిగా రైతు కూలీలతో ఒకడుగా కలిసి కష్టించిన ఆయన . పుల్లా వెంకట్రావు వీరాయమ్మ పుణ్యదంపతుల ద్వితీయ కుమారునిగా తండ్రి వెంకట్రావుకి చేదోడుగా నర్సరీ రంగంలో ప్రవేశించారు.

# చంద్రబాబు అరెస్ట్ బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది

## -బిజెపి రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం

**కొత్తపేట సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)**



శనివారం తెల్లవారుజామున మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసే విధానం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.ఈ అరెస్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు పాలూరి తెలిపారు . గతంలో ఇప్పుడున్న ముఖ్యమంత్రి అయినటువంటి జగన్మోహన్ రెడ్డి ని సిబిఐ నోటీసులు ఇచ్చి విచారణ జరిపిన తరువాత అరెస్టు చేసిందని అలా ఒక పద్ధతి ప్రకారం కాకుండా ప్రజాక్షేత్రంలో ఉన్న చంద్రబాబు నాయుడు ని అర్ధాంతరంగా ఎటువంటి ముందస్తు వివరణ లేకుండా అరెస్ట్ చేయటం , రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితమైన రాజకీయాలకు తెరతీస్తున్నారని ఆయన అన్నారు . ఇది దేనికి సాంకేతం అని ఈ చర్యను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం అన్నారు.

# ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కోర్టుల పరిధిలో 44 బెంచ్ లు నిర్వహణ:

## జిల్లా ప్రధాన జిల్లా జడ్జి గంధం సునీత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ఇన్సూరెన్స్, సివిల్ తగాదాలు, మోటారు వాహన ప్రమాదాల, రాజీ పడతగ్గ క్రిమినల్ కేసుల పరిష్కారం లో రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి చొరవ చూపేందుకు ముందుకు వచ్చిన ఇన్సూరెన్స్ కంపెనీలు, న్యాయవాదులు, ఇతర శాఖల అధికారులు, తదితరుల భాగస్వామ్యం అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జడ్జి గంధం సునీత అన్నారు.

శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి పలు కేసులు పరిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డి ఎల్ ఎస్ ఎ అధ్యక్షురాలు జడ్జి సునీత మాట్లాడుతూ, గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వారి సూచనలు మేరకు రాజీ మార్గం ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో పూర్వపు తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని నాలుగు రెవెన్యూ జిల్లాల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు, హై కోర్టు ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. మోటార్ ప్రమాదాల కారణంగా పరిహారం చెల్లింపులో ఆలస్యం నివారణ చేసే విధానం లో లోక్ అదాలత్ నిర్వహించి కక్షి దారులకు సత్వర న్యాయం కోసం నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా ఇటువంటి లోక్ అదాలత్ లు ఇరు పక్షాలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.

అన్ని రకాలైన రాజీ పడతగ్గ కేసులను జాతీయ లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా పరిహారం చెల్లించాలని అవార్డ్ ఇవ్వడం జరిగిందన్నారు . కొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు మోడల్ చెక్కు పంపిణీ చేస్తామని ముందుకు రావడం అభినందనీయం అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణం రాజీ చెయ్యడం వల్ల ఉభయులకు సత్వర న్యాయం జరుగుతుందని, ఇందు వల్ల ఇన్సూరెన్స్ కంపెనీ లకు కూడా ఎంతో మేలు జరిగే అంశం అని గంధం సునీత పేర్కొన్నారు. ప్రజల్లో, కక్షి దారుల్లో లోక్ అదాలత్ లపై మరింతగా అవగాహన పెంచి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం లో సామాజిక బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ బెంచ్ కు వొచ్చిన కేసులకు పరిష్కారం చూపి ఆమేరకు అవార్డ్ ను ప్రకటించినట్లు పేర్కొన్నారు.

ప్రతి ఏడాది 4 సార్లు జాతీయ లోక్ అదాలత్, 3 సార్లు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం ద్వారా కేసుల పరిష్కారం ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం జరిగేలా న్యాయ మూర్తులు, కోర్టులు పనిచేస్తాయని డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కే.. ప్రత్యూష కుమారి పేర్కొన్నారు.

**పరిష్కారం చూపిన కొన్ని తీర్పులు,:**

సిహెచ్ వి రెడ్డి వర్సెస్ రామ్ కంపెనీ మధ్య రూ.67 లక్షలకు, సి రామకృష్ణ వర్సెస్ యునైటెడ్ ఇన్సూరెన్స్ మధ్య రూ.13.75 లక్షలకు, బి మహేష్ వర్సెస్ యునైటెడ్ ఇన్సూరెన్స్ మధ్య రూ.12.75 లక్షలకు, వై రామకృష్ణ వర్సెస్ బజాజ్ ఇన్సూరెన్స్ మధ్య రూ.11 లక్షలకు , సి రామకృష్ణ వర్సెస్ రిలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ మధ్య రూ.13 లక్షలకు, బి. మహేష్ కుమార్ వర్సెస్ ఐ సి ఐ సి ఐ ఇన్సూరెన్స్ మధ్య 13.75 లక్షలకు, జీ. సతీష్ కుమార్ వర్సెస్ ఎపిఎస్ ఆర్టీసి మధ్య రూ.8 లక్షలకు రాజీ ద్వారా పరిష్కారం లభించింది.

ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రత్యూష కుమారి, 5వ అదనపు జిల్లా న్యాయ మూర్తి డి. విజయ గౌతమ్, , స్పెషల్ ట్రైబల్ జెడ్జి ఎస్ పి ఈ మరియు ఎ. సి. బి. కోర్ట్ న్యాయ మూర్తి, యు. యు. ప్రసాద్, 1వ అదనపు సివిల్ జడ్జి ఎస్ కే జాని భాషా , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. కృష్ణ ప్రసాద్, 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సి. రమ్య, 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. సాయి సుధ, 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జీ. శ్రీనివాస రెడ్డి, 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రెడ్డి ప్రసన్న, 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. బాబు, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, జి. యు. వి. బి. రాజు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు కార్యకర్తల నిరసన

**చాగల్లు,సెప్టెంబర్09,ప్రభాత వార్త**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం టిడిపి మండల స్థాయి నాయకులు చాగల్లు మెయిన్ రోడ్డు ఎన్టీఆర్ బొమ్మ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వైయస్సార్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు . కొవ్వూరు రూరల్ సీఐ రమణ పర్యవేక్షణలో చాగల్లు ఎస్సై రమేష్, కొవ్వూరు రూరల్ ఎస్సై సతీష్ పర్యవేక్షణలో ట్రాఫిక్ అంతరాకుండా పర్యవేక్షించారు. అనంతరం టిడిపి నాయకులు నాదెళ్ల శ్రీరామ్ కరుటూరు సతీష్, బొల్లిన శివ నాగేంద్ర యడ్లపల్లి రమేష్ సుంకవల్లి రమేష్ దొంగ రామకృష్ణ తదితరులు 12 మంది అరెస్టు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేశారు.



# మాజీ మంత్రి గొల్లపల్లి అరెస్ట్... నగరం స్టేషన్ కు తరలింపు.

**మామిడికుదురు.సెప్టెంబర్09 ప్రభాతవార్త.**



లోకేష్ బస చేసిన పొదలాడ శుభం గ్రాండ్ వద్దకు వస్తున్న రాజోలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి నగరం పోలీసు స్టేషన్ కు తరలించారు.అడ్డు వచ్చిన కార్యకర్తలను,నాయకులను పోలీసులు బలవంతంగా నెట్టేశారు.

**జాతీయ రహదారిపై నిరసన....**

మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అరెస్టుకు నిరసనగా రాజోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు నగరం పోలీసు స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారి 216 పై నల్ల రిబ్బన్లు ధరించి కొద్దిసేపు నిరసన తెలిపారు.ముందు జాగ్రత్త చర్యగా రాజోలు ఆర్టీసీ డిపో పరిధిలోని అన్ని బస్సు సర్వీసులను నిలిపివేశారు

# టీడీపీ అధినాయకుడు అరెస్ట్.. పార్టీశ్రేణులు గృహ నిర్బంధం

## ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ.. అంబాజీపేటలో శాంతియుత నిరసన.

**అంబాజీపేట, సెప్టెంబరు 09, ప్రభాతవార్త..**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును నంద్యాలలో శనివారం ఉదయం అక్రమంగాఅరెస్టు చేయడాన్ని ఆ పార్టీశ్రేణులు తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ స్థానిక నాలుగురోడ్ల కూడలిలో నల్లకండువాలు, రిబ్బన్లు, బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. అక్కడ నుండి శాంతియుతంగా నడుచుకుంటూ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్నడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకటసత్యనారాయణ, నాయకులు గణపతి వీర రాఘవులు, బొంతు గంగాధరరావు, చిన్నం బాల విజయారావు, రవణం రాము, నాగాబత్తుల వెంకటసుబ్బారావులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు ఏపీలో 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడుని అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న వైసీపీ ప్రభుత్వం తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు క్రొత్త డ్రామాలకు తెరలేపిందని ఆరోపించారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ.. కార్యక్రమాలతో పాటు, టీడీపీఇటీవల విడుదల చేసిన మినీ మేనిఫెస్టో ( సూపర్ సిక్స్), టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళంపాదయాత్రకు రాష్ట్ర ప్రజలనుండి విశేష స్పందన రావడంతో ఆత్మ రక్షణలో పడిన వైసీపీ ప్రభుత్వం టీడీపీ నాయకులపై అక్రమ కేసులుబనాయించి భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తుందన్నారు. ఎఫ్.ఐ.ఆర్లో చంద్రబాబు పేరు లేకపోయినా అక్రమంగా అరెస్టుచేసారని, యువగళం పాదయాత్రలో భాగంగా రాజోలు నియోజకవర్గం పొదలాడ గ్రామంలో ఉన్న నారా లోకేష్ తండ్రిని అరెస్టు చేసినవిషయం తెలిసి విజయవాడకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం మరీ దారుణమన్నారు. 16 కేసుల్లో 14 నెలలు జైలు జీవితం గడిపినవైఎస్ జగన్మోహన్రెడ్డి తనమీద పడిన బురదను ఇతరులకు అంటించాలనే దుర్బిద్ధితో కక్ష సాధింపు పాలన సాగిస్తున్నారనిఆరోపించారు. దానిలో భాగంగానే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారన్నారు. అలాగే కొంతమంది పార్టీ మండల నాయకులును గృహ నిర్బందం చేసారన్నారు. తక్షణమే చంద్రబాబును భేషరతుగా విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరిగెల బలరామమూర్తి, దువ్వూరి సురేష్, మేడిద శ్రీనివాసరావు, వక్కలంక బుల్లియ్య,బచ్చు చినబాబు, యాగన రాము, దొమ్మేటి సురేష్, పితాని కేశవ, కొప్పినీడి ఈశ్వరరావు, ఉందుర్తి పరంజ్యోతి, మోకా శ్రీను, పెట్టా కృష్ణ కిషోర్, గంటి సాయి తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ శ్రేణులు రణరంగం

- మాజీ ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో నిరసన
- రావులపాలెంలో సీఎం దిష్టి బొమ్మ దగ్ధం
- కొత్తపేటలో బంద్ పాటించిన టీడీపీ శ్రేణులు
- అరెస్టు చేసి స్టేషన్ కు తరలించిన పోలీసులు

**రావులపాలెం (కొత్తపేట), సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త) :**

నంద్యాల పర్యటనలో ఉన్న తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి అధినేత చంద్రబాబును శనివారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేయడంతో టీడీపీ శ్రేణులు ఎక్కడికక్కడ నిరసనలకు దిగారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బండారు సత్యానందరావును కొత్తపేట మండలం వాడపాలెంలో ఆయన స్వగృహంలో హౌస్ అరెస్టు చేసారు. అలాగే శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, రామచంద్రాపురం నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యంను కొత్తపేటలోని ఆయన స్వగృహంలో హౌస్ అరెస్టు చేసారు. దీంతో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో కొత్తపేట బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు బండారు సత్యానందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం ఇళ్ళ వద్ద హైడ్రామా నడిచింది.

**పోలీసు వలయాన్ని దాటి బండారు నిరసన :**

కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో తన స్వగృహం వద్ద హౌస్ అరెస్టులో వున్న సత్యానందరావు పోలీసు వలయాన్ని చేదించుకుని ద్విచక్ర వాహనంపై కొత్తపేట చేరుకున్నారు.

కొత్తపేట సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. దీంతో రావులపాలెం సిఐ ఎన్. రజినీ కుమార్ సిబ్బందితో అక్కడికి చేరుకుని బండారుతో పాటు పలువురు నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. దీంతో పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు నినాదాలతో హోరెత్తించారు. పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబును ఎందుకు అరెస్టు చేస్తున్నారో కూడా చెప్పకుండా అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నేను దేశం దాటిపోయి దాక్కుంటున్నాను మీరు అర్ధరాత్రి వేళ అరెస్టు చేయండనే ఆదేశాలు ఇచ్చినట్టుగా చంద్రబాబు అరెస్టు ఉందని తెలిపారు. జగన్ జైలు జీవితం గడిపారు కాబట్టి చంద్రబాబునాయుడును కూడా జైలుకు పంపాలనే దురుద్దేశం తప్ప మరోకటి లేదన్నారు. చంద్రబాబు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనే కుట్ర పన్ని ఈ విధంగా చేసారన్నారు. చంద్రబాబుకి, తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు కేసులు బనాయించే స్థితికి జగన్ ప్రభుత్వం వచ్చిందన్నారు. ఏదైనా ఉంటే పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలి కానీ పోలీసులు అర్ధరాత్రి వెళ్లి హంగామా సృష్టించాల్సిన అవసరం ఏమొచ్చిందని, జగన్ సర్కార్ ప్రతిపక్షాలను వేధించడంలో ఇది పరాకాష్ట అన్నారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబుకు మద్దతుగా ఉన్నారని సత్యానందరావు తెలిపారు. కొత్తపేటలో టీడీపీ శ్రేణులు బంద్ నిర్వహించారు. వంటా వార్పుతో వినూత్న నిరసన తెలిపారు.





**రెడ్డి సుబ్రహ్మణ్యం హౌస్ అరెస్ట్ :**

చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టిన పోలీసులు శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ , రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యంను కొత్తపేటలో ఆయన స్వగృహం వద్ద పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎక్కడికీ వెళ్ళకుండా గృహ నిర్భంధం చేశారు. అయితే ఆయన తాను ఇన్చార్జిగా ఉన్న రామచంద్రాపురం వెళ్ళాలని పోలీసులతో వాగ్వాదం చేసారు. అయితే పోలీసులు అంగీకరించలేదు. దీంతో ఆయన ఇంటి గేటు వద్ద నేలపై బైఠాయించి నిరసన తెలిపారు.

**గోపాలపురంలో ఆకుల హౌస్ అరెస్టు:**

రావులపాలెం మండలం గోపాలపురంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణను పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. దీంతో ఆయన స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. చంద్రబాబు అరెస్టును ఖండించారు.

**రావులపాలెంలో టీడీపీ నిరసన :**

కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో మండల టీడీపీ నాయకులు నిరసన తెలిపారు. స్థానిక అమలాపురం రోడ్డులో నిరసన తెలిపి సిఎం జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, మేడపాటి కాసురెడ్డి, కేతా శ్రీనివాసరావు, పెచ్చెట్టి చిన్నారావు, రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.

# కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

## గోపాలపురం జనసేన ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు

**దేవరపల్లి సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**



చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం తప్ప ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కానీ, అభివృద్ధిలోకాని చేసింది ఏమీ లేదని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని అన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తూ పరిపాలన సాగించడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు మండల పార్టీ అధ్యక్షుడు కాట్నం గణేష్, పార్టీ నాయకులు జాజిమొగుల శ్రీనివాస్, అనిశెట్టి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై టిడిపి నిరసన ర్యాలీ

**రౌతులపూడి, సెప్టెంబర్ 9 ( ప్రభాతవార్త ):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు చేయడంపై మండల టిడిపి శ్రేణులు శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. మార్కెట్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నిరసన పత్రాన్నిఉంచారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టుల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల సాంబశివరావు, ఎస్. పైడిపాల మాజీ సర్పంచ్ గొల్లు పెద్ద దివాణ మును పోలీసుల





అరెస్ట్ చేసి స్టేషన్ కు తర[redacted]ారు.

# అక్రమ మద్యం పట్టివేత ఇరువురు అరెస్ట్

**గోపాలపురం సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త):**

అక్రమంగా మధ్యాన్ని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి మధ్యాన్ని స్వాదీనపర్చుకున్నట్లు దేవరపల్లి సిఐ ఏ.శ్రీనివాసరావు తెలిపారు. గోపాలపురం ఎస్సై కే.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గుడ్డిగూడెం రోడ్డులో వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో కాకినాడకు చెందిన నరుకుల వెంకటేష్ అనే నిండితుడు యానాం నుంచి కారుపై గోపాలపురం బీసీ కాలనీకు చెందిన మేకా రాజా రమేష్ కు చేరుస్తున్నాడని తెలిపారు. వీరిరువురు కలిసి ఇతర రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రానికి మధ్యాన్ని అక్రమంగా తరలించి అధిక ధరలకు సొమ్ము చేసుకుంటున్నారనే నేరారోపణపై వారిరువురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మొత్తం 504 బాటిళ్ళ మధ్యాన్ని స్వాదీన పరచుకున్నామని, వాటిని తరలిస్తున్న ఎపీ26ఎఎక్స్8586 నిసాన్ సన్నీ కారును, రూ.30 వేల నగదును, 2 సెల్ ఫోన్లను స్వాదీన పరచుకున్నట్లు సిఐ శ్రీనివాసరావ్ తెలిపారు. పట్టుకున్న మధ్యం విలువ రూ.లక్ష 45వేల ఉంటుందన్నారు. నిందితులిద్దర్ని రెమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు చెప్పారు. గోపాలపురంలో గత కొంతకాలంగా జరుగుతున్న అక్రమ మధ్యం వ్యాపారాన్ని చాకచక్యంగా చెదించి దానికి అడ్డుకట్ట వేసిన ఎస్సై సతీష్ కుమార్ ను సహకరించిన పోలీస్ సిబ్బందిని సిఐ శ్రీనివాసరావ్ ఈ సందర్భంగా అభినందించారు.



# చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం ...

## -కోటిపల్లి రైల్వేలైను పూర్తి చేసి, రోడ్ బ్రిడ్జి నిర్మిచాలి ...

## -అన్నదాత క్షేమం ముఖ్యం... -సిపిఎం శ్రీనివాసరావు...

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త.**



తగిన విచారణ చేయకుండా మాజీ ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా అక్రమ అరెస్ట్ చేయడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అమలాపురం ప్రెస్ క్లబ్ లో నేడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తగిన విచారణ జరిపి సాక్షాదారాలన్నీ పరిశీలించిన పిమ్మట చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి ఉంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడినట్లు అన్నారు. తప్పు చేసిన వారిని సిపిఎం పార్టీ వెనకవేసుకురాదని, కౌలు రైతులకు రైతు భరోసా అంటే కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని.గతంలో కౌలు గుర్తిపు కార్డులు మంజూరు చేసే వారిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కౌలు రైతు గుర్తింపు కార్డుల జీవోను మార్పు చేసి తాగుదారులైన కౌలు రైతులను మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కోటిపల్లి రైల్వే రైన్ ను త్వరితగతన పూర్తిచేయాలని అలాగే కోటిపల్లి గౌతమి నదిపై రోడ్ బ్రిడ్జి అత్యవసరమని తక్షణమే నిర్మాణం చేపట్టాలని, అలాగే ఓఎన్జిసి గెయిల్ అదాని ఆయిల్ కంపెనీలు కోనసీమ నుండి గ్యాస్ ఆయిల్ పెట్రోల్ డీజిల్ లాంటి ముడి సరుకులు తరలించకపోతున్నారని కోనసీమ అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను ఇక్కడే ఖర్చు చేయాలని కోనసీమ అభివృద్ధి కి ఆయిల్ కంపెనీల బాధ్యత తీసుకోవాలని కోనసీమ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేసి దళిత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తదితర డిమాండ్లతో ఈ నెలాఖరులోగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ అభివృద్ధి సమగ్ర అభివృద్ధి కోసం సదస్సు నిర్వహించబోతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్రామాల్యాద్రి, జిల్లా కమిటీ సభ్యులు కె కృష్ణవేణి, జి దుర్గాప్రసాద్, ఎన్ బలరాం,టి నాగ వరలక్ష్మి నాయకులు పాము బాలయ్య జి దైవవాని తాడి శ్రీరామ్ మూర్తి కే ప్రణీత్ సాయి కే శంకర్ బి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న అరెస్టు తో ఇరువురు అబిమానులు మృతి.

**అమలాపురం,సెప్టెంబరు9,ప్రభాతవార్త.**

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో గుండెపోటుతో ఇరువురు అభిమానులు మరణించారు. డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కి చెందిన వారే. రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామానికి చెందిన చెల్లుబోయిన నరసింహారావు(61) గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం నుండి చంద్రబాబు అరెస్టు వార్తలు టివిలో చూస్తూ కలత చెందిన నరసింహారావు మృతి చెందాడని పార్టీ వర్గాలు ప్రకటించారు.అలాగే తన మనవడు సెల్ ఫోన్ లో ఈవార్తలను చూసి కాట్రేనికోన మండలం రామస్వామి తోటకు చెందిన అభిమాని కాకర సుగుణమ్మ(65) ప్రాణాలు ఒదిలేసింది.ఈవిషయం తెలిసి టీడీపీ నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# గోకవరంలో లో నల్ల బ్యాడ్జీలతో టిడిపి నాయకులు నిరసన

**గోకవరం సెప్టెంబర్ 9 ప్రభాత వార్త**

గోకవరం గ్రామంలో నల్ల బ్యాడ్జీలతో టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం టిడిపి సీనియర్ నాయకులు గునుపే భరత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ నాయకులంతా నిరసన వ్యక్తం చేశారు. అరెస్టులు అక్రమమని ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడకూడదని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. అలాగే ముందస్తు హౌస్ అరెస్టు చేయడం దారుణమని అన్నారు. గోకవరం లో తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతియుత నిరసన తెలియజేస్తున్నామని జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను పోలీసులు అరెస్టు చేసిన తీరును రాష్ట్ర ఎసి సెల్ కార్యదర్శి గునిపే భరత్ తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ అప్రజాస్వామిక అనైతిక చర్య అని అన్నారు చంద్రబాబు నాయుడు అరెస్టులను నిరసిస్తూ ఆందోళనలకుదిగిన తెలుగుదేశంపార్టీ నాయకులను కార్యకర్తల ను పోలీసులు అరెస్టు చేశారని, మరి కొంతమందిని గృహ నిర్బంధంలో ఉంచారని వారిని తక్షణమే విడుదల చేయాలని భరత్ కోరారు ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కక్షపూరితంగావ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వ ఆలోచనలు ఉండాలని ప్రతిపక్ష నాయకులను. భయభ్రాంతులకు గురి చేసినంతమాత్రాన సమస్యలు పరిష్కారం కావన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుపై ప్రాథమిక ఆధారాలు చూపించకుండా అరెస్ట్ చేయడం దారుణమని ఇవన్నీ ప్రజలుగమనిస్తున్నారని రాబోయే రోజుల్లో గుణపాఠం చెబుతారని భరత్ అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాలాడి శ్రీనివాసరావు భీమరాజు జక్కల చిన్ని బాను అబి ఇజ్జన బుజ్జి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎగిసిపడిన టీడీపీ ఆందోళనలు

## చంద్రబాబు అరెస్టుకు నిరసనలు

**అమలాపురం,సెప్టెంబరు9,ప్రభాతవార్త.**

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనకు పూనుకున్నాయి. నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టిన ఈ ఆందోళనలతో అదికార యంత్రాంగం సైతం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర జిల్లాకు చేరుకున్న నేపథ్యంలో జరిగిన ఈ ఆందోళనకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. చంద్రబాబు అరెస్టుతో లోకేష్ పాదయాత్రకు బ్రేక్ పడింది. పొదలాడలో రెండో రోజు జిల్లాలో సాగవలసిన పాదయాత్రనుండి తన తండ్రి టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు చేశారన్న పాదయాత్ర క్యాంపు నుండి విజయవాడ బయలుదేరేందుకు లోకేష్ సిద్ధపడగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోడ్డుపైనే జాతీయ జెండాను చేతబట్టి లోకేష్ తన బస చేసే బస్సు వద్ద నుంచి నిరసనకు పూనుకున్నారు.దీంతో పోలీసు అధికారులు లోకేష్తో చర్చలు జరిపినా ఫలించలేదు. లోకేష్ వెళ్లేందుకు అంగీకరించడంతో పోలీసు బలగాల మధ్య క్యాంపు నుండి బయలుదేరి వెళ్లారు.లోకేష్ ను అడ్డుకున్నారన్న విషయం పై టిడిపి శ్రేణులు లోకేష్ వద్దకు వెళ్లేందుకు విశ్వ ప్రయత్నం చేశాయి.లోకేష్ వద్దకు వెళ్లేందుకు అంగీకరించలేదు.రాజోలు నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావును పోలీసులు అరెస్టు చేసి నగరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబును హౌస్ అరెస్ట్ చేశారు. అమలాపురంలో మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నిరసనకు పూనుకున్నారు. ఆయనతోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ రావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, బుర్రా ఈశ్వరరావు,దేశంశెట్టి లక్ష్మీ నారాయణ,చిల్లా పురుషోత్తం, పాలమూరి ధర్మపాల్ తదితరులను అరెస్టు చేసి కాట్రేనకోన పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే పార్లమెంటరీ పార్టీ ఇంచార్జ్ జిఎం హరీష్ మాధుర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్,పడమటి శ్యామ్ కుమార్ తదితరులను హౌస్ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు తదితరులు సేవ్ ఏపీ అంటూ నిరసనతో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో వాగ్వి విధానం చోటుచేసుకుంది .అలాగే అల్లవరం మండలం టిడిపి అధ్యక్షుడు దెంతుకూరి సత్యనారాయణ రాజు ను హౌస్ అరెస్ట్ చేయగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటి వద్దకు చేరుకుని సైకో జగన్ పోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాత్రి స్థానిక గడియార స్తంభం సెంటర్లో టిడిపి శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ ,ప్రదర్శన చేశారు.



# కాకినాడ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుగా దేవరపు మధు

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:**



ఎమ్మార్పీఎస్ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులుగా పిఠాపురం మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన దేవరపు మధు నియమితులైనట్లు రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు ఈరోజు మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి నూకరాజు మాట్లాడుతూ దేవరపు మధు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అలాగే మాదిగ జాతి కోసం కష్టపడే పని చేసే వ్యక్తిత్వం ఉన్న మనిషి అని ఆయన అన్నారు.ఆయన కష్టపడి జాతి కోసం పనిచేస్తారని దృష్టిలో పెట్టుకొని ఆయనకి ఈ పదవి ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకి కృతజ్ఞతలు తెలియజేసిన ఉపాధ్యక్షులు దేవరపు మధు ఎస్సీ వర్గీకరణ సాధనే ప్రధమ లక్ష్యంగా అందర్నీ కలుపుకొని పనిచేస్తానని పోరాటాలు చేస్తానని ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ..

**కడియం సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):-**



కడియం గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో నిరసనగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం (నాని) ఆధ్వర్యంలో స్థానిక దేవి సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి వినాయక ఆలయం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అనసూరి గోవింద్, తామెళ్ళ అయ్యప్ప, చిలుకూరి వెంకటేశ్వరరావు, నందం వీరబాబు, బొరుసు సురేష్, మందపల్లి రత్నరాజు తోట శ్రీను తామెళ్ళ వెంకటేశ్వరరావు, ఆకుల దుర్గయ్య, బడిగంటి పోసి, పులుపురెడ్డి రాజు, తోట మణి, కునపురెడ్డి రోహిత్, జగత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదియోగిపరమశివుని విగ్రహావిష్కరణ.. ఆధ్యాత్మిక చింతన లో కడియం.

**కడియం సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):-**



మండల కేంద్రమైన కడియంలో భ్రమరాంబా సమేత శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఆదియోగి రూపం లో ఉన్న భారీ పరమశివుని విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన ప్రముఖ దాత వట్టికూటి వెంకటరమణ, సత్యసాయి రామ్ ప్రసాద్(బుల్లిబాబు) సోదరులు తమ తల్లిదండ్రులు స్వర్గీయ వట్టికూటి అప్పారావు గంగవేణి దంపతుల జ్ఞాపకార్థం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విగ్రహ దాత వెంకటరమణ మాట్లాడుతూ తనకు అక్షరాభ్యాసం చేయించిన స్థానిక శివాలయ ప్రధాన అర్చకులు దివంగత బ్రహ్మశ్రీ అప్పలి శ్రీమన్నారాయణ సూచన మేరకు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. వాస్తవానికి శివాలయం పునర్నిర్మాణ దశలోనే ఈ విగ్రహం పెట్టాలని అనుకున్నామని ఆ పరమశివుని అనుగ్రహంతో ఇప్పటికి అది నెరవేరింది అన్నారు. ఇదిలావుండగా గతంలో ఇదే ఆలయంలో 15 అడుగుల నిలువెత్తు నటరాజ విగ్రహమూర్తి కూడా వెంకట రమణ నిర్మించడం విశేషం. ఆదియోగిపరమశివుని విగ్రహావిష్కరణ తో ఆలయం నూతన శోభను సంతరించుకుంది. స్వేతవర్ణ కాంతి లో అత్యంత సుందరంగా కొలువు తీరిన ఆదియోగి పరమేశ్వరుడుని దర్శించుకుని భక్తులు పూజలు నిర్వహించారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టు రాజకీయ కక్ష సాధింపులో భాగం :

## జనసేన ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ

**మండపేట సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



ప్రాథమిక ఆధారాలు కూడా చూపించకుండా అర్ధరాత్రులు చంద్రబాబు నాయుడు అరెస్టు రాజకీయ కక్ష సాధింపులో భాగమని మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలను అణచివేయాలనే విధానం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అంటే ఎందుకింత భయం అని అన్నారు. ఆదివారం మంగళగిరిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే కార్యక్రమాలకు ఆయన వెళ్లకుండా అడ్డుకోవడమేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. గన్నవరం విమానాశ్రయంలో అడుగుపెట్టకుండా పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానం టేకాఫ్ కాకుండా పోలీసులు అడ్డుకుంటే రాష్ట్రంలో పరిణామాలు చాలా తీవ్రంగా ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ..

**అంబాజీపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త..**

ఏపీలో పట్టపగలే చీకట్లు అలుముకున్నాయని, అధికార వైసీపీకి కనువిప్పు కలిగించి రాష్ట్రంలో వెలుగుల నింపాలంటూ అంబాజీపేట మండల టిడిపి శ్రేణులు శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయడంతో అధికార వైసిపి నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ బెదిరింపులకు టిడిపి నాయకులు భయపడరని, రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే రోజు దగ్గరలో ఉందన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కొవ్వొత్తుల వెలుగులలో నిరసన వ్యక్తం చేసి, శాంతియుతంగా పాదయాత్ర చేసుకుంటూ స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. టిడిపి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీను రాజు, గూడాల ఫణి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో దాసరి వీర వెంకట సత్యనారాయణ, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, చిన్నం బాల విజయరావు, మందపాటి కిరణ్ కుమార్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, అరిగెల బలరామమూర్తి, రవణం రాము, మందపాటి అనిత, మట్టపర్తి భారతి, గుమ్మడి నాగమణి, పెదపూడి శ్రీను, కత్తుల బాబులు, పితాని కేశవ, మంద రాజేష్, దొమ్మేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# పీఎం విశ్వకర్మ యోజన పథకం వినియోగించుకోండి - దేవాదుల

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త.**



అమలాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన చేతి వృత్తిదారులు 18 రకములైన పనిచేసేవారు ఈ పథకానికి అర్హులని ప్రతి సభ్యుడుఆధార్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు, నా మిని ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తో లింక్ అయినటువంటి పత్రాలతో ఆన్లైన్ చేసుకోవచ్చునని, ఈనెల సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి మోడీ గారు విశ్వకర్మ యోజన పథకాన్నిప్రారంభిస్తారని,ఈ పథకానికి ఐదు రోజుల్లో గాని, పదిహేను రోజుల్లో గాని శిక్షణా తరగతులలో నేర్చుకోవచ్చునని నేర్చుకునే సమయంలో రోజుకు ఐదు వందలు స్టయి పండ్,గుర్తింపు కార్డు, శిక్షణ సర్టిఫికెట్, ఇచ్చేదరని బ్యాంకు ద్వారా లక్ష రూపాయలు సంవత్సరానికి ఐదు శాతం వడ్డీతో, రెండో సంవత్సరం రెండు లక్షలు, ఐదు లక్షల వరకు రుణ సదుపాయం కలదని, చేతి వృత్తిదారులు అందరూఈ పథకాన్నిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకరం, షేక్ కరిముల్లా బాబా, ద%శీ%గేటి రామకృష్ణ, శంకర్సు సత్యప్రసాద్, కందళ సూర్యనారాయణ, గి డ్ల సురేష్, మండా నాని, కొమ్మోజు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

**రామచంద్రపురం, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త)**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపుమేరకు రామ చంద్రపురం మెయిన్ రోడ్ , రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబునాయుడు ని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఒక నియంత పరిపాలనలో ఉందని రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని ఒక నిబద్ధత కలిగిన నిజాయితీ కలిగిన వ్యక్తి చంద్రబాబునాయుడు ని అరెస్టు చేసి సమాజానికి ఏం మెసేజ్ ఇద్దామని అనుకుంటున్నారు అని వారు ప్రశ్నించారు. ఇక్కడ ఒక నాయకుడు గురువింద గింజ తన కింద నలుపును చూసుకోనట్టు 43 వేల కోట్లు అవినీతి చేసి 16 నెలలు జైలు జీవితం గడిపిన ఈ సైకో ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో జైలుకు పోవడం ఖాయమని ఐదు నెలలోనే పదవి పోతుందని భయంతో కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ఇప్పటికైనా చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, రాష్ట్ర యువ ఉపాధ్యక్షులు అక్కల రిశ్వంత్ , మహిళా అద్యక్షురాలు జాస్తి విజయ లక్ష్మి, వంజరపు రాజేశ్వరి , బళ్ల లక్ష్మి , దొమ్మలపాటి విజయలక్ష్మి , కోనాల అనంతలక్ష్మీ , కొసనా శ్రీనివాసరావు , జాస్తి చక్రవర్తి , ఈదల దొరబాబు, ఖండవల్లి విజయరాజు , అవ్వారి సూరిబాబు , తాతపూడి అప్పారావు, దొమ్మలపాటి రాజశేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పొన్నాడ సతీష్.

**మామిడికుదురు. సెప్టెంబర్09 ప్రభాతవార్త.**



ముమ్మిడివరం నియోజకవర్గం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్,తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యునిగా పదోన్నతి పొందిన సందర్భంగా మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామం లో వేంచేసియున్న శ్రీ పద్మావతి ఆండాళ్ తాయారు సమేత బాల బాలాజీ స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. ఆయన తో పాటు పి.నాగేశ్వరరావు, పెన్మత్స చిట్టిబాబు,ఎంపీపీ కోలా గంగాభవాని బాబ్జి,నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్,జడ్పీటీసీ నేల కిషోర్ కుమార్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ధర్మ కర్తల మండలి సభ్యులు, వైసీపీ నాయకులు తులా గోపాలకృష్ణ, నెల్లి దుర్గాప్రసాద్,ఆంజనేయులు, చిక్కం బుజ్జి,పిల్లి శ్రీను,ఆలయ కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చిట్టిబాబు ను పరామర్శించిన సతీష్.... ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది నగరం స్వగృహానికి వచ్చిన పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ను ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శనివారం ఆయన స్వగృహం లో కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

# అరెస్ట్ కక్ష సాధింపు చర్య కాదు

## ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

**దేవరపల్లి సెప్టెంబరు 9 (ప్రభాతవార్త)::**

చంద్రబాబునాయుడు అరెస్ట్ ను టిడిపి నాయకులు కక్ష సాధింపు చర్య అనడం విడ్డూరంగా ఉందని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ విభాగంలో అవినీతి జరిగిందని నిర్ధారణ అయిన తర్వాతే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం జరిగిందని, దీనిని టిడిపి కక్ష సాధింపు చర్యగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తుందని, అరెస్టులో ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదని, స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి 2021 లోనే బయటకు వచ్చిందని కక్ష సాధింపు చర్య అయితే ఆరోజే అరెస్టు చేయడం జరిగేదని, అరెస్టును రాజకీయ కోణంలో చూడవద్దని టిడిపి నాయకులకు హితవు పలికారు. స్కిల్ డెవలప్మెంట్ లో 375 కోట్ల అవినీతి జరిగింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజధాని పేరుతో భూ కుంభకోణానికి పాల్పడ్డారని, రాజధాని ప్రాంతంలో చంద్రబాబు నాయుడు పేదలకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వలేదని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీపీ కె వి కె దుర్గారావు, దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, నరహరిశెట్టి రాజేంద్ర బాబు, కవల శ్రీనివాస్, పచ్చ రాంగోపాల్, కామిశెట్టి దుర్గారావు, సిద్ధ సూర్యారావు, కుసులూరి సతీష్, మాధవరావు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు





# నేరగాళ్ల చేతుల్లో రాజ్యాంగం

**దేవరపల్లి సెప్టెంబరు 9 (ప్రభాతవార్త):**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయటం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని గోపాలపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రాస్తారోకోలు ధర్నాలు నిర్వహిస్తారని ముందస్తు చర్యల్లో భాగంగా సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీహరిరావు మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును ఆయన ఇంటి వద్ద ఉదయం ఆరు గంటలకు హౌస్ అరెస్టు చేశారు. ముప్పిడి అరెస్టు విషయం తెలుసుకున్న ఆయన ఇంటి వద్దక టిడిపి నాయకులు కార్యకర్తలు చేరి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులకు పోలీసుల మధ్య కొద్ది తోపులాట చోటు చేసుకుంది. చివరకు నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం దేవరపల్లి బస్టాండ్ వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు . ఈ సందర్భంగా మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ లేని అవినీతిని చంద్రబాబుకు అంటగడుతూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఆయనను అరెస్టు చేయడం జరిగిందని, నేరగాళ్ల చేతుల్లో రాజ్యాంగం ఉంటే నీతిమంతులు నిజాయితీపరులు జైలుకు వెళ్లవలసిన పరిస్థితి వస్తుందని రుజువు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. తన 44 ఏళ్ళ రాజకీయ జీవితంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి అవినీతి మచ్చలేని మహారాజు చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా తమ నిరసనన తెలియజేసే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడకు చేరిన పోలీసులు ఆందోళన విరమించకపోవడంతో మద్దిపాటి వెంకట్రాజును నాయకులను అరెస్టు చేసే క్రమంలో తోపులాట చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీహరి రావు ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా వ్యవహరించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆండ్రు అనిల్, గన్నమని హరికృష్ణ, పెనుమత్స సుబ్బరాజు, ముళ్ళపూడి దొరాజి చౌదరి, ఉప్పులూరి రామారావు, మాజీ అధ్యక్షులు కొయ్యలమూడి చినబాబు, సుంకర దుర్గారావు, యాగంటి సాయిబాబు, మెంటిమి అమరావతి సురేష్, గద్దె సుబ్రమణ్యం, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టు పై సత్యానందరావు ఆద్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**కొత్తపేట. సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)**

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ఆద్వర్యంలో కొత్తపేట నియోజకవర్గంలో కొవొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వుండగా చంద్రబాబునాయుడు ఏ తప్పూ చేయలేదని,చంద్రబాబునాయుడు సభలకు,లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న జనాదరణను పక్కదారి పట్టించాలనే ఈ అక్రమ అరెస్టు చేశారని అన్నారు.తన తండ్రిని కలవడానికి కూడా లోకేష్ కు అనుమతి ఇవ్వకుండా మధ్యాహ్నం వరకూ అడ్డుకుని పోలీసులు జగన్ కు తొత్తులుగా మారారని దుయ్యబట్టారు.అక్రమ అరెస్టులు తెలుగుదేశం పార్టీకి వచ్చే ప్రజాదరణను ఆపలేవని సత్యానందరావు అన్నారు. ఈకార్యక్రమంలో కొత్తపేట మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు..



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# మర్దనతో మరిన్ని లాభాలు..

**గోరువెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ!** ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం కూడా తప్పనిసరి. లేదంటే జుట్టు ఎదగడం కాదు కదా.. ఉన్న జుట్టు కూడా వూడిపోతుంది. అందుకే ఆ విలువైన సమాచారం తెలుసుకుందాం..

**కుదుళ్లకు పోషణ అందిస్తూ.**

**మాడుకు మర్దన** చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జోజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా..** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివర్లు చిట్లడం వంటి సమస్యలను సైతం దూరంగా ఉంచడంలోనూ మసాజ్ ఉపయోగపడుతుంది.

**చుండ్రు రానీయకుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్తపడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.

**ముఖం ప్రకాశవంతంగా...** ఏంటీ? తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిపిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గ రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు ..**
- మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనితెచ్చుకున్నట్లు అవుతుంది.
- మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.
- చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు. ❑

# కూలికెళ్తూనే కెమిస్ట్రీలో పిహెచ్‌డి..

ఆకలి కష్టపడటాన్ని అలవాటు చేస్తుంది. ఆలోచన బతకడాన్ని నేర్పిస్తుంది. లక్ష్యం జీవితాన్ని విజయ పథాన నడిపిస్తుంది. ఇందుకు నిలువెత్తు నిదర్శనం ఆమె.. దినసరి కూలీగా ఎండ నకా, వాననకా చెమటోడ్చింది. చదువుపై ఉన్న ఆసక్తితో ఆహోరాత్రాలూ శ్రమించింది. ఉన్నతంగా నిలబడాలన్న తపనతో.. రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి సాధించింది. ఇదంతా ఏదో సినిమా కథ కాదు.. సాకే భారతి జీవితం.

అది అనంతపురం జిల్లా శింగనమల మండలం నాగులగుడ్డం అనే ఓ మారుమూల పల్లె. ఆ ఊరు చివర ఓ చిన్న రేకుల షెడ్డు ముందు పెద్ద ఎత్తున జనాలు. అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం. మరింత సంతోసం. ఎందుకా అని ఆరాతీస్తే నిత్యం తమతో పాటు కూలి పనులకొచ్చే భారతి డాక్టర్ అయ్యిందని సంబరపడిపోతున్నారు కొం దరు. కోచింగ్‌లూ, అదనపు తరగతులు సాయం లేకుండా రసాయన శాస్త్రాన్ని ఔపోసన ఎలా పట్టిందని ఆశ్చర్యపోతున్నారు మరికొందరు. ఈ భావోద్వేగాలన్నీ శుభాకాంక్షలుగా వెల్లువెత్తిన క్రమం లోనూ ఆ చదువుల తల్లి భారతిలో అదే నిలకడ.

**రెండో సందర్భం:..** అది అనతపురం నగరంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం. పిహెచ్‌డి పట్టా అందుకునవడానికి వేదిక మీదకు భర్త, కూతురుతో కలిసి వచ్చింది భారతి. పారగాన్ చెప్పులూ, ఓ సాద చీర కట్టుకొచ్చిన ఆమె ఆహార్యాన్ని చూసి వేదికమీది పెద్దలూ, అతిథుల ముఖాల్లోనూ ఒకటే ఆశ్చర్యం. పేదరికం లక్ష్యసాధనకు అడ్డంకి కాదని రుజువు చేస్తూ నడిచొస్తున్న ఆ చదువుల సరస్వతిని చూసి అబ్బుర పడిపోయారు. అయినా సరే, ఆమెలో ఇసుమంతైనా గర్వం కనిపించలేదు.


భర్త, కుమార్తెతో సాకే భారతి

చిన్నప్పటి నుంచీ బాగా చదువుకోవాలనుకునేది భారతి. పదో తరగతి వరకూ శింగనమల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ పామిడి జూనియర్ కాలేజీలో పూర్తి చేసింది. తల్లిదండ్రులకు ముగ్గురాడపిల్లలు. వారిలో ఈమే పెద్దది. వీరందరి బాధ్యతల భారం, కుటుంబ ఆర్థిక స్థితి బాగోలేక మేనమామ శివప్రసాద్‌తో తనికి పెళ్లి చేశారు. భవిషత్తు గురించి ఎన్ని కలలున్నా.. ఆవిషయం భర్తకు చెప్పలేకపోయింది. అతడే ఆమె కోరికను అర్థం చేసుకున్నాడు. పై చదువులు చదివేందుకు ప్రోత్సాహం అందించాడు. భారతి కూడా తమ జీవితాలను బాగు చేసుకోవడానికి ఇదో అవకాశం అనుకుంది. భర్త ఆర్థిక పరిస్థితీ అంతంత మాత్రమే. అందుకే కొన్ని రోజులు కాలేజీకి వెళ్లా, మరికొన్ని దినాలు కూలీపనులు చేస్తూనే అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ, పిజి పూర్తి చేసింది. అప్పటికే తనకో కూతురు గాయత్రి. ఆ బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూనే చదువూ, పనులూ సమన్వయం చేసుకునేది. రోజూ రాత్రి పద్దుపోయే వరకూ, మళ్లీ కోడి కూయక ముందే లేచి పుస్తకాలతో కుస్తీ పట్టేది. కాలేజీకి వెళ్లాలంటే ఊరి నుంచి కనీసం 28కిలో మీటర్లు ప్రయాణించాలి. రవాణా, ఖర్చులు భరించలేని పరిస్థితి. అందుకే. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని గార్లదిన్నె వరకూ నడిచి వెళ్లి అక్కడ బస్సెక్కేది. ఇన్ని కష్టాల మధ్యా భారతి డిగ్రీ, పిజి మంచి మార్కులతో పూర్తి చేసింది. అది చూసి భర్త, టీచర్లూ పిహెచ్‌డి దిశగా ఆలోచించమన్నారు. ప్రయత్నిస్తే ప్రొఫెసర్ డా. ఎంసిఎస్ దగ్గర బైనరీ మిక్చర్స్ అంశంపై పరిశోధనకు అవకాశం లభించింది. ఇందుకోసం వచ్చే ఉపకార వేతనం భారతికి కొంత సాయపడింది. అయినా తను కూలి పనులు మానలేదు. డాక్టరేట్ చేస్తే వర్సిటీ స్థాయిలో ఉద్యోగం అందుకోవచ్చు. అది మా జీవితాల్ని బాగు చేస్తుంది. నేను నేర్చుకున్న జ్ఞానాన్ని మరెంతో మందికి పంచొచ్చు. నేను సాధిస్తే అది మరెంతో మందికి ప్రేరణ కూడా కల్పిస్తుంది. ఇవన్నీ నన్ను నడిపించాయనే భారతి జీవిత పయనం స్ఫూర్తిదాయకం కదూ ! ❑

...లి చిట్కా



నిమ్మ పండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండా లంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

# సులువుగా మెరిసిపోండి !



**పండగలు, వ్రతాలేవైనా మనకు మాత్రం పనులు ఉదయాన్నే మొదలవుతాయి. శ్రావణ మాసమంటే మనమూ లక్ష్మీదేవిలా పట్టుచీరలతో సిద్ధమవుతాం. అలసిన ముఖంతో ఏం అందంగా కనిపిస్తాం? ఈ సహజ చిట్కాలు పాటించండి. పేరంటం వేళకి కళకళలాడిపోవచ్చు.**

- టేబుల్ స్పూను కొబ్బరి నూనెకు పావు చెంచా చక్కెర కలిపి ముఖానికి పట్టించండి. కొద్దిసేపు మృదువుగా రుద్ది అయిదు నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. మృతకణాలు తొలగి ముఖం మెరుస్తుంది.
- ముఖం కళ తప్పిందా? పచ్చి పాలల్లో దూదిని ముంచి ముఖాన్ని తుడవండి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే సరి. చర్మరంధ్రాల్లో పేరుకున్న మురికి పోవడమే కాదు. కావాల్సిన తేమ అంది. ముఖం నిగనిగలాడుతుంది.
- ముఖాన్ని శుభ్రం చేసుకొని, కాస్త తడిగా ఉన్నప్పుడే తేనెను పట్టించాలి. ఆపై కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ ముఖాన్ని మృదువుగా రుద్దితే సరి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు అలసిన చర్మాన్ని పునరుత్తేజం చేస్తుంది. బాగా పండిన బొప్పాయి ముక్కను కాస్త చిదిమి. దానిపై అరస్పూను తేనె వేసి ముఖమంతా రుద్దిలి. అయిదు నిమిషాలయ్యాక కడిగిన మెరిసే చర్మం మీ సొంతమవుతుంది.
- మేకప్‌తో ఎంత మాయ చేసినా అలసిన కళ్లు అందాన్ని తగ్గించేస్తాయి కదూ! మెత్తటి వస్త్రంలో ఐసు ముక్కను ఉంచి, కళ్లపై మృదువుగా అద్దాలి. చల్లని నీటిలో ముంచిన దూదిని కళ్లపై అయిదు నిమిషాలపాటు ఉంచినా మంచిదే ఆపై దోసిలిలో కొన్ని నీళ్లను పట్టి కళ్లను కొన్ని సెకన్లపాటు తెరచి ఉంచాలి. నిద్రలేమి కారణంగా కళ్లపై పడే ఒత్తిడి తగ్గుతుంది. కళ్ల ఉబ్బడం వంటివీ తగ్గి తిరిగి ఆరోగ్యంగా కనిపిస్తాయి. ❑

# అప్పటికప్పుడు చేసుకునే పచ్చళ్లు

అప్పటికప్పుడు చేసుకునే ఇతర తాత్కాలిక పచ్చళ్ల తయారి తెలుసుకుందాం. అవి కూడా ఎప్పుడూ చేసుకునే టొమాటోలూ.. నిమ్మకాయలతో అనుకునేరు. కాస్త కొత్తగా క్యారెట్, క్యాలీఫ్లవర్, బీట్‌రూట్ వటి వాటతో చేసి చూద్దాం.

## బీట్‌రూట్‌తో..



**కావల్సినవి:** బీట్‌రూట్-ఒకటి, ఉప్పు-తగినంత, కారం-అరకప్పు, ఆవపిండి-పావుకప్పు, నిమ్మరసం-ఆరుచెంచాలు, పసుపూ, నూనె-కప్పు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చి-రెండు.

**తయారీ :** బీట్‌రూట్‌ని చిన్న ముక్కలుగా తరిగి అందులో నిమ్మరసం కలిపి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు బాణలలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ వేయించి పొయ్యి కట్టేయాలి. అందులోనే తగినంత ఉప్పు, కారం, ఆవపిండీ వేసి నిమిషం అయ్యాక ఈ తాలింపునంతా బీట్‌రూట్ ముక్కలకు కలిపితే చాలు.

## క్యాబేజీతో..



**కావాల్సినవి :** క్యాబేజీ-చిన్న ముక్క, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, వెనిగర్-రెండు చెంచాలు, ఆవపిండి-మూడు చెంచాలు, ఆవాలు-అరచెంచా, ఎండుమిర్చీ-నాలుగు, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పల్లీనూనె-కప్పు.

**తయారీ :** క్యాబేజీని సన్నగా తరిగి వెనిగర్ కలిపి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఉప్పు, కారం, నూనె, ఆవ పిండి కలపాలి. ఇందులో వెల్లుల్లి తరుగు వేయాలి. వెనిగర్‌లో క్యాబేజీ పూరిన తర్వాత ఇందులో కలపాలి. దీనిపై ఆవాలూ, ఎండుమిర్చితో తాలింపు వేస్తే ఆ వేడికి క్యాబేజీబాగా మగ్గి మంచి రుచి వస్తుంది. ఇష్టమైన వారు పల్లిలు కూడా వేసుకోవచ్చు.

## దొండకాయతో..



**కావల్సినవి :** దొండకాయలు-ఎనిమిది, ఉప్పు-రెండు చెంచాలు, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-రెండు చెంచాలు, పల్లీనూనె-పావుకప్పు, నిమ్మరసం-నాలుగు చెంచాలు, పసుపు-పావుచెంచా, ఆవాలు-అరచెంచా, ఎండు మిర్చి-రెండు, మెంతిపిండి-పావుచెంచా.

**తయారీ :** దొండకాయల్ని చిన్నముక్కలుగా తరిగి పసుపూ, నిమ్మరసం పట్టించి పక్కన పెట్టుకోవాలి. ఓ గిన్నెలో తగినంత ఉప్పు, కారం, ఆవపిండి, మెంతుపిండి ముప్పావువంతు నూనె వేసి అన్నింటినీ బాగా కలిపి పెట్టుకోవాలి. ఇందులో దొండకాయ ముక్కలు వేసి బాగా కలపాలి ఇప్పుడు మిగిలిన నూనెను వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చి వేయించి పచ్చడిపై వెయ్యాలి. ఇష్టమైన వాళ్లు ఆ తాలింపులో వెల్లుల్లీ వేసుకోవచ్చు.

## కూరగాయలతో..



**కావల్సినవి :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ-ఒకోకటి చొప్పున, క్యాబేజీ తరుగు-రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి-ఐదు, వెల్లుల్లి తరుగు-పెద్ద చెంచా, ఆవనూనె-పావుకప్పు, ఉప్పు-తగినంత, ఆవపిండి-రెండు చెంచాలు, ఎండుమిర్చి మూడు-నిమ్మకాయ - ఒకట ఆవాలు -చెంచా.

**తయారీ :** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పు మరోసారి కలపాలి తరవాత నిలువుగా తరిగిన పచ్చిమర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ ఎండుమిర్చి వెలుల్లి ముక్కలు వేయించి. ఈ కూరముక్కలకు చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరం లేదు.

## క్యాలీఫ్లవర్‌తో...



**కావల్సినవి :** క్యాలీఫ్లవర్ పువ్వులు-కప్పు, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-చెంచా, నిమ్మరసం- రెండు చెంచాలు, నువ్వుల నూనె- అరగ్లాసు, మెంతిపిండి-చెంచా, ఇంగువ, పసుపు-చిటికెడు చొప్పున.

**తయారీ :** ఒక పాత్రలో క్యాలీఫ్లవర్ పువ్వులు తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. తరవాత కడిగి తడి పూర్తిగా ఆరిన క్యాలీఫ్లవర్ పువ్వులు వేయాలి. ఇందులో ఇంగువ ఉంటుంది కాట్టి.. అదనంగా తాలింపు వేయాల్సి అవసరం లేదు. ❑

# యేసు సర్వాధికారి



దావీదు మహారాజు అనుభవం. నిజమే మనం జీవిస్తున్నాం అంటే అది దేవుడి కృపాక్షేమంతోనే. మన గొంతులో ఊపిరి ఉందంటే అనుదినం, అనుక్షణం దేవాదిదేవుడు మనల్ని జ్ఞాపకం చేసుకుంటున్నాడు. 'ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు. యెహోవాయే నిన్ను కాపాడువాడు' (కీర్తన 121:4). 'నీకు అపాయమేమియు రాదు ఏ తెగులును నీ గుడారమును సమీపించదు' (కీర్తన 91:10). ఇలా మనల్ని కాపాడేందుకు దేవుడు అనేక వాగ్దానాలను బైబిల్‌లో పొందుపరిచాడు. దేవుడి వాక్యం చదివి, దాన్ని విశ్వసించడమే కాదు, ఆయన ప్రేమను నిత్యం అనుభవించే అనుభూతి కలిగి ఉండడమే గొప్ప ధన్యత. దేవుడు సృష్టికర్త, ఆయన గొప్పదేవుడు, ఆయన సర్వాంతరామి, 'నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును. చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను' (23:6). ఇది సర్వశక్తిమంతుడు, సార్వభౌమాధికారం గలవాడు, అద్వితీయసత్తదేవుడు, సమస్త సృష్టి ఆయన ఆజ్ఞానుసారంగా నడుచుకుంటాయి. ఆయన గొప్ప దేవుడని అనుకోవడం కాదు, ఏదో మాటలతో చెప్పడం కాదు. ఆయన అసలు మనకు ఏమై ఉన్నాడు. మనం ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఆయన గొప్ప దేవాదిదేవుడు. 'రక్షకుడు'. నిజంగా యేసుక్రీస్తు మనకు రక్షకుడేనా? ఆయన రక్షణను రుచిచూడాలి. విశ్వాసంతో 'మారుమనసు' లేదా 'నూతన జీవితం' కలిగి ఉండాలి. అప్పుడే యేసుక్రీస్తు ఎంత గొప్ప కాపరో అర్థం చేసుకోగలం. మనల్ని ఎంతగా కనిపెట్టుకుని, కాపాడుతున్నాడో గ్రహించగలం. అందుకే దావీదు 'యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి' (కీర్తన 34:8) చెప్పాడు. గుడ్డిగా తనను విశ్వసించమని దేవుడు చెప్పడు. తన ప్రేమను, ఆశ్చర్యకార్యాలను అనుభవపూర్వకంగా తెలుసుకుని, తనవైపు తిరగమని చెబుతున్నాడు. దేవుడిని విశ్వసించిన తర్వాత లోకంతో రాజీపడి జీవించడం కాదుకానీ, ప్రత్యేకమైన జీవనవిధానాన్ని మనం కలిగి ఉండాలి. దేవుడి మందిరంపై ఆసక్తి కలిగి ఉండాలి, ఆయన సేవ పట్ల భారం ఉండాలి. మనకోసం ప్రాణం పెట్టిన దేవుడికి మనం ఏది చేసినా అది తక్కువే. ఏది చేసినా అది గొప్ప ధన్యతగా భావించాలి. అప్పుడే మనం అన్నివిషయాల్లోనూ దేవుడిని మహిపరచగలం.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# మనసు తేలికపరచుకోండి !

...పంచుకోండి.. ఆలోచనైనా, బాధైనా మనలో చాలా మందికి లోపలే దాచుకోవడం అలవాటు. చెబితే ఏమనుకుంటారో, హేళన చేస్తారేమోననే భయం. కానీ మాట్లాడండి. చిన్నచూపు చూస్తారనిపిస్తే జనరల్ అంశంగా అయినా చర్చించండి.

**పెయింటింగ్ ..** అయ్యో నాకు రాదే! అనుకోకండి. పోటీలకేం వెళ్లడం లేదు. సరదాకి ప్రయత్నిస్తున్నారంతే తోచిందల్లా గీయండి ఇది మనసును అనవసర విషయాలవైపు వెళ్లకుండా ఆపుతుంది. మనసునూ ప్రశాంతంగా ఉంచడం మీరే గమనిస్తారు.

**ధ్యానం, సంగీతం..** వీటి గొప్పదనం ప్రయత్నిస్తేనే తెలుస్తుంది. తరచూ చేస్తోంటే మనసు తేలికవుతుంది. నచ్చిన సంగీతం వినొచ్చు. శాస్త్రీ యమే కావాల్సిన పని లేదు. అయితే విషాద గీతా లను మాత్రం వినొద్దు. హుషారైన, మనసును తేలికపరిచే సాహిత్యాలను ఎంచుకోవచ్చు. కాలూ కదిపితే ఇంకా మంచిది.

**స్వీయ శ్రద్ధ...** అందంగా కనిపించడమూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఇక్కడ ఉద్దేశం మేకప్ వేసుకోమని కాదు. స్కిన్ కేర్, డ్రెసింగ్ మీద దృష్టి పెట్టండి చిన్న చిన్న వ్యాయామాలు చేయండి. నడక, చిన్నచిన్న స్ట్రెచెస్ సరిపోతాయి.

**గార్డెనింగ్.. మానసికమే కాదు..** శారీరక సమస్యలకూ ఇది మంచి పరిష్కారం. తేలిగ్గా పెంచగలిగే మొక్కల్ని తెచ్చిపెట్టుకోండి. వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోండి. తేడా మీకే తెలుస్తుంది. ❑

# తిరుపతి మహతిలో కృష్ణదేవరాయ జాతీయ సంగీత నృత్యోత్సవాలు ఆరంభం



**తిరుపతి,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కళలను ప్రోత్సహించి ,కళాకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆకాంక్షతో రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఆధ్వర్యంలో కృష్ణదేవరాయ వార్షిక 33వ జాతీయ సంగీతసాహిత్యనృత్యోత్సవాలు శనివారం ఆరంభమయ్యాయి. ఉదయం పలువురు కళాకారులు, రాయలసీమరంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కెఎన్ రాజ, ఎస్వి వెంకటేశు, సుబ్రమణ్యంరెడ్డి, అక్కినపల్లి మునికృష్ణయ్యయాదవ్, కేశవరెడ్డి,చంద్రబాబు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి జాతీయ నృత్యోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహతి ఆడిటోరియంలో మూడురోజులు జరిగే నృత్యోత్సవాల్లో హాజరైన చిన్నారుల కళాకారులు తమతమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన కళాకారులు పాల్గొని తమతమ ప్రావీణ్యరంగంలో నైపుణ్యతను ప్రదర్శించనున్నారు. రాత్రి 10గంటల వరకు జరిగిన ఈ నృత్యోత్సవాల్లో ఉత్తమ ప్రతిభచూపిన కళాకారులకు సర్టిఫికెట్లు, నగదు బహుమానం, జ్ఞాపికలు అందజేస్తారు.

# లోకేష్ పాదయాత్రకు బ్రేక్

## - అడ్డుకున్న పోలీసులు
## - రోడ్డుపై బైఠాయించిన లోకేష్



**కోనసీమ బ్యూరో, అమలాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బ్రేక్ పడింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం రాత్రి రాజోలు మండలంలోని పొదలాడ శుభం గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో బస చేశారు. శనివారం ఉదయం అక్కడి నుండి తాటిపాక సెంటర్ మీదుగా మామిడికుదురు మండలంలో రావాల్సి ఉంది. అయితే ఉదయం 6గంటలకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్టు చేశారన్న వార్త విన్న వెంటనే తన తండ్రి చంద్రబాబు వద్దకు వెళ్లేందుకు బయలు దేరుతున్న సమయంలో పోలీసులు లోకేష్‌ను అడ్డుకున్నారు. దీంతో ఆయన తన బస్సు వద్దే అక్కడ రోడ్డు మీద కూర్చుని పోలీసుల తీరుపై నిరసన తెలిపారు. జాతీయ జెండాను చేతిలో పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. విషయం తెల్సుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు మద్యాహ్నం 12 గంటల ప్రాంతంలో లోకేష్ విజయవాడ వెళ్లడానికి అంగీకరించడంతో వాతావరణం సద్దుమణిగింది. అలాగే చంద్రబాబు అరెస్టును నిరసిసూ జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు నిరసనకు దిగారు. రాజోలు ఇంచార్జి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుని అరెస్టు చేసిన పోలీసులు నగరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముమ్మిడివరంలో మాజీ ఎమ్మెల్యే బుచ్చిబాబుని హౌస్ అరెస్టు చేశారు. అయితే అలాగే అమలాపురం, కొత్తపేటలలో పోలీసుల నిబంధనలు కాదని మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావులు ఆందోళనలు చేపట్టారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. కాగా స్వామి దర్శనం తరువాత అభయ వెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడాజరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు.

# చంద్రబాబు అరెస్టుతో అట్టుడికిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

## - నియోజకవర్గ టిడిపి నేతలు గృహ నిర్భంధం
## - మండల, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు
## - అడుగడుగునా పోలీసులు మోహరింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసేందుకు సిఐడి పోలీసులు, అధికారులు మోహరించారనే వార్తలు రావడంతో ఒక్కసారిగా టిడిపి నేతలు , కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. అప్పటికే అధికారుల ఆదేశాలతో నియోజకవర్గ, మండల స్థాయి టిడిపి నేతల ఇంటికి చేరుకున్న పోలీసులు వారిని గృహ నిర్బంధం చేశారు. చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పరిగణించాలని, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకున్నా రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో అంటు 14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని కారణాలు చూపకుండా అరెస్టు చేయడం సిగ్గుచేటని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో కాకినాడలో వనమాడి కొండబాబు , పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, తునిలో యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడులో వరుపుల సత్యప్రభ, జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్‌కుమార్, పెద్దాపురంలో నిమ్మకాయల చినరాజప్పల ఆధ్వర్యంలో, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పక్కా ప్రణాళికతో చంద్రబాబు అరెస్టుకు జగన్‌రెడ్డి ప్లాన్ చేయడం అత్యంత దుర్మార్గమని, శుక్రవారం అర్ధరాత్రి నుండే పోలీసులు హైరానా చేసి చంద్రబాబు బస చేసిన కేర్వాన్ చుట్టుముట్టడం, ఎన్ఎస్‌జి ప్రొటెక్షన్‌లో ఉన్న వ్యక్తిని అర్ధరాత్రి అరెస్టు చేయడం సమంజసం కాదని, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా చార్జ్‌షీట్ లేకున్నా అరెస్టు చేయడం అరెస్టు వివరాలు రిమాండ్ రిపోర్టులో చూసుకోమని సిఐడి అధికారులు తెలపడం నిజంగా అప్రజాస్వామికమేనని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జగన్‌రెడ్డి ఈ రకమైన కుట్రలు పన్నుతుందని, అరెస్టుకు కారణాలు చెప్పాలని పలుమార్లు కోరినా సిఐడి డిఐజి రఘురామరెడ్డి వినకుండా అరెస్టు చేయడానికి సిద్ధపడటం, చివరకు అరెస్టు చేయడం జగన్‌రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. సామాన్య వ్యక్తిని సైతం అరెస్టు చేసే ముందుక అరెస్టుకు కారణాలు తెలుపుతారని, పోలీసులు నీళ్ళు నములుతూ కేసు వివరాలు రిమాండ్ రిపోర్టులో చూసుకోవాలని చెప్పడం సిగ్గుచేటని, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు సంపాదించిన జగన్ రెడ్డి, అధికారం కోసం సొంత బాబాయిని చంపిన జగన్మోహనరెడ్డి అవినాష్ రెడ్డిలు దర్జాగా తిరిగితే, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత అయిన చంద్రబాబు నాయుడును అక్రమ కారణాలతో అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుతో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు మోహరించారు. ప్రధానంగా బస్సులు కాంప్లెక్స్‌లకే పరిమితమయ్యాయి. సాయంత్రం కొవ్వొత్తులతో నిరసనలు చేపట్టారు. చంద్రబాబు అరెస్టుతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టిడిపి నేతలు, చంద్రబాబు తనయుడు నారా లోకేష్‌ల నిరసనలతో అట్టుడికింది.

# నియోజకవర్గ ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకుంటా

## అభిమానుల సమక్షంలోనే ప్రకటన చేస్తా
## తెలంగాణా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ లోని మల్కాజ్‌గిరి ప్రాంత ప్రజలకోసం త్వరలోనే మంచి నిర్ణయం తీసుకుంటానని, తాను ఏ పార్టీలో ఉన్నా ప్రజల బాగోగులు కోసం పనిచేసే వాడినని నియోజక వర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఇటీవల తన స్నేహితుడి కుమారుడు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నానని, అక్కడ తన అభిమానులు, మీడియా ప్రతినిధులతో కలసి ముచ్చటించానన్నారు. అంతేగానీ ఇప్పటి వరకు రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తిరుమలకొండపైరాజకీయాలు మాట్లాడుదలచుకోలేదని, త్వరలోనే మల్కాజ్‌గిరిలోనే అభిమానులతో కలసి ఒక నిర్ణయం తీసుకుని ప్రకటిస్తానన్నారు. దేవదేవుడు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని, తన నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. శనివారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందుకున్నారు.



# అందరికీ మంచి జరగాలి

## - సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ మిశ్రా

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ప్రార్ధించినట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర తెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుడిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.
టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రం బహుకరించారు.

# అయోధ్యకాండ అఖండపారాయణం

## -139 శ్లోకాలు పఠించిన పండితులు



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై శనివారం చేపట్టిన అయోధ్యకాండ అఖండపారాయణం భక్తిభావాన్ని పంచింది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు 3వ విడత అయోధ్యకాండ అఖండపారాయణంలో వేదపండితులు, భక్తులు 139శ్లోకాలను పారాయణం చేశారు.యోగవాసిష్టం-ధన్వంతరి మహామంత్రం 25శ్లోకాలు పఠించారు.

# చంద్రబాబును పదినిముషాలైన జైల్లో పెట్టాలని కుట్ర : బాలకృష్ణ



గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతున్న బాలకృష్ణ

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కనీసం పదినిముషాలైనా జైల్లో పెట్టాలనే దుర్బుద్ధితో సంబంధంలేని కేసులో అక్రమ అరెస్ట్ చేసారని సినీనటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరోపించారు. నలభై ఏళ్ళ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడు అని అటువంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేయటం దారుణమన్నారు. చంద్రబాబును శనివారం ఉదయం సిఐడి పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడ తరలించిన నేపథ్యంలో ఆయనను పరామర్శించేందుకు కుమార్తె బ్రాహ్మణితో కలిసి హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం 7.30గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ 16నెలలు జైల్లో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ఎదో కేసులో ప్రతిపక్షనాయకులు అందర్నీ జైలు పాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడో జరిగిన విషయంలో సిఐడి పోలీసులు కేసులు నమోదు చేసి అందులో నిందితులను అరెస్ట్‌చేసారని ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుండగా ఇప్పుడు అకస్మాత్తుగా చంద్రబాబు పేరును ఇరికించాలని చూస్తున్నారని ఆరోపించారు. స్కిల్‌డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది నిరుద్యోగయువతీయువకులకు ఉపాధిని కల్పించారని గుర్తుచేసారు. మూడురాజధానులు అంటూ నాలుగేళ్ళు కాలయాపన చేసారని, నవరత్నాల పేరిట రూ.80వేలకోట్లు అప్పులు చేసారని వాటిని ఎలాతీరుస్తారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో గుంటలు తప్ప అభివృద్ధి ఎక్కడ ఉందని సూటిగా ప్రశ్నించారు. వనరుల అభివృద్ధి తెలియని సియం ప్రతిపక్షాలపై వేధింపులే ధ్యేయంగా పనిచేస్తున్నారని జగన్‌పై నిప్పులు చెరిగారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను అందరూ ఖండిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం రోడ్డుమార్గాన విజయవాడ తరలి వెళ్ళారు.

**పవన్ అంటే ఎందుకంత భయం : నాదెండ్ల మనోహార్**

జనసేన అధినేత పవన్ పేరుచెబితేనే అధికారపార్టీ నాయకులకు భయం పట్టుకుందని అని జనసేన నాయకులు నాదెండ్ల మనోహార్ ఎద్దేవా చేసారు. శనివారం పవన్‌కళ్యాణ్‌కు స్వాగతం పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన అయన హైదరాబాద్ విమానాశ్రయంలోనే పవన్‌ను అపేసారన్న విషయం తెలుసుకుని వెనుదిరిగారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన పరాకాష్టకు చేరిందన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను తమ పార్టీ తరుపున ఖండించారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న వారిపై పోలీసు కేసులతో వేధించటం పరిపాటిగా మారిందని ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌ను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

**ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న సిద్దార్థలూద్రా :**

చంద్రబాబునాయుడు ను సిఐడి పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఆయనకు బెయిల్ పిటీషన్‌పై కోర్టులో వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థలూద్రా రంగప్రవేశం చేసారు. ఈమేరకు శనివారం న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరిన ఆయన సాయంత్రం 3.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇక్కడి నుండి రోడ్డు మార్గాన విజయవాడ తరలి వెళ్ళారు.

# బెంగళూరు ఫ్రీడం పార్కులో టిడిపి ఫోరం ఆందోళన

**అమరావతి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ బెంగళూరులోని ఫ్రీడం పార్కులో ఆందోళనలుచేపట్టారు.. బెంగళూరు తెదేపా ఫోరం ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందినప్రజలు ఆందోళన కార్యక్రమంలోపాల్గొన్నారు.. బెంగళూరులో నివసించే ఐటి ఉద్యోగులతో పాటు, వివిద రంగాల్లో స్థిరపడిన వారు స్వచ్ఛందంగా



ఆందోళనలోపాల్గొన్నారు.. చంద్రబాబును విడుదల చేయని పక్షంలో ఆదివారం మత్తికేరేలో పది గంటల పాటు నిరసన నిరాహార దీక్షలు చేయనున్నట్టు సోంపల్లి శ్రీకాంత్ తెలిపారు.. కార్యక్రమంలో పవన్ మోటుపల్లి, కోకా కేశవ్, నవీన్, బాలాజీ, యోగేష్, రాజు, పాండు, రాజు తదితరులు ఉన్నారు.

# నా బాధను విన్పించడానికే దుర్గమ్మ వద్దకు వచ్చా : నారా భువనేశ్వరి

## - నా భర్తకు ప్రజలు అండగా నిలవాలి

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** బెజవాడ కనకదుర్గమ్మను విపక్షనేత చంద్రబాబు సతీమణి శనివారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు.తన వివాహ వార్షికోత్సవం,చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఆమె అమ్మవారిని దర్శించుకుని,పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.బాధ కలిగితే తల్లిదండ్రులకు చెప్పుకుంటామన్నారు.అయితే తనకు వారు లేనందున నేరుగా దుర్గమ్మకే బాధను చెప్పుకున్నానన్నారు. తన భర్త ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. ఆయనపై



కక్షసాధింపు చర్యలు బాధను కలిగిస్తున్నాయన్నారు.తన భర్త చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసారని,ఆయన ప్రజల కోసం పోరాడుతున్నందునే ఆయనపై కక్ష సాధింపు జరుగుతుందన్నారు.ఆయన పోరాటం విజయవంతం కావాలని దుర్గమ్మను కోరుకున్నానన్నారు.అమ్మవారి కరుణాకటాక్షాలు తనభర్తకు లభిస్తాయన్నారు.తన భర్త ప్రజల మనిషి అన్నారు. ప్రజల కోసం ఆయన చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలన్నారు,భవనేశ్వరితో పాటు దుర్గమ్మను దర్శించుకున్న ఆమె సోదరుడు నందమూరి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ నిజాయితీపరుడైన తమ బావగారిని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.ప్రజలకు అండగా నిలుస్తున్న చంద్రబాబుపై అక్రమ కేసులు ఏమిటన్నారు.అవినీతి పరుడైన సీఎం జగన్ విదేశాల్లో తిరుగుతున్నాడన్నారు. నిజానికి ఈ రోజు చంద్రబాబు,భవనేశ్వరిల వివాహ వార్షికోత్సవం.ఈ సందర్భంగా చంద్రబాబుగారితో కలిసి అమ్మవారిని దర్శించుకోవాలనుకున్నారు., ఈ కార్యక్రమం రేపు జరుగవలసి ఉంది., అయితే తన భర్తను అక్రమంగా అరెస్ట్ చేసినందున తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని భవనేశ్వరి నేటి మధ్యాహ్నం కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు,ఈ రోజు సాయంత్రం చంద్రబాబును ఏసీబి కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది. చంద్రబాబు నేపథ్యంలో ఆయన కుమారుడు నారా లోకేష్ తన యువగళం పాదయాత్రను తాత్కాలికంగా రద్దు చేసుకున్నారు.తన తండ్రి అరెస్ట్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు.పాదయాత్రను రద్దు చేసుకుని ఆయన విజయవాడకు బయలు దేరారు.తన తండ్రిపై అక్రమ కేసులు పెట్టారన్నారు.ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్ట్ చేసారన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌తో భగ్గుమన్న టిడిపి శ్రేణులు

## - జగ్గయ్యపేటలో 56 మంది అరెస్ట్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో భారీ కుంభకోణం జరిగిందనే నేరంపై మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్ట్ చేయటంపట్ల శనివారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తూ భగ్గుమన్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, వత్సవాయి, చిల్లకల్లు, పెనుగంచిప్రోలు ప్రాంతాల్లో మొత్తం ఐదు కేసులను పోలీసులు నమోదుచేశారు. ముందస్తు జాగ్రత్తగా 56 మందిని అరెస్ట్‌చేశారు. జగ్గయ్యపేట శివారులోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65)పై టైర్లు, కట్టెలు తగలబెడుతూ టిడిపి కార్యకర్తలు నిరసన వ్యక్తంచేయటంతో కొంతసేపు హైవేపై ట్రాఫిక్ స్తంబించింది. శనివారం ఉదయం మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్‌ను ఆయన ఇంటి వద్ద తొలుత నిర్బంధించి అనంతరం సర్కిల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులకు పార్టీ కార్యకర్తలు సహకరించలేదు. దీంతో రాజగోపాల్‌ను పోలీస్ వాహనం ఎక్కించి తీసుకెళ్ళేందుకు పోలీసులు కసరత్తు చేయాల్సి వచ్చింది. జగ్గయ్యపేట పట్టణంలో 16 మంది, చిల్లకల్లులో 12 మంది, పెనుగంచిప్రోలులో 12 మంది, వత్సవాయిలో 16 మందిని మొత్తం 56 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ జానకిరామ్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీసులు కలిసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నియంతృత్వ ధోరణి అవలంబిస్తున్నారని మాజీమంత్రి రఘురామ్, మాజీఎంఎల్‌ఏ రాజగోపాల్ ప్రభుత్వ పాలకులపై ధ్వజమెత్తారు. డిజైన్ టెక్ సంస్థ ఒప్పందం ప్రకారం అన్ని వస్తువులు టెక్నాలజీ సాఫ్టవేర్‌తో సహా ఇవ్వగా 2020లో మీ ప్రభుత్వ హయాంలో డిజైన్ టెక్ సంస్థకు అభినందన పత్రం ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. డిజైన్ టెక్ సంస్థ అకౌంట్లు ఫ్రీజ్‌చేసి నిధులను స్తంబింపజేసినప్పుడు కోర్టు చివాట్లుపెట్టి డబ్బు నేరానికి సంబంధించినది కాదని ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2.13 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వగా దీన్ని కుంభకోణం అని ఏవిధంగా అంటారని స్వయంగా హైకోర్టు చెప్పలేదా అని నిశితంగా విమర్శించారు. కోర్టు నుండి అనుమతి లేకుండా ఏవిధంగా అరెస్ట్‌చేస్తారని, ఎఫ్ఐఆర్ నమోదుచేసిన 18 నెలల తర్వాత విచారణ అధికారులు లేకుండా డిఐజి స్థాయి అధికారి ఎలా అరెస్ట్ చేశారని నిగ్గదీశారు.

# చంద్రబాబు అరెస్ట్‌తో భగ్గుమన్న కుప్పం



.కుప్పం పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన తెలుగుదేశం శ్రేణులు

**కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సిఐడి బృందం అరెస్ట్ చేయడం పట్ల కుప్పం నియోజకవర్గం భగ్గుమంది. కుప్పం, రామకుప్పం, గుడుపల్లె, శాంతిపురం మండలాల్లో దేశం శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపాయి. ఉదయం నుంచే పలువురు దేశం నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. కొంతమందిని స్టేషన్‌కు తరలించారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ అధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఏకంగా పోలీస్‌స్టేషన్ ముందరే ధర్నా చేపట్టారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు కదల్లేదు. కుప్పం పట్టణంలోని దుకాణాలు మూతపడ్డాయి. మరో పక్క దేశం శ్రేణులు రహదారుల్లో టైర్లకు నిప్పంటించారు. కుప్పం -కృష్ణగిరి జాతీయ రహదారిలో వెందుగంపల్లి వద్ద భారీ చెట్టును రోడ్డుకు అడ్డంగా పడేశారు. మున్సిపల్ పరిధి డికెపల్లి, మల్లానూరు ప్రాంతాల్లో సైతం దేశం శ్రేణులు రోడ్లపై బైఠాయించి నిరసన తెలిపాయి. సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు అరెస్ట్‌పై ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం సమాధికి చంద్రబాబు అరెస్ట్‌తో పునాది వేసుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోయినా సిఐడి బృందాలు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. చంద్రబాబు అరెస్ట్‌తో సిఎం జగన్మోహన్‌రెడ్డి పతనం ప్రారంభమైందన్నారు. తమ అధినేతను వదిలిపెట్టకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం డా॥ అంబేద్కర్ విగ్రహం వద్ద దేశం శ్రేణులు నిరసన తెలిపాయి. రహదారిపై బైఠాయించిన ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబులను పోలీసులు బలవంతంగా అదుపులో తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# చంద్రబాబు అరెస్టుతో జగన్‌ను వీరుడంటున్నారు

## ఆయన అరెస్టు చట్టబద్ధం - టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతి చేయడంతోనే చంద్రబాబును సిఐడి అరెస్టుచేసిందని, కళంకిత జీవితం ఉన్న ఆయన ఎన్నేళ్లు రాజకీయాల్లో ఉన్నామని కాదని, ఎంత నిజాయితీగా ఉన్నామన్నది ముఖ్యమని తిరుపతి ఎమ్మెల్యే, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తప్పు చేసినందుకు చంద్రబాబుకు పడిన శిక్ష అని అభివర్ణించారు సిఐడి చర్యలను అభినందిస్తున్నానని, అవినీతి పరుడిని సమర్ధించే వారంతా చట్టం ముందు దోషులేనని అన్నారు. చంద్రబాబు అరెస్టు అనంతరం శనివారం రాత్రి తిరుపతిలోని ఆయన నివాసంలో కరుణాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు అవినీతి ఇంకా ఉందని, ఇంతకంటే పెద్దతప్పులు, నేరాలు చంద్రబాబు చేశాడన్నారు.తన బాధను అందరి బాధలా మార్చాలని చూస్తున్నాడని ,ఆయన అరెస్టు చట్టబద్ధమని, న్యాయమైన చర్యఅని పేర్కొన్నారు. పెగాసస్ కుంభకోణంలో చంద్రబాబును మరింత విచారణ జరపాల్సి ఉందని భూమన డిమాండ్ చేశారు. పవన్‌కల్యాన్ అవినీతిని సమర్ధిస్తున్నాడని పేర్కొన్నారు. దుర్మార్గం పక్షాన నిలబడి చంద్రబాబు అక్రమ అరెస్టుఅంటున్నారని ఎద్దేవాచేశారు. చంద్రబాబుకు వెన్నుపోటు, పన్నుపోటుమాత్రమేూ తెలుసునన్నారు. ఆయనరాజకీయ జీవితమంతా కుట్రలతోనే సాగిందన్నారు. ధర్నాలు నిరసనలు చేస్తే ప్రయోజనం లేదన్నారు. చంద్రబాబు అరెస్టును ప్రజలు స్వాగతిస్తున్నారని, రాష్ట్రంలో ఒక్క మగాడు వచ్చాడు అని ఎగిరి గంతులు వేస్తున్నారాన్నారు.



శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

## 100 రోజులు సోనియా మాల వేయండి

### సిడబ్ల్యుసి సమావేశాలు తెలంగాణకు దక్కిన గౌరవం

### టిపిసిసి చీఫ్‌గా జన్మ ధన్యమైంది: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల కోసం 100 రోజులు పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించండని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షుడు ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో టిపిసిసి ఆధ్వర్యంలో జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరగడం ఈ గడ్డకు దక్కిన గౌరవమని చెప్పారు. దీంతో పీసీసీ అధ్యక్షుడిగా తన జన్మధన్యం అయిందన్నారు. కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బిజెపి, బిఆర్‌ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని అన్నారు. 90లక్షల ఓట్లు తెచ్చుకుంటే రాష్ట్రంలో 90 సీట్లు గెలుచుకోవడం పెద్దకష్టమేమికాదన్నారు. 100 రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. అయ్యప్ప, శివ మాలధారణలా కాంగ్రెస్ దీక్ష తీసుకుని సోనియమ్మ మాల వేసుకుని కష్టపడాలని సూచించారు. కెసిఆర్ లక్ష కోట్లు దోచుకున్నారని, రజాకర్లు కూడా ఇంత దోపిడీ, విధ్వంసానికి పాల్పడలేదని చెప్పారు. మొదట పెరేడ్‌గ్రౌండ్స్‌లో డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ మొదట అనుమతి ఇచ్చారని, ఆ తర్వాత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కుట్ర చేసి టూరిజం సభ ఏర్పాటు చేస్తున్నామని, అక్కడ అనుమతులు ఇవ్వలేదని, తుక్కుగూడలో సభ పెడుతుంటే ఆ భూమి ఎండోమెంట్స్ భూమి అంటూ అనుమతులు నిరాకరించారని మండిపడ్డారు. వక్ఫ్‌భూమిలో నాంపల్లి విజయనగర్ కాలనీలో ఎంఐఎంకు అనుమతి ఇచ్చారని, మరి తుక్కుగూడలో కాంగ్రెస్ సభకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సిడబ్ల్యుసి సమావేశాలు పెట్టకుండా తెలంగాణకు అవకాశం ఇచ్చారని, రాష్ట్రానికి జాతీయ నాయకత్వం ఎంతటి ప్రాధాన్యతను ఇస్తుందో దీని వల్లఅర్థం చేసుకోవచ్చని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో 43లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేసుకున్నామన్నారు. 90లక్షల ఓట్లు తెచ్చుకుంటే 90అసెంబ్లీ సీట్లు ఖాయంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడూ రోజురోజు తెలంగాణ రాష్ట్రంలలో బలం పెరుగుతోందని, గెలుపును ఆపే ప్రసక్తేలేదని అన్నారు. సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, ఏఐసిసి ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఏఐసిసి పరిశీలకురాలు దీపాదాస్ మున్షి, రోహిత్, మన్సూర్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, నగేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్‌లో 15,490 మందికి సీట్ల కేటాయింపు

### 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 15,490 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ సీట్ల కేటాయింపును శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 16,409 మంది ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 15,490 మందికి సీట్ల కేటాయింపు చేశారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 919 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 13,181 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 2309 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు ఫీజు చెల్లించి ఈ నెల 10 నుంచి 15 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. సీటు పొందిన వారు ఈ నెల 11 నుంచి 15 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. కాలేజీల్లో చేరకపోతే సీటు రద్దు అవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## రేపటి నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు : కూనంనేని

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ ఈ నెల 11 నుంచి 17 వరకు రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించనున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాట ముగింపు వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. తాను సెప్టెంబర్ 11న ఖమ్మంలోని నల్లమల గిరిప్రసాద్ విగ్రహం వద్ద జరిగే ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు తెలిపారు. 11 నుంచి 17 వరకు నిర్వహించే సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిధ జిల్లాల్లో పాల్గొంటారని తెలిపారు.



చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న చెన్నయ్య, శ్రీధర్‌రావు, జంగా శ్రీనివాస్ తదితరులు

## ఎస్సీవర్గీకరణను అడ్డుకుని తీరుతాం

### 18నుంచి 22వరకు జంతర్‌మంతర్ వద్ద నిరసనలు

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేస్తూ ఊరుకునేది లేదని దేశవ్యాప్తంగా ఉన్న మాలలను ఐక్యంగా చేసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్‌లోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హాలో మాల-చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వ్యతిరేకంగా ఈ నెల 18నుంచి 22వరకు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు, ధర్నాలను చేపట్టనున్నటు తెలిపారు. నాలుగురోజులపాటు జరిగే నిరసన కార్యక్రమాలకు మాల మేధావులు, న్యాయవాదులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనంద్‌రావు, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోకుల కళ్యాణ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు రాకేష్, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు జెట్టి గిరి, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన సౌలభ్యానికే పునర్‌వ్యవస్థీకరణ

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వచ్చాకే సిఎం కెసిఆర్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖను ప్రక్షాళన చేశామని పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన పిఆర్ డివిజన్ కార్యాలయాలను ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 87 కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేసి సిఇ, సర్కిల్, డివిజన్, సబ్‌డివిజన్ కార్యాలయాలలో సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు 12 కొత్త సర్కిల్, 11 డివిజన్లు, 60 కొత్త సబ్ డివిజన్లు మరో నాలుగురోజుల్లో అందు బాటులోకి వస్తున్నాయని తెలి పారు. సిఇ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేసి సర్కిల్ కార్యాలయాలు మంచిర్యాల, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, పెద్దపల్లి, మహ బూబ్‌నగర్, వనపర్తి, సూర్య పేట, నిర్మల్, హైదరాబాద్, వరంగల్, మహబూబాబాద్‌లలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా డివిజన్ కార్యా లయాలు గజ్వేల్, తాండూర్, ఇబ్రహీంపట్నం, హన్మకొండ, భూపాలపల్లి, దేవరకొండ, కోదాడ, కరీంనగర్, మేడ్చల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలో ప్రారంభం కాబోతు న్నాయని తెలిపారు. కొత్త కార్యాలయా కోసం కింది స్థాయి అధికారులకు పదోన్నతి కల్పించామని, దీంతో ఎఇ స్థాయితోపాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 740 ఖాళీలు ఏర్పడినట్లు తెలిపారు. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. ఉప్పల్‌లో ఉన్న మూడెకరాల స్థలంలో కొత్త భవనం నిర్మించి ఇక్కడే అన్ని కార్యాలయాలు ఉండేవిధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఇ సురేష్‌చంద్రారెడ్డిని సీటులో కూర్చోబెట్టి అభినందించారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా,ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎ.జి. సంజీవరావు, చీఫ్ ఇంజనీర్ సీతారాములు, సూపరిండెంట్ ఇంజినీర్ ఎం.సురేష్ చంద్రారెడ్డి, ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ మోహన్ రావు, డిప్యూటీ ఇంజి నీర్ డి.గంగాధర్, అరుంధతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పల్‌లో పంచాయతీరాజ్ ఎస్ఇ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

# పీపుల్స్‌మార్చ్ ప్రతిఅడుగు ప్రజావ్యతిరేక పాలనపై తిరుగుబాటు

### బిఆర్‌ఎస్, బిజెపిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన భట్టి

### పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర పుస్తకం ఆవిష్కరించిన మాణిక్‌రావ్‌ఠాక్రే



శనివారం హైదరాబాద్‌లో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర డైరీ ఆవిష్కరించిన ఎఐసిసి జనరల్ సెక్రటరీ మాణిక్‌రావుఠాక్రే తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్‌లో వేసిన ప్రతి అడుగు బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు అని రానున్న ఎన్నికల్లో ప్రజలను కదలించి ఆ రెండు పార్టీలకు గుణపాఠం నేర్పడానికి ఆయన పాదయాత్ర ఒక ముఖ్య కారణం అవుతుందని ఎఐసిసి జనరల్ సెక్రటరీ మాణిక్‌రావుఠాక్రే అన్నారు. శనివారం ఇందిరాభవన్‌లో సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్ర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పుస్తకావిష్కరణ చేసిన అనంతరం ఠాక్రే మాట్లాడుతూ మండుటెండలను కూడా లెక్క చేయకుండా 110 రోజులు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశారని అన్నారు. భట్టీ చేసినది చాలా సహాసోపేతమైన యాత్ర అని తెలం గాణలో ఇంతకుముందు ఏ నాయకుడు ఇలా నడవలేదని ఆయన అన్నారు. భట్టీ వేసిన ప్రతి అడగు కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడుతుందని ఆయన చెప్పారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి పేదలతోపాటు అన్నివర్గాల ప్రజలను కలిసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సిల్ఎల్‌పి నేత భట్టీ విక్రమార్క మాట్లాడుతూ తన పాదయాత్రకు పీపుల్స్ మార్చ్‌గా నామకరణం చేసింది ప్రజాయుద్ధనౌక గద్దర్ అని గుర్తుచేసుకున్నారు. పీపుల్స్ మార్చ్ ప్రజావ్యతిరేక విధానాలు అవలం బిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన గడిల పాలనపైన తిరగబడి ప్రజలు నడుస్తున్న లాంగ్‌మార్చ్ యాత్రగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023-24లో అఖండ మెజార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు.

పీపుల్స్ మార్చ్‌కు ఎఐసిసి ఇన్‌చార్జి మాణక్‌రావ్‌ఠాక్రే, ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ పిసిసి వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమారరెడ్డి అత్యధిక సహాయ సహకారాలు అందించారని ఆయన చెప్పారు. ఎఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ భట్టి పాదయాత్ర 1300 కిమీ సాగిందని ఆయన వేసిన ప్రతి అడుగు ప్రజలను కాంగ్రెస్ అనుకూలంగా సమాయత్తం చేయడానికి వీలైందని అన్నారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ సిఎల్‌పి నేత భట్టి పట్టువదలని విక్రమార్కుడు అని పాదయాత్రతో నిరూపిం చుకున్నారని ఆయన పాదయాత్ర వల్ల బిజెపి బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడే మార్గం ఏర్పాటైందని అన్నారు. కాళోజి నారాయణ జయంతి రోజున భట్టి పుస్తకాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మకంగా ఆయన పాదయాత్ర మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి, బలరామ్ నాయక్, సిరిసిల్ల రాజయ్య, చల్లనరసింహారెడ్డి, రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ గేటు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## చంద్రబాబు అరెస్టుపై ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు

### టిడిపి నేతల అరెస్టు, పోలీస్‌స్టేషన్లకు తరలింపు

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని శనివారం తెల్లవారు జామున నంద్యాలలో సిఐడి పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగు తమ్ముళ్లు ఆగ్రహావేశాలకు గురై నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల రహదారుల దిగ్బంధనం, దిష్టిబొమ్మ దగ్ధం లాంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు ముందస్తుగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర టీడీపీనేతలను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, గృహ నిర్బంధాలు చేయడం లాంటి సంఘటనలతో నిరసన కార్యక్రమాలను పోలీస్ యంత్రాంగం కట్టడి చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పివికెకె కాలేజీలో గృహ నిర్బంధంలో ఉంటూ పోలీసుల కళ్లుగప్పి గోడ దూకి వాహనాల్లో వెళ్లి బుక్కపట్నంలో నిరసన కార్యక్రమానికి దిగారు. అక్కడ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మాజీమంత్రి పరిటాల సునీత స్వగ్రామమైన వెంకటాపురం నుంచి బయల్దేరి వచ్చి జాతీయ రహదారిపై టీడీపీ నేతలతో కలిసి నిరసన కార్యక్రమాలకు దిగారు. పోలీసులు మాజీ మంత్రి పరిటాల సునీతను అరెస్టు చేసి ధర్మవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను అనంతపురంలోని అరవింద్‌నగర్‌లో తమ నివాసం వద్ద ఉండగా పోలీసులు అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిని, ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేసి 4 టౌన్‌కు తరలించారు. అనంతపురం అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెఎల్ మురళీ, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆదినారాయణ తదితరులను అనంతపురంలోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హిందూపురంలో టీడీపీ నాయకులు చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గుత్తిలో టిడిపి సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి ఇతర నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విధంగా గుంతకల్లు, కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాయదుర్గం, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ తదితర ప్రాంతాల్లో టీడీపీ నేతలు నిరసన కార్యక్రమాలకు దిగారు. పోలీసులు నేతలను అరెస్టు చేయడం, లేదా గృహ నిర్బంధం లాంటి సంఘటనలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నేతలు మాట్లాడుతూ.. తమ నేతచంద్రబాబు నాయుడుని సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, రాజకీయంగా చంద్రబాబునాయుడుని ఎదుర్కొనలేక ఈ దారుణానికి పాల్పడ్డారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడుపై కక్షసాధింపు చర్యలకు దిగిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సీఎం జగన్ విదేశాల్లో దాకు ఒకని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయిస్తున్నాడని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ఆమె తీవ్రంగా స్పందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నేతలందరూ రోడ్డెక్కారు. పరిటాల సునీత కూడా వెంకటాపురం నుంచి ఎన్ఎస్ గేటు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. టీడీపీ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సునీతను ఆందోళన విరమించాలంటూ విజ్ఞప్తి చేశారు. అయితే తాము శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నామటూ సునీత తెలిపారు. ఈ క్రమంలోపోలీసులు, టీడీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసులు బలవంతంగా సునీతను అరెస్టు చేసి ధర్మవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- వైభవంగా కాళోజీ 109వ జయంత్యుత్సవాలు, తెలంగాణ భాషా దినోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** కర్ణాటకలో పుట్టినా తెలంగాణ గడ్డపై ఎదిగి కడదాకా జీవితాన్ని సాగించిన కాళోజీ నారాయణరావు తెలం గాణకు ద్రోహంచేస్తే పొలిమేరదాకా తరిమికొడ తామని, మనవాడే ద్రోహంచేస్తే ఇక్కడే పాతరేస్తామని గద్దించేగళంతో ఉద్యమాలే ఊపిరిగా జీవించి ప్రజాకవి అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖ మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత కాళోజీ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడమే కాక తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవంగా జరుపుకొంటున్నామని, ప్రతీయేటా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషిచేసిన ప్రముఖులను గుర్తించి కాళోజీ అవార్డుతో ఘనంగా సత్కరించుకోవడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 109వ జయం తి, తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం వేడుకలు రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వి.శ్రీనివాస్‌గౌడ్ విశిష్ట అతిథి రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖలమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, గౌరవ అతిథులు తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, జూలూరి గౌరీశంకర్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, దీపికారెడ్డి, డా. అయాచితం శ్రీధర్, మంత్రి శ్రీదేవి తదితరులతో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రముఖకవి జయరాజ్‌ను ఘనంగా సత్కరించి కాళోజీ నారాయణ రావు అవార్డును, లక్షా వెయ్యి నూటపదహారు రూపా యల చెక్కును అందజేసి సాహిత్యరంగానికి అందించిన సేవలను కొనియాడారు. ముందుగా డా. మామిడి హరికృష్ణ స్వాగతోపన్యాసం చేయగా అనంతరం తలసాని శ్రీనివాసయాదవ్ కాళోజీ నారాయణరావు స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాకవిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా తన జీవితాన్ని తెలంగాణ ప్రజలకే అంకితం చేశారని, 1992లో భారతదేశ అత్యున్నత పద్మవిభూషణ్ పురస్కారాన్ని పొందారని తెలిపారు. భౌతికంగా లేకపోయినా మరణించిన తర్వాత కూడా సదా ప్రజల మనస్సులో కలకాలం జీవించి ఉండేవారిలో కాళోజీ ఒకరని కొనియాడారు. ఆయన అవార్డును అందుకున్న జయరాజ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



కాళోజీ పురస్కారంతో జయరాజ్‌ను సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, దేశపతి, మామిడి హరికృష్ణ, దీపికారెడ్డి, జూలూరి తదితరులు

# గణేశ నిమజ్జనంపై ఎలా ముందుకు వెళదాం?

> పిఒపి విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షలు
>
> తదుపరి చర్యలపై పోలీసు, బల్దియా అధికారుల మల్లగుల్లాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌లో గణేశ నిమజ్జనంపై ఈ ఏడాది కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. గత ఏడాది చివరి వరకు ఉత్కంఠ నెల కొనడం, చివరకు ఆంక్షలతో హైకోర్టు ఒక్క ఏడాది కోసం అనుమతులు ఇవ్వడం తెలిసిందే. ఈ ఏడాది ఇదే విషయమై శుక్రవారం హైకోర్టులో జరిగిన విచారణపై ధర్మా సనం గత ఏడాది వున్న నిబంధనలే వర్తిస్తాయని పిఒపి విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదని స్పష్టం చేయడంతో ఈ అంశంపై వివాదం రాజుకునే వీలుంది. కాగా దీనిపై ఎలా వ్యవహరించాలనే దానిపై పోలీసు, బల్దియా అధికారులు ఇప్పటి నుంచే మల్లగుల్లాలు పడుతున్నారు. మరోవైపు ఈ విషయంలో సర్కారు ముందుగానే మేల్కొని భారీ విగ్రహాలకు బదులు ఐదు నుంచి పది అడుగులలోపు వుండే మట్టి విగ్రహాలనే ఏర్పాటయ్యేలా చూసి వుంటే ఇప్పుడు సమస్యలు వుండేవి కాదని పర్యావరణవేత్తలు అంటున్నారు.

గణేశ విగ్రహాల నిమజ్జనంపై మరోసారి సర్కారీ విభాగాల అధికారులకు టెన్షన్ తప్పేలా లేదు. ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం విషయంలో కొంత కాలంగా వివాదాలు తలెత్తడం, దీనిపై పర్యావరణవేత్తలు హైకోర్టులో పిటిషన్లు వేయడం, దీనికి ప్రతిగా సర్కారు కోర్టును ఆశ్రయించి అనమతులు పొందడం తెలిసిందే. అయితే ఇదంతా గత ఏడాదికి ముందువరకు సాఫీగా సాగినా 2021, 2022లో హైకోర్టు ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం విషయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు కఠిన ఆంక్షలతో ఒక్క ఏడాదికి మాత్రమే అనుమతులు ఇవ్వడం విదితమే. వాస్తవానికి ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనంపై వివాదం ఈ నాటిది కాదు. రెండు దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వస్తున్న భారీ విగ్రహాల సంఖ్య వేలల్లో వుంటోంది. ఒకప్పుడు వీటి సంఖ్య మహా అయితే వెయ్యి నుంచి రెండు వేల వరకు మాత్రమే వుండేవి. కానీ నేడు వీటి సంఖ్య 20 వేల వరకు వుంటోంది. ఇదే సమయంలో మధ్య తరహా విగ్రహాలు మరో 30 వేల వరకు వుంటున్నాయి. దీనికి తోడుగా చిన్నా చితక విగ్రహాలు మరో 50 వేలకు పైగానే వుంటున్నాయి. ఈ లెక్కన ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం అవుతున్న విగ్రహాల సంఖ్య లక్షకు పైగానే వుంటున్నాయని చెప్పాలి. ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాలు శివారు ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా వస్తుండడం గమనార్హం. శివార్లలో ప్రతిష్టిస్తున్న భారీ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌కు తేకుండానే సమీపంలోని మీర్ ఆలం చెరువుతో పాటు ఇతర చె రువుల్లో నిమజ్జనం చేసే వీలున్నా అనేకానేక కారణాల వల్ల వీటిని ట్యాంక్‌బండ్‌కు తీసుకువస్తున్నారు. దీంతో నిమజ్జనం రోజున ట్యాంక్‌బండ్ వద్ద తిరునాళ్ల జాతరను తలపించే విధంగా సందడి వుంటోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌ను ఒకటిచేసే అప్పర్ ట్యాంక్‌బండ్, లోయర్ ట్యాంక్‌బండ్ రహదారులను ఆ రోజున పూర్తిగా మూసి వేస్తుండడంతో సాధారణ ప్రజలు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలు పోటీపడి మరీ భారీ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తుం డడం రాను రాను ఎక్కువవుతోంది. ఈ విగ్రహాలను ఆయా ప్రాంతాల వారు ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేసేందుకు ఇష్టపడుతుండడం విశేషం. ఇలా జరగడానికి అనే క కారణాలు వున్నా ఎక్కడి విగ్రహాలను ఆయా ప్రాంతాలలోని చెరువులు కుంటలలోనే నిమజ్జనం చేసేలా అక్కడి ప్రజలను నాయకులు, పోలీసులు ఒప్పించలేక పోతు న్నారు. ఈ కారణాల వల్ల ట్యాంక్‌బండ్‌పై తాకిడి ప్రతీ ఏడాది పెరుగుతూనే వుంది. దీని కారణంగా ట్యాంక్‌బండ్ కలుషిత మవుతోందని పర్యావరణవేత్తలు అంటున్నారు. వాస్తవానికి ఒక్క గణేష్ విగ్రహాల కారణంగానే ట్యాంక్‌బండ్ కలుషితం అవడం లేదని అందరికి తెలిసిందే. శివార్లలోని పారిశ్రామికవాడల్లోగల పరిశ్రమల నుంచి వె లువడుతున్న కలుషిత జలాలు, పారిశ్రామిక వ్యర్థాలు నేరుగా ట్యాంక్‌బండ్‌లో కలుస్తున్నా దీనిని నివారించడంలో సర్కారు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడం అతిపెద్ద వెలితిగా చెప్పాలి. ట్యాంక్‌బండ్‌లోకి వచ్చే కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ఎన్టీఆర్ మార్గ్‌లో ట్రీట్‌మెంట్ ప్లాంట్ వుండగా నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్ వద్ద పారిశ్రామిక వ్యర్థాలు, డ్రైనేజీ నీరు నేరుగా కలుస్తుండడం బహిరంగ రహస్యమే. ఈ కలుషిత జలాలను శుద్ధి చేసేందుకు ప్లాంట్ నిర్మించాలని చాలా కాల ంగా అనుకుంటున్నా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఇలా ట్యాంక్‌బండ్ జలాలు కలుషితం కావడానికి అనేక కారణాలు వున్నా వినాయక విగ్రహాల వల్లే ఇదం తా జరుగుతుందని కొందరు చెబుతుండడాన్ని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తప్పుపడుతోంది. ఈ విషయాన్ని సర్కారు హైకోర్టుకు మరోసారి విన్నవించి ఈ ఏడాది కూడా నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని సమితి నిర్వాహకులు కోరుతున్నారు. ఈ యేడాది గణేశ ఉత్సవాలు ఈ నెల 18న మొదలుకానుండగా 28న నిమజ్జనం జరగనుంది. చాలాచోట్ల మండపాల ఏర్పాట్లు, విగ్రహాల తరలింపు కూడా మొదలయ్యాయి. ఈ క్రమంలో నిమజ్జనం విషయంలో గత యేడాది వున్నట్లుగానే ఆంక్షలు వుంటాయని హైకోర్టు వెల్లడించగా, వీటిని ఎవరైనా ఉల్లంఘించినట్లు ఆధారాలు చూపితే చర్యలు తీసుకుంటామని కూడా ధర్మాసనం పేర్కొంది. ట్యాంక్‌బండ్ వద్ద సర్కారీ విభాగాలు ఎలాంటి ఏర్పాట్లు చేయరాదని నిర్ణయించాయని సమాచారం. దీనిపై చివరి నిమిషంలో ఏమైనా జరిగితే అప్పుడు ఆలోచించాలని అధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది.

### మధ్యేమార్గమే మేలంటున్న పర్యావరణవేత్తలు

కాగా ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో సర్కారు మధ్యేమార్గం అనుసరించడం సబబని పర్యావరణ వేత్తలు అంటున్నారు. ఈసారి కూడా ఎలాగూ భారీవిగ్రహాలు ప్రతిష్టించనున్నందున హైకోర్టును ఒప్పించి ప్రత్యేక అనుమతులు పొంది నిమజ్జనం సాఫీగా సాగేలా చూడాలని వారు సర్కారును కోరుతున్నారు. అయితే వచ్చే యేడాది నుంచి కచ్చితంగా విగ్రహాల ఏర్పాటులో ఆంక్షలు విధించాలని, విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లేకుండా చూడాలని, విగ్రహాల ఎత్తును తగ్గించేలా చూడాలని, ఎక్కడి విగ్రహాలు అక్కడే నిమజ్జనం అయ్యేలా చూడాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ట్యాంక్‌బండ్‌కు విగ్రహాల రాకను పూర్తిగా తగ్గించాలని, ఇక్కడకు వచ్చే విగ్రహాలు మట్టివే వుండేలా ఆంక్షలు విధించాలని వారు కోరారు. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో వస్తున్న కలుషిత జలాలను పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# సూపర్‌ఫోర్‌కోసం పాక్ ఇండియా రెడీ



## నేడు కొలంబోలో భారత్,పాక్‌జట్ల మధ్య మ్యాచ్

**కొలంబో:** పాకిస్థాన్‌తో మరోసారి తలపడేందుకు భారత జట్టు రెడీ అవుతోంది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలోజరిగే సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఈరెండుదేశాలు పోటాపోటీగా తలపడనున్నాయి. గ్రూప్‌దశ మ్యాచ్‌లోచేసినట్లే పక్కాప్లాన్‌తో కోహ్లీని బుట్టలోవేసుకోవాలనిపాక్ టీమ్‌ప్లాన్‌చేస్తోంది. గొప్ప బ్యాటర్ అయినా కొత్త బంతిని ఎదుర్కొనడంలో తడబడతాడని కోహ్లీకూడా అంతేనని సాధ్యమైనంతగా క్రీజులోకి తీసుకురావాలని పాక్‌ప్లాన్‌చేస్తోంది. పవర్‌ప్లేలోనే ఆతడు ఔట్ అయ్యాడు. బంతి కొంచెం పాతది అయినా కూడా క్రీజులో కోహ్లీ నిదానంగా ఆడి రాణిస్తాడు. పేసర్లతోపాటు లెగ్‌స్పిన్నర్లను ఎదుర్కొనడంలో కోహ్లీ దిట్ట. ముఖ్యంగా వన్డేల్లోకుడిచేతి వాటం లెగ్‌బ్రేక్, ఎడమచేతివాటం చైనామన్ బౌలర్లపై కోహ్లీ మంచి స్ట్రైకింగ్ ఉంది. కోహ్లీని ఇబ్బంది పెట్టాలని భావిస్తే పాక్‌జట్టు షాదాబ్‌ఖాన్‌ను దూరంగా ఉంచాల్సిందేనని చెపుతున్నారు. మొదటి మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించడంతో డెక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఓవర్లను కుదించి మొదటిపోరు నిర్వహించారు. ఆ మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఇపుడు రెండో మ్యాచ్‌లో ఎలాగైనా భారత్‌ను ఓడించాలన్న కసితో పాక్‌జట్టు ఉంది. ఇందుకోసమే తమ ప్రాక్టీస్‌ను కూడా మరింత పదునుపెడుతున్నారు. షాహీన్ అఫ్రిదితోపాటు మరికొందరుపేసర్లను రంగంలోకి దించుతున్నారు. లీగ్‌దశలో ఇరుజట్లమధ్యజరిగిన మ్యాచ్‌వర్షం కారణంగా రద్దుకావడంతో ఈసారి మ్యాచ్‌కు సైతం వర్షం ఆటంకం కలిగిస్తే రిజర్వ్‌డేను ప్రకటించారు. మరుసటిరోజు ఆమ్యాచ్‌ను ఎక్కడ వదిలేసారో ఆ ఓవర్, ఆ పరుగుల సంఖ్యనుంచే మ్యాచ్‌నుప్రారంభించేందుకు ఇసాయి క్రికెట్‌కౌన్సిల్ నిర్ణయాన్ని ప్రకటించింది. దీనితో ఇపుడు సూపర్‌ఫోర్ మ్యాచ్‌పై భారత్‌పాక్ క్రికెట్‌ఫ్యాన్స్‌లో అత్యంత ఉత్కంఠ నెలకొంది.



## రెండుజట్లకోసం రిజర్వ్‌డే అవమానం

### మాజీ పేసర్ వెంకటేశ్‌ప్రసాద్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లోభాగంగా ఈనెల 10వ తేదీ కొలంబో వేదికగా జరిగే భారత్ పాక్ మధ్య సూపర్‌ఫోర్‌మ్యాచ్‌కు రిజర్వ్‌డే ఉన్నట్లు ఆసియా క్రికెట్‌కౌన్సిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. పదవ తేదీ మ్యాచ్ ఆడుతుండగా వర్షం అంత రాయం కలిగించి ఆటను నిలిపివేస్తే ఎన్ని ఓవర్లవద్దమ్యాచ్ ఆగిపోయిందో ఆమరుసటిరోజు అక్కడినుంచే మ్యాచ్ తిరిగి ప్రారంభం అవుతుందని ఆసియా క్రికెట్‌కౌన్సిల్ స్పష్టంచేసింది. అయితే సూపర్‌ఫోర్‌లో మరే మ్యాచ్‌కు రిజర్వ్‌డే లేదని స్పష్టంచేసింది.

ఈ నిర్ణయంపై భారత మాజీ ఫాస్ట్‌బౌలర్ వెంకటేశ్‌ప్రసాద్ విమర్శించాడు.

నిర్వాహకులు కేవలం రెండుజట్లకోసం ప్రత్యేక నిబంధనలు రూపొందించి ఇతర జట్లను అవమానించారన్నాడు. ఇలా చేయడం అనైతికం సిగ్గుచేటు అని ఇలాంది దురుద్దేశ్యకరమైన ప్రణాళికలు విజయవంతం కావని వెంకటేశ్‌ప్రసాద్ ట్వీట్‌చేసాడు.

భారత్ పాక్ మ్యాచ్‌కు రిజర్వ్‌డే కేటాయించడంపై శ్రీలంక బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డులు కూడా సంప్రదించాయి. తమతో సంప్రదింపులు జరిపి మేం అంగీకరించిన తర్వాతమాత్రమే ఎసిసి ఈనిర్ణయం తీసుకున్నదని తెలిపాయి.

## నెట్‌బౌలర్లుకావాలని నెదర్లాండ్స్ జట్టు ఆహ్వానం




**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో భారత బౌలర్లకు భారీ డిమాండ్ వచ్చింది. భారత్‌లోజరిగే ఈమెగా టోర్నీకి సాధనకోసం భారత బౌలర్లకోసం పలు జట్లు ఆసక్తిచూపిస్తున్నాయి. మెగాటోర్నీల సాధనకోసం ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి మేటిజట్లు ఆయా దేశాలకు చెందిన బౌలర్లను నెట్‌ప్రాక్టీస్‌కోసం ఉపయోగించుకోవడం ట్రెండ్‌గా మారింది. ఈక్రమంలోనే నెదర్లాండ్స్‌జట్టు ఏకంగా నెట్‌ప్రాక్టీస్‌కోసం భారత బౌలర్లు కావాలని ప్రకటననే ఇచ్చింది. నెదర్లాండ్స్‌జట్టు ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. సన్నాహకాలు మరింత మెరుగ్గా ఉండేందుకు భారత నెట్‌బౌలర్లతోనే ప్రాక్టీస్‌చేయాలన్న నిర్ణయానికివచ్చింది. 18 ఏళ్లు నిండినా భారత పౌరులు మంచి అనుభవం ఉన్నవారు కావాలని దరఖాస్తుతోపాటు ఒక ఓవర్ బౌలింగ్‌చేసిన విడియో అప్‌లోడ్‌చేయాలనిసూచించింది. అవి ఒరిజినల్ విడియోల ఉండాలని, కట్‌చేసి ఎడిట్‌చేసిన విడియోలను గుర్తించమని చెప్పింది. ఈనెల 17నాటికి విడియోలు పంపించాలన్నారు. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగల పేసర్ల 80 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరే స్పిన్నర్లకున రపాధాన్యం ఉంటుందని నెదర్లాండ్స్ క్రికెట్‌బోర్డు ట్వీట్‌చేసింది. కర్ణాటకలోని ఆలూరులో ఈనెల 20నుంచి 2ఇవరకూ నెదర్లాండ్స్ జట్టు ఐదురోజుల శిక్షణ శిబిరం నిర్వహిస్తోంది. నెదార్లండ్స్ దేశవాళీ ఆడే క్రికెట్లు తక్కువ కావడంతో నెట్‌బౌలర్లను తెచ్చుకోలేదు.

## వన్డే సెంచరీల్లో వార్నర్ రికార్డు



**బ్లోంఫోంటెయిన్(ఆఫ్రికా):** ఆస్ట్రేలియాస్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌తన బ్యాట్‌ను మరోసారిఝుళిపించాడు. బోమ్‌ఫోంటెయిన్ వేదికగా దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో వార్నర్ అద్భుత సెంచరీచేసాడు. ఈమ్యాచ్‌లో ఓవరాల్‌గా 93 బంతులు ఎదుర్కొని 12 ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 106 పరుగులుచేసాడు. వార్నర్‌కు ఇది 20వ వన్డేసెంచరీ. ఓవరాల్‌గా వార్నర్‌కు ఇది 46వ అంతర్జాతీయ సెంచరీకావడం విశేషం. ఈమ్యాచ్‌లో సెంచరీచేసిన వార్నర్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోఓపెనర్‌గా అత్యధికసెంచరీలుచేసిన ఆటగాడిగా వార్నర్ రికార్డులకెక్కాడు. ఇప్పటివరకూ ఓపెనర్‌గా 46 సెంచరీలు వార్నర్ నమోదుచేసాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండూల్కర్ 45 రికార్డును వార్నర్ బ్రేక్‌చేసాడు. ఓపెనర్‌గా ఆరువేల పరుగుల మైలురాయిని వార్నర్ అందుకున్నాడు. అతితక్కువ ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్ అందుకున్న నాలుగో ఓపెనర్‌గా వార్నర్ నిలిచాడు. వార్నర్ 140 ఇన్నింగ్స్‌లో ఈ మైలురాయి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు.

## సొంతగడ్డపై భారత్‌ను ఓడించడం అసాధ్యమే

### పాక్‌మాజీ పేసర్ షోయబ్ అక్తర్

**కరాచి:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదునుంచి ప్రారంభం అవుతున్న వన్డేప్రపంచకప్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టోర్నీ టైటిల్‌ఫేవరేట్లలో పాకిస్థాన్‌కూడా ఒకటని పాక్ మాజీ పేసర్ షోయబ్‌అక్తర్ అనానడు. అయితే పాక్‌జట్టులో స్పిన్ విభాగం బలహీనంగా ఉందని, స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నాడు. టీమిండియాను భారత్‌లో ఓడించడం అసాధ్యమన్నాడు. పాకిస్థాన్ స్పిన్‌విభాగం బలహీనంగా ఉంది. షాదాబ్‌ఖాన్ మంచి బౌలరే కాని, జట్టులోస్పిన్ బౌలింగ్‌చేసే ఆల్‌రౌండర్‌లేడు. రానున్న వన్డే ప్రపంచకప్‌లో టైటిల్‌ఫేవరేట్లలో పాక్ ఒకటి. ఆసియాకప్‌లోకూడా పాకిస్థాన్ ఫేవరేటే. నిజాయితీగా చెప్పాలంటే భారత్‌ను భారత్‌లో ఓడించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలని, అలాగే భారత్‌లో పాకిస్థాన్‌ను ఓడించడంకూడా దాదాపు అంతేనని ఎందుకంటే రెండుజట్లలో మంచి పేస్ బౌలర్లు ఉన్నారు. టీమిండియా స్పిన్ విభాగంకూడా బలంగా ఉంది. రెండుజట్లు ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని అన్నాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ గతంలో బలహీనంగా ఉండేదని, ఇపుడు జట్టు బలమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉందని వారిని ఔట్‌చేయడం తేలిక కాదనిషోయబ్ ఒక క్రీడా ఛానల్‌తోమాట్లాడుతూ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు వచ్చేనెల 14వ తేదీ తలపడుతున్నాయి.



## సంజూశాంసన్‌ను అవమానించిన బిసిసిఐ

### ఆసియాకప్‌నుంచి గెంటేసిందని ఫ్యాన్స్ ఫైర్



**న్యూఢిల్లీ:** సీనియర్‌క్రికెటర్ సంజూశాంసన్‌ను బిసిసిఐ ఘోరంగా అవమానించిందన్న విమర్శలు వెల్లువెతాయి. ఆసియాకప్‌లో సంజూసామ్సన్ బ్యాకప్ ప్లేయర్‌గా వచ్చాడు. కెఎల్‌రాహుల్ ఫిట్‌నెస్ సాధించి జ.ట్టుతో చేరడంతో సంజూను బిసిసిఐ ఇంటికి పంపింది. సంజూశాంసన్‌ను ఇలా ఉన్న పళంగా ఇంటికి పంపించడంపై ఆతడి ఫాన్స్ ఆగ్రహంతో ఉన్నారు. బిసిసిఐపై ఘాటు విమర్శలుచేస్తున్నారు. కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్‌లకంటే కూడా సంజూ ఎంతో బెటర్ అనిఅయినా ఆతడి కెరీర్‌తో ఆడుకుంటున్నారంటూ నెట్టింట పోస్టులు వెల్లువెత్తించారు. 13 వన్డేల్లో 390 పరుగులుచేసాడు. సగటు 55.71గా ఉంది. మూడు అర్థసెంచరీలున్నాయి. అదే సమయంలో సూర్యకుమార్‌యాదవ్ 26 వన్డేల్లో 511పరుగులుచేసాడు. సగటు కేవలం 24.33గా ఉంది. అయినా కూడా ఆసియాకప్‌తోపాటు వన్డేప్రపంచకప్‌కు ఎంపికచేసారు. ఎలాంటి ఫామ్‌చూపించని కెఎల్‌రాహుల్‌ను ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లకు ఎంపికచేసారు. ప్రస్తుతం రాహుల్‌ఫిట్‌నెస్ సమస్యలతోకూడా ఇబ్బందిపడుతున్నాడు. అయినా రాహుల్‌ను సూర్యకుమార్‌లను ప్రపంచకప్‌కు ఎంపికచేసిన బిసిసిఐ సంజూశాంసన్‌ను మాత్రం ఉన్నట్లుండి ఇండియాకు పంపించిందని ఆగ్రహావేశాలువ్యక్తంచేస్తున్నారు.

## భయపెడుతున్న ద్రవ్యోల్బణం..!


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో పెరుగుతోన్న ద్రవ్యోల్బణం ఆందోళన కలిగిస్తోంది. ఆగస్టులో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుకున్నదాని కంటే ఎక్కువగానే ఉంది. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6శాతం మధ్య ఉంచాలని టార్గెట్ పెట్టుకుంది. సెప్టెంబరు 4-7తేదీల్లో 45 మంది ఆర్థికవేత్తల రాయిటర్స్ పోల్ అంచనా ప్రకారం వినియోగదారుల ధరల సూచిక ఆగస్టులో 7.00శాతం పెరిగింది. ఇది జులైలో 7.44 శాతంగా ఉంది. అంచనాలు 6.50 శాతం నుంచి 7.65శాతం మధ్య ఉన్నాయి. దాదాపు మూడింట రెండువంతుల ప్రతివాదులు ద్రవ్యోల్బణం 7.00శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉండవచ్చని అంచనా వేశారు. భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం లేదా సిపిఐ జులైలో 15 నెలల గరిష్టస్థాయికి చేరుకుంది. ఆగస్టు నెల ద్రవ్యోల్బణం గణాంకాలను ప్రభుత్వం మంగళవారం విడుదల చేయనుంది. ప్రభుత్వ రాయితీల తర్వాత కూరగాయల ధరలు తగ్గడం, కొన్ని తృణధాన్యాల ఎగుమతులపై నిషేధం కారణంగా మొత్తం




ద్రవ్యోల్బణం బుట్టలో దాదాపు సగం ఆహార ధరలు ఉన్నందున ప్రధాన ద్రవ్యోల్బణాన్ని తగ్గించే అవకాశం ఉంది. అయితే పెరుగుతున్న ఇంధన ధరలు క్షీణతను పరిమితం చేసే అవకాశం ఉంది. రాయిటర్స్ సర్వే కూడా టోకు ధరల ద్రవ్యోల్బణం, నిర్మాత ధరలలో మార్పు, గత నెలలో 1.36శాతం క్షీణత తర్వాత ఆగస్టులో సంవత్సరానికి 0.60శాతం ఉండవచ్చు. దేశీయ ద్రవ్యోల్బణం కనీసం అక్టోబరు వరకు ఆర్‌బిఐ యొక్క లక్ష్య శ్రేణి ఎగువ పరిమితి కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేసినప్పటికీ, 2025 నాటికి సెంట్రల్ బ్యాంకు 4శాతం మధ్యకాలిక లక్ష్యం కంటే ఇది ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు.

## యేడాదిలోనే మళ్లీ రూ.85వేలకు వెండి

**ముంబై, సెప్టెంబరు 9:** ఇటీవలి కాలంలో వెండి ధరలు ఎలా పతనం అయ్యాయో చూసే ఉంటారు. బంగారం ధరలకు మించి వెండి పడిపోయింది. సెప్టెంబరు నెలలో అసలు వెండి రేటు పెరిగిందే లేదు. వారం రోజుల్లో భారీగా పడిపోయింది. దీంతో ఒక్కసారిగా జీవన కాల గరిష్టాల నుంచి అందుబాటు ధరల్లోకి వచ్చింది. హైదరాబాద్ మార్కెట్లో చూస్తే వారం వ్యవధిలో 5 రోజులు పడిపోయి మరో రెండు రోజులు స్థిరంగా ఉంది. ఈ క్రమంలో కిలోపై ఏకంగా రూ.3200 దిగొచ్చింది. ఇక ఢిల్లీ మార్కెట్లో చూస్తే ఇంకా ఎక్కువగా తగ్గింది. 7 రోజుల వ్యవధిలో 6 రోజులు నేలచూపులు చూడగా, ఒక్కరోజు స్థిరంగా ఉంది. ఇక్కడ ఈ మధ్యకాలంలో కేజి సిల్వర్ ఏకంగా రూ.3600 పడిపోవడం గమనించొచ్చు. ఆగస్టు 31న కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.80,700 వద్ద ఉండగా, ఇప్పుడు రూ.77,500కు చేరింది. ఇక జీవనకాల గరిష్ట విలువ ఈ యేడాది మేలో రూ.83,700 వద్ద నమోదైంది. అక్కడి నుంచి భారీగా పడిపోవడం మనం చూడొచ్చు. అక్కడి నుంచి చూస్తే దాదాపు 4 నెలల వ్యవధిలో ఏకంగా రూ.6వేల వరకు తగ్గింది. అయితే ఇంతలా పడిపోయిన వెండి ధర రానున్న కాలంలో మళ్లీ భారీ స్థాయిలో పెరుగుతుందని తెలుస్తోంది. ఈ మేరకు ఒక నివేదిక అంచనా వేసింది. రానున్న 12 నెలల్లో సిల్వర్ రేటు ఏకంగా కిలోకు రూ.85వేల మార్కును చేరుతుందని తెలిపింది. 2023లో ఇండస్ట్రియల్ డిమాండ్ పెరుగుతుందన్న అంచనాల మధ్య సిల్వర్ ధరలు డీసెంట్ ర్యాలీ కనబరిచే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే జరిగితే సామాన్యులకు వెండి కొనాలన్నా గగనమే అవుతుంది. ఈ యేడాది ఇప్పటికే తొలి 4 నెలల్లో వెండి ధరలు 11శాతం పెరిగాయి. రానున్న కొన్ని త్రైమాసికాల్లో వెండి ధరలు మరో 15శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మరో సంవత్సరం వ్యవధిలో కేజి సిల్వర్ ధర రూ.85వేలకు చేరుతుందని వెల్లడించింది. ప్రస్తుతం రూ.70,500ల వరకు పడిపోవచ్చని, తర్వాత మాత్రం వరుసగా పెరిగి రూ.85వేలకు చేరే అంచనాలున్నాయని వివరించింది.



## సౌండ్ బాక్స్‌తో పేటిఎం కార్డు చెల్లింపులు

**ముంబై, సెప్టెంబరు 9:** మనదేశంలో యుపిఐ ఆధారిత పేమెంట్లు అధికంగా జరుగుతున్నాయి. వినియోగదారులు తమ ఫోన్ నుంచి క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సులభంగా లావాదేవీలు చేసేస్తున్నారు. కరోనా తర్వాత పరిణామాల్లో ఈ వ్యవస్థ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అందులో పేటిఎం ప్రధాన పాత్ర పోషించింది. డిజిటల్ ఇండియా నినాదానికి ఆర్థిక లావాదేవీల పరంగా పేటిఎం తన వంతు పాత్రను సమర్థంగా పోషించింది. దీంతో మన చేతుల్లో చిల్లిగవ్వ లేకపోయినా, కేవలం ఫోన్ ఉండి, దానిలో ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎం వంటి యాప్ ఉంటే చాలా ఎంచక్కా ఏది కావాలంటే అది కొనుగోలు చేసుకోవచ్చు. అయితే ఇప్పటి వరకూ ఈ తరహా లావాదేవీలు చేయాలంటే కేవలం పలు యాప్‌లద్వారా మాత్రమే సాధ్యమైంది. మీ బ్యాంకు అకౌంట్‌ను పేటిఎం వంటి వాటితో అనుసంధానించి, ఖాతాలోని నగదును వాడుకోవచ్చు. అయితే ఇకపై మన కార్డు ఆధారిత పేమెంట్లు కూడా చేసే విధంగా పేటిఎం సరికొత్త విధానాన్ని ఆవిష్కరించింది. ఇందుకోసం పేటిఎం కార్డు సౌండ్ బాక్స్‌ను లాంచ్ చేసింది. ఇప్పుడు ఎంచక్కా ఎటిఎం కార్డుతోనే మీరు లావాదేవీ పూర్తి చేయొచ్చు. దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకుందాం..పేటిఎం తీసుకొచ్చిన ఈ కార్డు సౌండ్ బాక్స్ ద్వారా మీరు అన్ని ఎటిఎం కార్డులు అంటే వీసా, మాస్టర్‌కార్డ్, రూపేకార్డులతో లావాదేవీలు చేయొచ్చు. క్యూఆర్ కోడ్ ఆధారిత మొబైల్ చెల్లింపులకు అదనంగా ఈ ఫీచర్ వినియోగదారులు తమ కార్డును ఉపయోగించి పేమెంట్ పూర్తి చేయొచ్చు. ఇది యూజర్లతో పాటు వ్యాపారులకు కూడా ప్రయోజనకంగా ఉంటుంది. పేటిఎం సౌండ్ బాక్స్ గురించి అందరికీ తెలిసే ఉంటుంది. వ్యాపారుల వద్ద మనం చేసిన లావాదేవి వివరాలు వాయిస్ నోటిఫికేషన్ రూపంలో అక్కడ వినిపిస్తుంది. మీరు చేసిన చెల్లింపు విజయవంతం అయితే పేటిఎం పేమెంట్ ఆఫ్ రూపీస్ 100 అంటూ వినిపించే వాయిస్ ఉంటుంది. దీంతో ఫోన్ ఓపెన్ చేసి నగదు చెల్లింపు జరిగిందా లేదా అని తనిఖీ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఇది సమయాన్ని ఆదా చేస్తుంది. వ్యాపారులకు చాలా ప్రయోజనకంగా ఉంటుంది. 2019లోనే పేటిఎం ఈ సౌండ్ బాక్స్‌ను తీసుకొచ్చింది. మన దేశంలో మొట్టమొదటిగా ఇలా ఆడియో నోటిఫికేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది పేటిఎం సంస్థ.




## వాణిజ్యం

## కొరియర్ ద్వారా విదేశాలకు ఆభరణాల ఎగుమతి

**ముంబై, సెప్టెంబరు 9:** అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేసే చొరవలో భాగంగా దేశీయ జెమ్ అండ్ జ్యుయెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (జిజెఇపిసి) మొట్టమొదటి ఆభరణాల ఎగుమతులను ప్రారంభించింది. ముంబై నుంచి కొరియర్ ద్వారా దీన్ని మొదలుపెట్టింది. ఎయిరిండియా ద్వారా అమెరికాకు కేరట్‌లేన్ ప్లాట్‌ఫామ్ నుంచి మొదటి 4 ఆభరణాలను జిజెఇపిసి ఎగుమతి చేసింది. ఈ ఎగుమతి విలువ 1,000డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు రూ.83వేలు. కొరియర్ విధానంలో ఎగుమతులను ప్రకటించిన యేడాదిలోనే దీన్ని వేగంగా అమలు చేయడం ఆభరణాల రంగం వృద్ధిపై ప్రభుత్వ మద్దతును సూచిస్తుంది. కొరియర్ విధానంలో ఆభరణాల ఎగుమతులు కొత్త మార్కెట్లకు తలుపులు తెరుస్తుంది. అంతే కాకుండా విదేశాల్లోని రిటైల్ స్టోర్, వినియోగదారులను నేరుగా చేరుకునేందుకు వీలవుతుందని జిజెఇపిసి చైర్మన్ విపుల్ షా పేర్కొన్నారు. కొరియర్ ద్వారా ఆభరణాలను ఎగుమతి చేస్తే కార్గో విధానం కంటే 70 శాతం ఖర్చులు తగ్గించే అవకాశం ఉంది. తద్వారా దేశవ్యాప్తంగా అనేక ఆభరణాల వ్యాపారాలు ఇ-కామర్స్ రంగంలోకి ప్రవేశించేందుకు వీలు కల్పిస్తుందని చెప్పారు.




## మహిళలకు రూ.3 లక్షలు వడ్డీలేని రుణం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** తమ కాళ్ల మీద తాము నిలబడాలని, మంచి వ్యాపార ఆలోచనలు ఉన్న మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే చాలా మంది ఆర్థిక సహకారం కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. ఇలాంటి మహిళలు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన నిరుద్యోగి పథకం గురించి తెలుసు కోవాల్సిందే. దీనిని తొలుత కర్ణాటక ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తర్వాత దేశవ్యాప్తంగా దీనిని కేంద్ర ప్రభుత్వం ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద అందుబాటులోకి తీసుకొచ్చింది. స్కీమ్ కింద నిర్దేశించిన 88 రకాల వ్యాపారాల్లో దేనికోసమైనా మహిళలు రుణాన్ని పొందేందుకు వీలు ఉంటుంది. వితంతువులు, అంగవైకల్యం కలిగిన మహిళలకు మాత్రం ఎలాంటి రుణ పరిమితిని విధించలేదు. వారు ఈ పథకం కింద ఎలాంటి వడ్డీలేకుండా మహిళలకు రూ.3 లక్షల వరకు లోన్ పొందేందుకు కేంద్రం అవకాశాన్ని కల్పిస్తోంది. అయితే మిగిలిన వర్గాలకుచెందిన మహిళలకు మాత్రం 10-12 శాతం వడ్డీకి రుణాలను అందిస్తోంది. బ్యాంకులను బట్టి వడ్డీరేట్లలో మార్పులు ఉంటుండగా, వారి కుటుంబవార్షిక ఆదాయం ప్రకారం రుణ మొత్తంలో గరిష్టంగా 30శాతం వరకు సబ్సిడీని పొందుతారు. ఈ స్కీమ్ కింద సదరువ్యాపారంలో రాణించడానికి అవసరమైన శిక్షణను కూడా అందించడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 48వేల మందికిపైగా మహిళలు స్కీమ్ కింద రుణాలను పొంది లబ్ధిని పొందారు. 18-55 యేళ్ల మధ్య మహిళలు ఈ రుణాన్ని పొందటానికి అర్హులు. వీరి కుటుంబ ఆదాయం యేడాదికి లక్షన్నర రూపాయలకు మించకూడదు. దరఖాస్తుకు ఆధార్, రేషన్ కార్డు, ఫోటోలు, బర్త్ సర్టిఫికెట్, కుల నివాస ధృవీకరణ పత్రాలు అవసరం ఉంటుంది.




## ఐపిఓకు 'సంహీ హోటల్స్'

**ముంబై, సెప్టెంబరు 9:** ఈ నెల 14న మార్కెట్లోకి ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ మద్దతుగల సంహీ హోటల్స్ ఐపిఒకు వస్తోంది. సెప్టెంబరు 14న పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతోంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ కోసం ఐపిఒ సెప్టెంబరు 13న తెరవబడుతోంది. రిటైల్‌ఇన్వెస్టర్ల కోసం మూడు రోజుల పాటు అందుబాటులో ఉండనున్న ఐపిఒ సెప్టెంబర్ 18న ముగుస్తుంది. గురుగావ్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రైస్ బ్యాండ్ ఇంకా ప్రకటించలేదు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం కంపెనీ ఐపిఒ నుంచి రూ.1,200 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. దీనికి ముందు కంపెనీ రూ.1000 కోట్లు సమీకరణను లక్ష్యంగా పెట్టుకుంది. సంహీ హోటల్స్ రూ.1,200 కోట్ల ఐపిఒలో తాజా ఈక్విటీ షేర్ల ఇష్యూతో పాటు ప్రస్తుత ఇన్వెస్టర్లకు చెందిన 1.35 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) కూడా ఉంటుందని వెల్లడైంది. ఒఎఫ్ఎస్‌లో బ్లూ చంద్ర ప్రైవేట్ లిమిటెడ్ 84.28 లక్షల ఈక్విటీ షేర్లు, గోల్డ్‌మన్ శాక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ 49.31 లక్షల ఈక్విటీ షేర్లు, జిటిఐ కేపిటల్ ఆల్ఫా ప్రైవేట్ లిమిటెడ్ 1.4 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నాయి. 2019లో ఐపిఒకు అనుమతులు పొందినప్పటికీ, కంపెనీ దాదాపు ముందుకు తీసుకెళ్లలేదు. తాజా ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయంలో రూ.750 కోట్లను రుణాల చెల్లింపులకు, కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.